
వాహిని
గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 163 పేజీలు : 10+4 వెల : 6.50

ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ 5లో
ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌కెయు

# తక్కువ ధరకే టమాటా!



**అందించేందుకు కేంద్రం వ్యూహాం!**

మిగులు రాష్ట్రాలు ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా

కొన్ని రాష్ట్రాల్లో రూ. 250 దాటిన ధర

**న్యూఢిల్లీ, జులై 12:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండిపోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో దాదాపు కిలో టమాటా ధర రూ.150 నుంచి రూ.200 పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ. 250 కంటే అధిక ధరకు టమాటాను విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు, నేల చూపులు చూడటంతో కిలో చికెన్ రూ. 150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. దీంతో చికెన్ కన్నా టమాటానే ఎక్కువ ధర ఉందని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.టమాటా ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రప్రభుత్వం, టమాటాధరలను తగ్గించిఅందరికి అందుబాటులో ≫2

# 3 పంటలా.. 3 గంటలా.. మతం మంటలా?



## ఏం కావాలో రైతులే తేల్చుకోవాలి: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై12:** రైతుల ఉచిత విద్యుత్‌కు సంబంధించి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. 'కెసిఆర్ నినాదం.. మూడు పంటలు, కాంగ్రెస్ విధానం.. మూడు గంటలు.బిజెపి విధానం.. మతం పేరిట మంటలు. మూడు పంటలు కావాలా? మూడు గంటలు కావాలా? మతం పేరిట మంటలు కావాలా? అనేది రైతులు తేల్చుకోవాలి. తెలంగాణ రైతులు తేల్చుకోవాల్సిన తరుణమిది' అని కెటిఆర్ పేర్కొన్నారు. 'కాంగ్రెస్ నోట... రైతులకు రెండో ప్రమాద హెచ్చరిక. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తం అన్నడు రాబందు, ఇప్పుడు 3 గంటల విద్యుత్ చాలు అంటున్నడు, నాడు వ్యవసాయం దండుగ అన్నడు చంద్రబాబు, నేడు మూడు పూటలు దండుగ అంటున్నడు చోటా చంద్రబాబు,మూడు ఎకరాల రైతుకు మూడు పూటలా కరెంట్ ఎందుకు అనడం, ముమ్మాటికీ ఇది సన్న,చిన్న కారు రైతును అవమానించడమే. కాంగ్రెస్‌కు ఎప్పుడూ చిన్నకారు రైతు అంటే చిన్న చూపు సన్నకారు రైతు అంటే సవతి ప్రేమ, నోట్లు తప్ప రైతుల పాట్లు తెలవని రాబంధును నమ్మితే, రైతు నోట్లో మట్టికొట్టుడు ఖాయం.. అన్నదాత నిండా మునుగుడు పక్కా..నాడు ఏడు గంటలు ఇవ్వకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్ నేడు ఉచిత కరెంటకు ఎగనామం పెట్టే కుట్ర చేస్తోంది. మూడు గంటలతో 3 ఎకరాల పొలం పారించాలంటే బక్కచిక్కిన రైతు బాహుబలి మోటార్లు పెట్టాలి. అరికాలిలో మెదడు ఉన్నోళ్లను నమ్ముకుంటే రైతుల బతుకు ఆగం... మరోసారి మూడు గంటల మాటెత్తితే రైతుల చేతిలో మాడ పగటం ఖాయం' అని హెచ్చరించారు. 'తెలంగాణ రైతన్నలకు ఇది పరీక్షా సమయం. రైతును రాజును చేసే మనసున్న సిఎం కెసిఆర్ కావాలా? మూడు గంటల విద్యుత్ చాలన్న మోసకారి రాబందు కావాలో రైతులకు తెలుసు' అని కెటిఆర్ అన్నారు. తెలంగాణలో 95శాతం మంది ≫2



తెలంగాణకు విపత్తు నిధులు

# 188.80 కోట్లు

## ఎపికి రూ.493.60 కోట్లు

## మహారాష్ట్రకు అధికంగా రూ.1,420.80 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 12:** దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు,వరదల కారణంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరాదిలో భారీ వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తమైందీ. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కేంద్రం బుధవారం విపత్తు నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపింది. కాగా, భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో నిధుల విడుదల మార్గదర్శకాలను కేంద్రం సడలించింది. గతేడాది యుటిలైజేషన్ సర్టిఫికేట్ల కోసం ఎదురుచూడకుండా నేరుగా నిధులను విడుదల చేసింది. ఇక,ఏపీకి రూ.493.60 కోట్లు,తెలంగాణకు రూ.188.80 కోట్లు,మహారాష్ట్రకు అత్యధికంగా రూ.1,420.80 కోట్లు విడుదల చేసింది. అరుచాల్‌ప్రదేశ్‌కు రూ.110.40 కోట్లు, అస్సాంకు రూ.340.40 కోట్లు, బిహార్‌కు రూ.624.40 కోట్లు, చత్తీస్‌గఢ్‌కు రూ.181.60 కోట్లు, గోవాకు రూ.4.80 కోట్లు, గుజరాత్‌కు రూ.584 కోట్లు, హర్యానాకు రూ. 216.80 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.180.40 కోట్లు, కర్ణాటకకు రూ.348.80 కోట్లు, కేరళకు రూ.138.80 కోట్లు, మణిపూర్‌కు రూ.18.20 కోట్లు, మేఘాలయకు రూ.27.20 కోట్లు, మిజోరంకు రూ.20.80 కోట్లు, ఒడిశాకు రూ.707.60 కోట్లు, పంజాబ్‌కు రూ.218.40 కోట్లు, తమిళనాడుకు రూ. 450 కోట్లు, త్రిపురకు రూ. 30.40 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ. 812 కోట్లు, ఉత్తరాఖండ్‌కు రూ.413.20 కోట్లు నిధులను కేంద్రం విడుదల చేసింది.

# దీక్షలు.. నిరసనలు

## రాష్ట్రమంతా కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్షలు

రాహుల్‌పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ఆందోళనలు

**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది కాంగ్రెస్సే: మల్లు రవి**

**బిఆర్ఎస్, బిజెపి అక్రమాలపై నిరంతర పోరాటం: యాష్కి**



బుధవారం గాంధీభవన్‌లో సత్యాగ్రహదీక్షలో కాంగ్రెస్ నేతలు

**హైదరబాద్, జూలై 12, ప్రభాతవార్త:** కేంద్రంలో పాలిస్తున్న బిజెపి రాజీవ్‌గాంధీపై అనుసరిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలకు నిరసనగా అఖిలభారత కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహ మౌనదీక్షలు నిర్వహించారు.టిపిసిసి ప్రధాననిరసను గాంధీ భవన్ వేదికగా నిర్వహించగా ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,ఎమ్మెల్యేజగ్గారెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ పిసిసి పొన్నాల లక్ష్మయ్య సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, మాజి ఎంపిలు పొన్నంప్రభాకర్, సిరిసిల్ల ≫2



బుధవారం హైదరాబాద్‌లో ధర్నా చేస్తున్న కవిత, తదితరులు

## రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు..

క్షమాపణ చెప్పేదాకా కాంగ్రెస్ నేతలను తిరగనీయొద్దు..

**హైదరాబాద్ విద్యుత్ సౌధ వద్ద కవిత ఆధ్వర్యంలో ధర్నా**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై12:** రైతులు సంతోషంగా బతకాలంటే పంటలకు నాణ్యమైన విద్యుత్ ఉండాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్‌పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపుతున్నాయి. ఉచిత విద్యుత్‌పై టీపీసీసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టాయి. ఈ క్రమంలోనే బుధవారం విద్యుత్ సౌధ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. రోడ్డుపై బైఠాయించి ఆమె నిరసన తెలిపారు. ఈ నిరసన ≫2

# 3 చెరువుల నీళ్లు తాగినా బిఆర్ఎస్ ఇకరాదు

## రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చేది కాంగ్రెస్సే: రేవంత్



**హైదరాబాద్, జులై 12 ప్రభాతవార్త:** కల్వకుంట్ల అన్నాచెల్లెలు "మూడుగంటలు" అని దుష్ప్రాచారం చేసినా, మూడు చెరువుల నీళ్ళు తాగినా మీరు మూడోసారి అధికారంలోకి రావడం కల్ల అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్.. రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటు ఉచితంగా ఇచ్చేది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామంటూ కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీ మానిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతున్న వీడియోను ట్వీట్‌కు జతచేశారు. రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఏమి చెప్పిందో ≫2

## తీగలగుట్టపల్లి ఆర్‌ఒబిలో

# మీ వాటా ఎంత?

ఆమోదించి ఎనిమిది నెలలైనా ఇంత జాప్యమా!

ఖర్చు కేంద్రమే భరించేలా ఒప్పించా: బండి సంజయ్



**హైదరాబాద్, జూలై 12 ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ అని, ఇన్నేళ్లకైనా ఈ పనులు శంకుస్థాపన చేయాలనుకోవడం స్వాగతించదగిన పరిణామం అని బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.తీగలగుట్టపల్లి ఆర్‌ఓబి మంజూరు మా ఘనతే అంటూ నీతులుచెబుతున్న బిఆర్ఎస్ నేతలు గతఎనిమిది సంవత్సరాలు పనులెందుకు చేపట్టలేదన్నారు. ఆర్‌ఓబి నిర్మాణ వ్యయంతో అసలు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉందో ప్రజలకు సమధానం చెప్పాలన్నారు. నవ్విపోదురుగాకా నాకేటి సిగ్గు అన్నట్లుగా ఉంది బిఆర్ఎస్ నాయకుల తీరు అన్నారు. నయాపైసా కూడా కేటాయించకుండా ఇచ్చిన మాట తప్పిన అధికార పార్టీ నేతలు ఇప్పుడు ఇదంతా తమ ఘనతేనంటూ చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి ఈ ఆర్‌ఓబి నిర్మాణం విషయంలో సానుకూల వ్యక్తం చేస్తూ వస్తుందన్నారు. మొదట అనుకున్న ప్రకారం 80శాతం రాష్ట్ర వాటా, 20 శాతం కేంద్ర వాటా చెల్లించేందుకు అంగీకరించింది. నిధుల విడుదల చేయాలంటూ నేను చాలాసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లిన లేఖలు రాసినా స్పందనలేదన్నారు. కరీంనగర్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాను కేంద్ర పెద్దలతో మాట్లాడి ఆర్‌ఓబి నిర్మాణ వ్యయం రూ.126.74లక్షలు కేంద్రమే బరించేలా ఒప్పించానన్నారు. ఎనిమిది నెలల క్రితమే కేంద్రం ఆమోదం తెలిపినా ఇప్పటి వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఎందుకుపనులు ప్రారంభించలేకపోయారు? జాప్యాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు ధర్నాలు చేసింది నిజంకాదా అన్నారు. ఆర్‌ఓబి పనులు ప్రారంభించాలని ప్రభుత్వానికి, ≫2

## రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలి..

కేబినెట్ సబ్ కమిటీని కోరిన విఆర్ఎ జెఎసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై12:** సర్దుబాటు విషయమై గ్రామ రెవెన్యూ సహాయ కుల(విఆర్ఏ)తో మంత్రివర్గ ఉపసంఘం (కేబినెట్ సబ్ కమిటీ) సంప్రదింపులు ప్రారంభించింది. మంత్రి కెటిఆర్ నేతృత్వంలో ఏర్పాటైన ఉపసంఘం బుధవారం తొలిసారి సమావేశమైంది. మంత్రులు జగదీశ్‌రెడ్డి,సత్యవతి రాథోడ్‌సంబంధిత ఉన్నతాధికారులు ≫2




బుధవారం కురిసన భారీ వర్షాలతో ఢిల్లీలోని టిబెటన్ మార్కెట్‌లో నడుములోతు వరద నీరు

**100 దాటిన మృతులు**

హిమాచల్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో భారీగా ఆస్తి, ప్రాణనష్టం

పలు రాష్ట్రాల్లో ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్న నదులు

# జనం జలసమాధి

**సిమ్లా, జులై 12:** ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటి వరకు 100 మందికిపైగా మృతి చెందినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్‌లోనే 80 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాటు ఆ రాష్ట్రంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోవడం, కొండచరియలు విరిగిపడడం వంటి ఘటనలు చోటు చేసుకొన్నాయి. హిమాచల్ పర్వత ప్రాంతాల్లో దాదాపు 300 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. పంజాబ్‌లో 15 మంది, ఉత్తరాఖండ్‌లో గత 24 గంటల్లో కొండచరియలు విరిగిపడి 9మంది చనిపోగా, 13 మంది గాయపడ్డారు. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన ఆస్తినష్టమే రూ.4వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. రాజస్థాన్, పంజాబ్, జమ్మూకశ్మీర్, హర్యానాల్లో ≫2

ఢిల్లీలో మహోగ్ర యమున 3లో

## సుప్రీం కోర్టు జడ్జిలుగా

# జస్టిస్ భూయాన్, జస్టిస్ భట్

నియామకం ఖరారు చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై12:** తెలుగు రాష్ట్రాలతో సంబంధం ఉన్న ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్,కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఎస్.వెంకట నారాయణ భట్‌లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) కొలీజియం చేసిన సిఫార్సు మేరకు వీరి నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఖరారు చేశారు. వీరి నియామకంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ బుధవారం ≫2



## 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

రేపే ముహూర్తం

షార్‌లో తుది ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త: చక్కనయ్యా.. చందమామా.. అంటూ చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయం దగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతిశీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర ≫2



మహారాష్ట్ర నాసిక్ జిల్లాలోని సప్తరుగి గుర్ ఘాట్ ప్రాంతంలో అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన బస్సు

## తీగలగుట్టపల్లి ఆర్‌ఒబిలో మీ వాటా ఎంత?

>> అధికారులకు తాను లేఖలు రాసింది నిజం కాదా అన్నారు. ఒప్పందాన్ని ఉల్లంఘించింది నయా పైసా ఇవ్వకుండా జాప్యం చేసింది రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు. కేంద్రంపై నిందలు వేయడం సిగ్గుచేటు అన్నారు. గురువారం ఆర్‌ఓబి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని వార్తలు వచ్చాయని, ఈ విషయంలో తనకు సమాచారం ఇవ్వకపోవడం, కనీసం ప్రోటోకాల్ పాటించకపోవడం దారుణం అన్నారు. అదేవిధంగా వరంగల్-కరీంనగర్, ఎల్కతుర్తి-సిద్దిపేట, కరీంనగర్-జగిత్యాల రహదారి పనులనుకు గత ఎనిమిది సంవత్సరాలు నిధులు ఎందుకు సాధించలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రజలకు వాస్తవాలు తెలుసునని, త్వరలోనే తగిన సమయంలో ప్రజలు తీర్పు చెప్తారన్నారు.

## రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలి..

>> సమావేశంలో పాల్గొన్నారు. విఆర్‌ఏ జేఏసీ ప్రతినిధులతో ఉపసంఘం చర్చించింది. విద్యార్హతలను,సామర్థ్యాలను అనుసరించి నీటిపారుదల, ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. వారం రోజుల్లోగా కసరత్తు పూర్తి చేయాలని ఉపసంఘాన్ని సిఎం ఆదేశించారు. అందుకు అనుగుణంగా విఆర్‌ఏ జేఏసీ నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలు స్వీకరించింది. తమను రెవెన్యూ శాఖలోనే కొనసా గించాలని జూనియర్ అసిస్టెంట్ కేడర్ వేతన స్కేలు ఇవ్వాలని వారు కోరినట్లు సమాచారం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం అయిన వారితో పాటు వారసత్వంగా వచ్చిన వారు ఉన్నారని, ఎక్కువ మంది బలహీన వర్గాల వారే ఉన్నారని జేఏసీ ప్రతినిధులు.... మంత్రు లకు వివరించారు. అన్ని అంశాలను పూర్తి స్థాయి లో పరిశీలిస్తామని,మరో దఫా చర్చించి ముఖ్య మంత్రికి నివేదిస్తామని మంత్రులు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆగ్రహం

>> కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలు,కార్పొరేటర్లు పాల్గొని రేవంత్, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రేవం త్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంద ర్భంగా కవిత మాట్లాడుతూ రైతులకు సిఎం కెసిఆర్ నాణ్యమైనవిద్యుత్... కాళేశ్వరంనీళ్ల ఇస్తు న్నారని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న రైతు బంధు పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ రైతు డిక్ల రేషన్ బోగస్ అని అర్థమైందని ఆమె వ్యాఖ్యానించారు. '60 ఏళ్ల పాటు దేశంలో అధికారంలో కొన సాగిన కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వొద్దు? పరిశ్రమలకు ఇవ్వొద్దు అనే ధైర్యం రేవంత్‌కు ఉందా? మూడు పూటలా అన్నం పెట్టే రైతులకు 3 గంటలే విద్యుద్ ఇవ్వాలనే రేవంత్ ఊరు పొలిమేర వరకు తరమికొట్టాలి. రైతులకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. రేవంత్ క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనీయొద్దు' అని కవిత పిలుపు నిచ్చారు. రైతు లంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకంత కడుపు మంట అని ఆమె ప్రశ్నించారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వ్యవసాయం పండుగ అవ్వాలంటే నీళ్లు,మంచి విత్తనాలు ఎరువులు ఉండాలి. పంట కొనే ప్రభుత్వాలు ఉండాలి. అన్నింటికీ మించి నాణ్యమైన విద్యుత్ ఉండాలి. తెలంగాణలో 27.5 లక్షల మంది రైతులు బోరుబావుల మీదనే ఆధారపడ్డారు. మిషన్ కాకతీయ,కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటిమట్టం పెంచుకన్నాం కాబట్టి బోర్లన్నీ నిండుగా నీళ్లు పోస్తున్నాయని,ఆ బోర్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, కాబట్టి ఎప్పుడంటే అప్పుడు రైతులు బటన్ నొక్కి నీళ్లు పారిస్తున్నారని తెలిపారు.

## సుప్రీం కోర్టు జడ్జిలుగా జస్టిస్ భూయాన్, జస్టిస్ భట్

>> ట్వీట్ చేశారు. తాజానియామకాలతో సుప్రీంకోర్టుకుమంజూరైన న్యాయ మూర్తుల సంఖ్య 34 కాగా, ప్రస్తుతం 30మంది జడ్జీలు పనిచేస్తున్నారు. ఇంకా నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే వీరిద్దరూ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సుప్రీంకోర్టులో పనిచేసే న్యాయమూర్తుల సంఖ్య 32కు చేరుకోనుంది. సీనియారిటీ వరుసలో తొలుత జస్టిస్ ఉజ్జల్ భూయాన్, తర్వాత జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్ పేరును సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు జాబితాలో ఉంచింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2011 అక్టోబర్ 17న గువాహటి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టు నేపథ్యం ఉన్న న్యాయమూర్తుల్లో ఆయన అత్యంత సీనియర్. 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్నారు. జస్టిస్ వెంకట నారాయణ భట్ 2013,ఏప్రిల్ 12న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టు నేపథ్యం ఉన్నవారిలో ఆయన అత్యంత సీనియర్ న్యాయమూర్తి. 2022 ఆగస్టు(జస్టిస్ ఎన్‌వీ రమణ పదవీ విరమణ చేసిన తర్వాత) ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సుప్రీంకోర్టులో ప్రాతినిధ్యం లేదు. 2019,మార్చిలో జస్టిస్ భట్ కేరళ హైకోరున్టకు బదిలీ అయ్యారు. 2023 జూన్ 1 నుంచి ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తూ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్,కేరళ హైకోర్టు న్యాయమూర్తి,ప్రధాన న్యాయమూర్తిగా ఆయన న్యాయ రంగానికి సంబంధించిన వివిధ శాఖల్లో విస్తృత అనుభవం గడించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 782562 | 1st Prize Rs.100000/- 236799 |
| 2nd Prize Rs.7000/- 70922 | 2nd Prize Rs.7000/- 43174 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03645 08835 11200 23299 25686 | 11993 20532 33516 42804 44326 |
| 45536 68294 72117 93993 99721 | 59805 67103 68246 74503 84194 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0817 1030 1495 1721 2808 3311 3590 | 2139 2878 3763 4027 5899 6470 6822 |
| 3926 7297 8018 | 7918 9795 9935 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 0825 1470 2092 4332 4899 5691 | 0375 0979 1099 3810 3991 4340 6646 |
| 8054 9314 9776 | 7037 9026 9076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0301 1598 3278 4777 5904 7563 9200 | 0009 1332 2614 4479 6126 7619 8934 |
| 0312 1616 3296 4813 5991 7643 9212 | 0094 1350 2657 4557 6136 7631 8936 |
| 0345 1641 3571 4830 6055 7798 9358 | 0153 1417 2880 4566 6300 7689 8990 |
| 0497 1742 3605 4944 6066 7888 9388 | 0217 1767 3046 4568 6501 7797 9087 |
| 0589 1782 3676 4983 6118 7899 9437 | 0259 1773 3059 4741 6632 7802 9484 |
| 0637 1838 3807 5027 6199 7948 9455 | 0307 1846 3135 4904 6654 7826 9672 |
| 0676 1975 3814 5141 6295 8027 9464 | 0341 1855 3172 5080 6795 7895 9701 |
| 0679 2120 3908 5198 6430 8188 9687 | 0352 1902 3437 5214 6805 8026 9711 |
| 0820 2150 3918 5282 6499 8489 9845 | 0506 1924 3523 5247 6838 8300 9866 |
| 0839 2321 4189 5325 6618 8668 9884 | 0538 2106 3550 5299 6922 8431 9910 |
| 0970 2503 4285 5367 7108 8776 | 0545 2148 3752 5337 6929 8633 |
| 1018 2525 4355 5399 7133 8844 | 0559 2303 4018 5351 7171 8764 |
| 1164 2572 4450 5538 7223 8868 | 0880 2389 4103 5940 7309 8797 |
| 1463 3124 4481 5718 7437 8938 | 1025 2416 4181 6110 7376 8800 |
| 1540 3185 4681 5766 7553 8969 | 1178 2581 4363 6115 7595 8900 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 352186 | 1st Prize Rs.50000/- 829571 |
| 2nd Prize Rs.7000/- 34463 | 2nd Prize Rs.7000/- 38690 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01601 10742 16826 17158 18952 | 14689 22591 27927 41044 46274 |
| 49419 59889 74130 75812 76048 | 51407 66388 68692 72632 94716 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0146 0202 2700 4086 5166 5721 6737 | 0081 1574 4019 5340 5748 6480 7277 |
| 7457 7959 9830 | 7568 8675 9900 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0465 1638 3337 4399 5653 6271 7606 | 3226 3247 3944 4235 6804 7716 7759 |
| 7793 8283 9336 | 8292 8898 9849 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1163 2573 4741 6216 7815 9306 | 0124 2104 2871 4455 5864 7782 8974 |
| 0045 1289 3006 4812 6560 7882 9311 | 0485 2160 2939 4503 6206 7805 9028 |
| 0122 1323 3131 4819 6766 7962 9323 | 0624 2161 3123 4653 6279 7850 9123 |
| 0211 1353 3487 5064 6816 7985 9372 | 0836 2188 3337 4859 6527 8020 9192 |
| 0281 1427 3562 5171 6897 8008 9457 | 0927 2189 3409 4987 6718 8132 9320 |
| 0414 1430 3588 5215 6903 8133 9605 | 0955 2241 3419 5022 6788 8159 9335 |
| 0473 1492 3646 5275 6959 8340 9696 | 1254 2242 3424 5067 6844 8213 9533 |
| 0677 1561 3755 5305 7009 8404 9744 | 1364 2331 3448 5073 6903 8224 9628 |
| 0720 1634 3998 5477 7041 8412 9806 | 1448 2341 3634 5168 6910 8308 9708 |
| 0727 1699 4048 5483 7098 8570 9967 | 1456 2368 3662 5171 6989 8332 9769 |
| 0890 1840 4074 5870 7317 8577 | 1690 2475 3712 5330 7045 8458 |
| 0950 2078 4160 5929 7465 8853 | 1918 2605 3943 5703 7054 8659 |
| 0994 2148 4396 5978 7569 8904 | 1958 2649 4010 5705 7109 8817 |
| 0999 2200 4406 6117 7667 9171 | 2048 2844 4162 5764 7175 8895 |
| 1013 2334 4515 6161 7759 9297 | 2077 2870 4249 5799 7585 8920 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 839914 | 1st Prize Rs.50000/- 435170 |
| 2nd Prize Rs.7000/- 62231 | 2nd Prize Rs.7000/- 52734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01319 07420 12925 13459 24026 | 03229 20806 26215 45526 52891 |
| 26465 33072 69680 73682 82236 | 55127 62494 91538 92534 93772 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0067 2081 2973 3691 5723 6312 6672 | 0612 0733 1483 2545 2896 3724 5656 |
| 6965 8664 9005 | 7378 9821 9942 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0156 2357 2592 5426 5998 6420 8449 | 1591 2967 3311 4481 5697 5736 5893 |
| 8755 9021 9660 | 6481 7428 8071 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0088 0940 2584 4202 6125 7921 9309 | 0140 1850 3053 4173 5738 7068 9226 |
| 0148 1019 2935 4259 6286 8006 9354 | 0223 1875 3076 4380 6043 7194 9304 |
| 0184 1152 3007 4595 6306 8197 9404 | 0307 1993 3086 4397 6090 7368 9353 |
| 0229 1237 3130 4607 6410 8248 9409 | 0325 2075 3212 4491 6121 7454 9425 |
| 0232 1498 3332 4629 6506 8274 9562 | 0359 2120 3441 4611 6353 7473 9470 |
| 0233 1602 3383 5002 6687 8312 9715 | 0542 2244 3448 4641 6394 7648 9640 |
| 0389 1692 3533 5346 6787 8477 9720 | 0859 2264 3523 4902 6460 7661 9696 |
| 0429 1711 3743 5359 7020 8684 9796 | 0942 2394 3557 5182 6501 7783 9723 |
| 0434 1804 3757 5668 7183 8858 9872 | 1211 2398 3689 5212 6614 8269 9843 |
| 0435 1860 3768 5727 7334 8882 9988 | 1335 2411 3750 5260 6641 8341 9926 |
| 0439 2141 3771 5829 7376 8999 | 1365 2465 3931 5537 6717 8492 |
| 0534 2228 3816 5957 7526 9034 | 1399 2701 3943 5542 6766 8595 |
| 0566 2458 3871 5985 7582 9222 | 1487 2801 3976 5633 6768 8734 |
| 0678 2469 3930 6008 7774 9277 | 1490 2829 4014 5668 6805 8746 |
| 0879 2568 3997 6079 7902 9290 | 1808 3003 4015 5726 6853 9088 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 769435 | 1st Prize Rs.100000/- 673337 |
| 2nd Prize Rs.7000/- 60016 | 2nd Prize Rs.7000/- 99526 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12059 13658 14887 19254 45721 | 00834 05685 16920 23992 30435 |
| 53499 57870 74316 84934 97369 | 44150 70790 77225 94019 99216 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0083 0567 2625 4646 5025 5130 5188 | 0557 1103 2276 2520 4865 5379 5650 |
| 6462 6562 7605 | 6121 7151 7409 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0181 0279 2866 4843 5238 7083 8005 | 0953 2543 4000 4193 4955 5399 6786 |
| 8539 9079 9686 | 6890 7251 7983 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1092 2342 3678 5029 6600 8714 | 0098 1380 2397 3943 5171 6532 8432 |
| 0110 1126 2550 3699 5109 6660 8798 | 0110 1471 2434 3960 5212 6664 8938 |
| 0147 1252 2600 3727 5114 6782 8895 | 0165 1488 2447 4017 5291 6901 9097 |
| 0550 1347 2732 3844 5441 6799 9041 | 0221 1518 2642 4048 5332 6919 9141 |
| 0594 1364 2782 3892 5532 6929 9138 | 0363 1521 2706 4117 5518 7028 9192 |
| 0613 1529 2788 4257 5726 7099 9193 | 0409 1609 2792 4158 5641 7208 9209 |
| 0675 1546 2791 4265 5728 7377 9380 | 0663 1696 2862 4276 5979 7476 9445 |
| 0726 1650 2883 4377 6287 7510 9776 | 0714 2049 3014 4303 6086 7588 9467 |
| 0748 1707 2940 4427 6307 7511 9843 | 0847 2072 3067 4357 6130 7700 9542 |
| 0823 1709 2948 4709 6343 7570 9979 | 0997 2113 3096 4440 6187 7729 9651 |
| 0840 1719 3045 4715 6370 7904 | 1098 2197 3138 4574 6241 7730 |
| 0855 1838 3143 4845 6447 7932 | 1126 2255 3159 4585 6243 7881 |
| 0901 2033 3173 4891 6486 8097 | 1132 2269 3485 4773 6271 8060 |
| 0951 2108 3446 4945 6503 8593 | 1265 2274 3809 4814 6474 8208 |
| 1085 2287 3669 5000 6536 8597 | 1287 2345 3887 4939 6511 8420 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 814275 | 1st Prize Rs.50000/- 138497 |
| 2nd Prize Rs.7000/- 25989 | 2nd Prize Rs.7000/- 63109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07214 08928 17699 37038 61244 | 05264 31402 36209 54620 64494 |
| 62594 82280 87289 89473 91571 | 75934 77012 89451 94226 98602 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0509 0975 2423 3155 3367 6368 7460 | 0438 0458 1689 2087 5382 6957 7759 |
| 8106 8398 8413 | 7831 9729 9807 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1090 1295 1334 2079 2550 2752 3737 | 0021 1358 3294 3391 3519 6443 6600 |
| 4425 5252 7695 | 7812 8057 9034 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1414 2711 3894 5381 7183 8746 | 0007 1197 2356 3888 5731 7316 8951 |
| 0097 1480 2713 3937 5389 7256 8766 | 0028 1336 2415 4213 5898 7343 8993 |
| 0144 1576 2849 4083 5393 7298 9090 | 0087 1409 2443 4322 5962 7348 9121 |
| 0145 1582 2850 4212 5412 7477 9262 | 0224 1593 2445 4572 6208 7397 9423 |
| 0179 1588 2880 4231 5494 7489 9316 | 0269 1620 2466 4611 6246 7478 9544 |
| 0182 1609 3045 4242 5608 7495 9549 | 0273 1629 2612 4815 6345 7560 9640 |
| 0286 1617 3201 4245 5623 7614 9624 | 0304 1642 3009 4877 6557 7794 9669 |
| 0625 1728 3301 4256 5669 7620 9665 | 0571 1678 3023 5112 6613 7834 9815 |
| 0696 2015 3332 4328 5690 7642 9859 | 0609 1759 3094 5132 6706 7911 9963 |
| 0770 2146 3333 4546 5918 7772 9939 | 0667 1778 3138 5175 6966 8022 9995 |
| 0837 2312 3518 5069 5921 8282 | 0786 1835 3187 5179 6975 8328 |
| 1068 2448 3593 5102 6218 8348 | 0859 2007 3603 5180 7099 8457 |
| 1162 2471 3802 5140 6730 8524 | 0923 2274 3682 5220 7125 8553 |
| 1346 2540 3818 5146 6887 8573 | 0968 2324 3771 5280 7256 8657 |
| 1387 2664 3836 5159 7052 8600 | 1010 2334 3863 5650 7289 8728 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/07/23

| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929788 | 1st Prize Rs.50000/- 574427 |
| 2nd Prize Rs.7000/- 42603 | 2nd Prize Rs.7000/- 63989 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18418 29343 31105 42295 53519 | 17846 28548 39339 39904 41405 |
| 64721 75301 75832 86632 97906 | 52492 63263 74605 85722 96844 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1403 1943 5099 5591 5915 6118 6304 | 2151 3524 4341 6439 6714 6841 7875 |
| 8433 8746 9696 | 8327 8338 8783 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0386 4885 5380 5430 5547 6309 8422 | 0336 0369 2676 2907 3998 5001 5510 |
| 8697 8779 9862 | 7124 7595 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1616 2827 4382 5724 6975 8492 | 0140 1741 2892 4131 5797 7156 9310 |
| 0160 1639 2943 4396 5770 7075 8547 | 0363 1774 2899 4301 5935 7352 9416 |
| 0252 1711 3068 4465 6057 7096 8628 | 0429 2007 2946 4394 6029 7487 9448 |
| 0474 1811 3070 4563 6172 7190 8701 | 0433 2220 2979 4492 6287 7810 9488 |
| 0540 1881 3111 4624 6181 7205 8762 | 0575 2224 3057 4532 6322 8024 9535 |
| 0656 2110 3176 4781 6227 7340 9290 | 0584 2251 3147 4983 6383 8036 9635 |
| 0661 2112 3470 4823 6335 7373 9481 | 0605 2365 3205 5180 6422 8118 9686 |
| 0961 2175 3499 4949 6422 7387 9630 | 0672 2369 3268 5347 6564 8179 9790 |
| 1031 2222 3509 4968 6469 7410 9909 | 0708 2439 3277 5468 6603 8195 9900 |
| 1037 2471 3529 5061 6481 7412 9916 | 0716 2481 3297 5493 6713 8332 9969 |
| 1137 2487 3806 5089 6559 7493 | 0919 2500 3494 5653 6789 8396 |
| 1287 2516 3848 5254 6583 7702 | 0920 2511 3893 5673 6801 8422 |
| 1361 2673 4152 5402 6586 8041 | 1036 2558 4079 5710 7074 8705 |
| 1401 2789 4365 5439 6701 8104 | 1133 2578 4113 5776 7139 8853 |
| 1610 2821 4378 5677 6842 8305 | 1134 2798 4125 5777 7153 9100 |

## రాష్ట్రమంతా కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్షలు

>> రాజయ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్ అలీ, సంగిశెట్టి జగదీష్,కుసుమకుమార్,సీనియర్ నాయకులు కోదండరెడ్డి, సునీతారావ్, మన్సూర్ అలీఖాన్ పాల్గొని సత్యాగ్రహమౌనదీక్షను చేశారు. ఎఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మౌనదీక్షఅనంతరం మాట్లాడుతూ రాహూల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా ప్రజలను ఐక్యంచేస్తుండటంతో బిజెపి కేంద్రప్రభుత్వం బెంబేలు ఎత్తుతుందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై కాంగ్రెస్‌పార్టీ ముఖ్యంగా రాహూల్‌గాంధీ పైన రాజకీయకక్షసాధింపులు చేపడుతుందని ఆరోపించారు.దేశ ప్రజలు రాహూల్‌గాంధీ వెంట ఉన్నారని ఆయనకు ఏదైనా హాని తలపెట్టిన ఆయనకు బాసటగా పోరాటాలు చేస్తారని హెచ్చరించారు.
రాహూల్ గాంధీపై చేపట్టిన రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ మౌనదీక్షచేయగా ఈ దీక్షను దెబ్బతీసేందుకు ప్రతిగా బిఆర్ఎస్ పోటీ నిరసనలు తలపెట్టిందని ఆయన ఆరోపించారు. ఇది బిజెపి బిఆర్ఎస్ యొక్క ఖచ్చితంగా లోపాయికారి ఒప్పొందమే అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత విద్యుత్ నాణ్యమైనది అందిస్తామని శ్రీధర్‌బాబు తెలిపారు. రాహూల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో తిరిగి దేశంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన చెప్పారు. ఎఐసిసి కార్యదర్శ సంపత్‌కుమార్ మాట్లాడుతూ రాహూల్ గాంధీ నాయకత్వం రోజురోజుకు దేశవ్యాప్తంగా బలపడుతుండటంతో బిజెపి కుట్రపూరితంగా ఆయన ఎంపి సభ్యత్వాన్ని రద్దుచేసి, అధికార నివాసాన్ని ఖాళీ చేయించారని నిందించారు. రాహూల్‌గాంధీ పట్ల తీవ్రంగా వ్యవహరిస్తూ భారత ప్రధాని నరేంద్రమోడి నియంతవలె ప్రవర్తిస్తున్నారని సంపత్ కుమార్ దుయ్యబట్టారు. హిట్లర్ వలే వ్యవహించే మోడికి ప్రజలు బుద్ధిచెప్పుతారని ఆయన శాపనార్థాలు పెట్టారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం నిలబడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. చిన్నతప్పుకు రెండు సంవత్సరాల జైలు శిక్షవేయడం ఆవెంటనే రాహూల్‌ను అధికార నివాసం నుంచి ఖాళీచేయించడం ఇది ప్రజాస్వామిక స్ఫూర్తికే భంగం కలిగేలా వుందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒకటేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో 100 సీట్లు గెలుస్తామని అన్నారు. మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ ఒకే నేరంపై వివిధరాష్ట్రాలలో కేసులు వేయడం దీనిని కోర్టులు సమర్థించడం బాధగావుందని అన్నారు.దేశంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, సమానత్వం కలిగించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఆయన అన్నారు. వరవరరావుపై ఉప కేసుపెట్టి జైలులుఓ వేశారని తెలంగాణలో సైతం అనేకమందిని అర్భన్ నక్సలైట్లుగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రూ.10130 కోట్లు ఎలక్ట్రోల్ బాండ్లపేరు మీద నిధులు బిఆర్ఎస్‌కు రూ 350కోట్లు నిధులు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించడంతో కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. బిజెపి బిఆర్ఎస్ అక్రమాలపై నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎంపి పొన్నంప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆదానికి మోడికి వున్న సంబంధం ఏమిటో చెప్పడానికి మోడి భయపడుతున్నారని అన్నారు. మోడి వాట్స్‌యాప్ యూనివర్సిటీ రాహూల్‌గాంధీని అసమర్థుగా ముద్రవేసినా ఆయన నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుండటంతో తప్పుడు కేసులతో జైళ్ళకు పంపేకుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాహూల్ గాంధీ హిడెన్ బర్గ్ ఆరోపణలపై ప్రశ్నించినందుకు పార్లమెంటులో ఆయన అస్థిత్వం లేకుండా చేసేందుకు మోడి కుట్ర చేశారు. మోడి అడుగుజాడల్లోనే కెసిఆర్ నడుస్తున్నారు. మోడి కెసిఆర్ వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆయన అన్నారు.

## 3 పంటలా.. 3 గంటలా.. మతం మంటలా?

>> రైతులకు 3 ఎకరాల్లోపు భూమి ఉన్నందున అందులో పంటల సాగుకు 3 గంటల సేపు కరెంట్ ఇస్తే నీరందించవచ్చు. మొత్తంగా వ్యవసాయానికి రోజూ 8 గంటల సేపు విద్యుత్ చాలు' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల గులాబీదళం కదం తొక్కింది. పార్టీ పిలుపు మేరకు రోడ్డెక్కిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,నేతలు,కార్యకర్తలు,రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి వ్యాఖ్యలే నిదర్శనమని మంత్రులు పేర్కొన్నారు. కెసిఆర్ సర్కార్ నిరంతరం కరెంట్ అందిస్తుంటే కాంగ్రెస్ కడుపు మండుతోందని.. ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పిలుపునిచ్చింది.



ఫరీదాబాద్‌లోని బసంత్‌పూర్ గ్రామంలో భారీ వరదలతో జలమయమైన వీధులు

## 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

>> శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి. చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటికప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అటు సిఐఎస్‌ఎఫ్ దళాలు, ఇటు పోలీసులు పహారాను పెంచారు.

**ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్**

చంద్రుని దక్షిణ ధ్రువంపై విభిన్న పరిశోధనలు చేసేందుకు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 ఉపగ్రహం ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే విధంగా శాస్త్రవేత్తలు ప్రణాళిక రూపొందించారు. 39 రోజుల ప్రయాణం అనంతరం ఈ చంద్రయాన్-3 చంద్రుని వద్దకు చేరుకుంటుంది. గతంలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్లనే చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణంలో విఫలమైంది. అయితే అప్పట్లో ఆ ఉపగ్రహంతో ప్రయోగించిన ఆర్బిటర్ మాత్రం ఆశించిన స్థాయిలో పనిచేసి చంద్రుని చుట్టూ కొన్ని పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలకు అందించింది. అంతకుముందు చంద్రయాన్-1లో ప్రయోగించిన ఆర్బిటర్ మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ వల్ల కూడా కొంత పరిశోధన జరిగింది. ఈ సారి పరిశోధనలో చంద్రునిపై గతంలో ఏ ఒక్క దేశం కూడా శోధించని రీతిలో విలువైన సమాచారం అందిస్తుందని నమ్ముతున్నారు. ఇందుకుగాను శుక్రవారం మధ్యాహ్నం జరిగే ప్రయోగం తర్వాత కొన్నిరోజుల పాటు వేచి చూడక తప్పదు. మన శాస్త్రవేత్తలు, ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగశాలల నుంచి కూడా ఈ సారి సహకారం సహకారం తీసుకుంటూ ముందుకు పోతున్నారు. గ్రహాలపై పరిశోధనలు కేవలం ఖర్చులతో కూడుకున్నవని కొంతమంది అంటున్నప్పటికీ వాటివల్ల మన పరిజ్ఞానం ఇతర దేశాలకు ఏమాత్రం తీసిపోదని చాటిచెప్పడం కూడా ఒక కారణంగా పలువురు అంటున్నారు. ఈ పరిశోధనలో నిజంగానే అటువంటి పూర్తిస్థాయి పరిశోధన జరిగి మన కీర్తి ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని దేశ ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

## తక్కువ ధరకే టమాటా!

>> ఉండేలా చర్యలు చేపడుతోంది. అయితే ఈ టమాటా పంటను ప్రభుత్వం అధిక సంఖ్యలో సేకరించి సబ్సిడీ మీద వినియోగదారులకు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ధరల తగ్గింపు చర్యల్లో భాగంగా అధికంగా టమాటాలను పండించిన రాష్ట్రాల నుంచి పంటను సేకరించనున్నారు. దీనికోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు చేపట్టింది. టమాటా పంటను కొనుగోలు చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెట్ ఫెడరేషన్ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోని రైతులు టమాటా పంటను పండిస్తారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అన్నదాతలు ఎక్కువగా టమాటా పంటను వేస్తారు. దేశంలో వినియోగించే టమాటా పంటలో దాదాపు 58 శాతం టమాటాలు ఈ మూడు రాష్ట్రాల నుంచి వస్తాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి టమాటా పంటను భారీగా సేకరించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో టమాటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో టమాటా ధర మరింత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం అక్కడ భారీగా వర్షాలు, వరదలు వస్తుండటంతో అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో టమాటాలను తక్కువ ధరకు విక్రయించనున్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో భారీగా ధర పలుకుతున్నందున అక్కడి వినియోగదారులకు తక్కువ ధరకు టమాటాను అందించాలని నిర్ణయించారు. ఇప్పుడు మహారాష్ట్ర నుంచి టమాటా పంట గుజరాత్, మధ్యప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో ఉన్న మార్కెట్లకు సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్రలోని సతారా, నారాయణంగావ్, నాసిక్ ప్రాంతాల నుంచి జులై నెల చివరి వరకు టమాటా పంటను ఇతర రాష్ట్రాలకు తరలిస్తామని కేంద్ర వినియోగదారుల వ్యవహార శాఖ తెలిపింది. దీంతోపాటు ఢిల్లీ ఎన్‌సిఆర్ పరిధి, హిమాచల్ ప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలకు టమాటాలను కర్ణాటక నుంచి పంపించనున్నారు.

## వారం - వర్జ్యం

**13-7-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
ఏకాదశి రా.07-57; కృత్తిక రా.11-01
వర్జ్యం ఉ. 10-57 ల 12-33
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**వృషభం:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. గొప్పవారిని దర్శించుకుంటారు.

**సింహం:** పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. సంయమనం పాటించండి.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మిత్రుల మధ్య మనస్పర్థలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** స్వల్ప ధన లాభం. శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## బిఆర్ఎస్ ఇకరాదు

>> అవి అమలుచేస్తామని రాక్రే తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24గంటలు ఉచితంగా కరెంటు ఇస్తామని అన్నారు. బైబై కెసిఆర్ హ్యాష్ ట్యాగ్‌ను జత చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉచిత విద్యుత్ విషయంలో పిపిఏ ఒప్పందంలో వేలకోట్ల అవినీతి జరిగిందని మా పిసిసి అంటే దానిని వక్రీకరిస్తున్నారని రేవంతర్‌రెడ్డి వ్యాఖలకు తాత్పర్యం వివరించారు.
ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు పరిగి సబ్‌స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. 24గంటల పేరుతో తెలంగాణ ప్రజలపై పెనుభారం మోపుతూ డిస్కంలకు 50వేల కోట్ల నష్టంలోకి నెట్టివేశారని అక్కడ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. శ్రీధర్‌బాబు ఉచిత విద్యుత్ విషయంలో రైతులు ఏలాంటి అనుమానాలు పెంచుకోవద్దని కోరారు.

## జలసమాధి

>> కూడా భారీగా వర్షపాతం నమోదవుతోంది. మరోవైపు యమునా నది ఉగ్రరూపం దాల్చింది. ప్రమాదకర స్థాయి అయిన 205.33 మీటర్లను దాటి 207.18 మీటర్లకు చేరింది. గత పదేళ్లలో ఇదే అత్యధికం. చాలా వరకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నీటి మట్టం 207.49 మీటర్లకు చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ స్థాయి నీటి మట్టం 1978లో నమోదైంది. హర్యానా రాష్ట్రం భారీ స్థాయిలో నీటిని దిగువకు వదులుతుండడంతో పాత యమున వంతెనపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ఢిల్లీలో వర్షాల కారణంగా ఇప్పటి వరకు ఐదురుగు ప్రాణాలు కోల్పోయారు.
ఉత్తరాఖండ్‌లో నాలుగు జిల్లాలకు బుధవారం రెడ్ అలర్ట్ జారీచేసింది.
వీటిల్లో నైనిటాల్, చంపావత్, ఉదమ్‌సింగ్‌నగర్, పౌరీగఢ్‌వాల్ జిల్లాలకు ఇది వర్తిస్తుంది. హరిద్వార్, డేహ్రాడూన్, తెహరీ గఢ్‌వాల్, రుద్రప్రయాగ్ జిల్లాల్లో ఆరెంట్ అలర్ట్‌లు జారీచేశారు. మరోవైపు పంజాబ్‌లో ఘగ్గర్ నదిపై ఉన్న మూనక్ వద్ద ఓ ఆనకట్ట మూడు చోట్ల దెబ్బతింది. దీంతో పలు గ్రామాలు నీటమునిగాయి.
మరమ్మతులు నిర్వహించక పోవడంతోనే ఈ ఆనకట్ట దెబ్బతిన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. పుల్లాడు, మక్రౌద్, చందు వద్ద ఆనకట్టకు గండ్లుపడ్డాయి. ఘగ్గర్ నదిలో ప్రమాదకర స్థాయి కంటే రెండు అడుగులు ఎత్తులో నీరు ప్రవహిస్తోంది.

## ఘనంగా 'స్త్రీ' సదస్సు వేడుకలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** జంట నగరాల్లో పౌరుల భద్రత కోసం ఏర్పాటైన హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించి స్త్రీ పేరిట ఏర్పాటైన విభాగం 2023 సమ్మిట్ బుధవారం ఘనంగా జరిగింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో హోంమంత్రి మహమూద్ అలీ ఈ వేడుకలను లాంఛనంగా




బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో 'స్త్రీ' సమ్మిట్ వేడుకలను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ. చిత్రంలో కొత్వాల్ ఆనంద్ తదితరులున్నారు.

ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖ చేపడుతున్న అనేక కార్యక్రమాలు పౌరుల భద్రతకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతకు షీ బృందాలతోపాటు మరికొన్ని విభాగాలు చేస్తున్న కృషి మరువలేనిదని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కొత్తగా ఏర్పాటైన స్త్రీ విభాగం మహిళలు, చిన్నారుల రక్షణకు పనిచేయనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు అదనపు సిపి ఏ.ఆర్ శ్రీనివాస్ (సిట్అండ్‌క్రైం), ఎఐజి ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి సహా హెచ్‌సిఎస్‌సి సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# కేబినెట్ సమావేశానికి రాలేను

## బిజెపి అగ్రనాయకత్వానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాచారం

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, కరోనా లాంటి మహమ్మారిని ప్రభలకుండా ఉండాలని మహంకాళి అమ్మవారిని వేడుకున్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం అంబర్‌పేటలోని మహంకాళి అమ్మ వారిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కేంద్రమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రజలందరికి బోనాలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబర్‌పేటలోని ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణం పనుల జాప్యంపై స్పందిస్తూ భూసేకరణ సమస్యలు న్నాయని, తక్షణమే సరిచేయాలని సూచించారు. అదే విధంగా ఇదే ప్రాంతంలో ఉన్న ముస్లిం శ్మశాన వాటిక ద్వారా ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, ముందు అంగీకరించినా, ఇక్కడ అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి ముస్లింలను ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మిస్తున్నదే శ్మశానికి అడ్డంకిగా ఉండకూడదని, దీనిని ముస్లింలు అర్థం చేసుకో వాలని కోరారు. మరోవైపు బుధవారం రాత్రి కిషన్‌రెడ్డి అమెరికా బయలుదేరి వెళ్లారు. అక్కడ ప్రవాస టూరి జంపై ఏర్పాటు చేసే సదస్సులో ఆయన పాల్గొ నున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




స్టేషన్‌లో యాత్రకు బయలుదేరుతున్న ప్రయాణికులు

### పుణ్యక్షేత్రం యాత్రికుల సౌకర్యార్థం

## భారత్‌గౌరవ్ రైలు సికిందరాబాద్ నుంచి ప్రారంభం

**హైదరాబాద్ (మెట్టుగూడ), జులై 12, ప్రభాతవార్త :** దక్షిణ మధ్యరైల్వే ద్వారా నడుపబడుతున్న భారత్ గౌరవ్ రైలు వినియోగదారుల నుంచి భారీ స్పందన వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి రైలు ప్రయాణికులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తూ టూరిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌గా ఆరంభమైన ఈ రైలు ఇప్పటి వరకు 7ట్రిప్పులు పూర్తి చేసింది. బుధవారం ఎనిమిదోవ ట్రైన్‌ను సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ప్రారంభిం చారు. సీనియర్ సిటీజన్ ప్రయాణికురాలు చేతుల మీదుగా 8వ భారత గౌరవ్ పుణ్యక్షేత్ర యాత్ర రైలును జెండా ఊపి ప్రారంభింపజేశారు. ఈ రైలు దేశంలోని తూర్పు,ఉత్తర భాగంలోని ముఖ్యమైన యాత్ర మరియు చారిత్రక ప్రదేశాలను కవర్ చేస్తూ తెలంగాణ, ఏపిలోని 8 ముఖ్యమైన స్టేషన్లలో ఎక్కి,దిగే సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ టూరిస్ట్ సర్క్యూట్ రైలు సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మంతో పాటు ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి సామర్లకోట్,పెందుర్తి,విజయనగరంలో కూడ ఎక్కి,దిగే సౌకర్యాన్ని అందిస్తుంది.ఆ రైలు 9 రోజుల వ్యవదిలో ఉత్తర భారతదేశంలోని పూరి,కోణార్క్,గయ, వారణాసి, అయోధ్య,ప్రయాగ్‌రాజ్,వంటి దివ్య,తీర్థ స్థలాలను కవర్ చేస్తుంది.సికింద్రాబాద్ స్టేషన్ నుంచి మాత్రమే కాకుండా మార్గ మధ్యలోని స్టేషన్ల నుంచి ప్రయాణికులు ఈ రైలు ఎక్కేంకేందుకు ముందుకు వస్తుంది.ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ గౌరవ్ టూరిస్టు రైలుకు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుండటం సంతోషాన్ని కల్గిస్తుందన్నారు.

# నిరాశాజనకంగా ఖరీఫ్ మద్దతు ధరలు

### వ్యవసాయ వర్గాల అంచనా

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** సాగు మద్దతు ధరలు రైతులకు నిరాశాజనకంగా ఉండే పరిస్థితి ఏర్పడనుంది. ప్రధానంగా పత్తి, మిర్చి ధరలు రైతులకు ఎంత వరకూ కలిసొస్తాయనేది సందేహాస్పదమే అవుతోంది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కన్నా మార్కెట్‌లో ధరలు కాస్త తక్కువగానే ఉండే పరిస్థితి కనినిస్తోందని వ్యవసాయ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇతర వ్యవసాయ పంటల ధరలకు, 2023-24 వ్యవసాయ సీజనుకు గాను కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలకు మధ్య వ్యత్యాసం స్వల్పంగానే ఉండనుంది. చాలా పంటలు మద్దతు ధరకు కాస్త అటూ ఇటూగా ధరలు ఉండనున్నాయి. అయితే గత ఏడాది రైతులకు లభించిన ధరల కన్నా ఈ సారి పత్తి, మిర్చి అంచనాల్లో వ్యత్యాసం కనిపిస్తోందని అంటున్నాయి. గత రెండేళ్లుగా పత్తి క్వింటాలుధర 10 నుండి 15 వేల రూపాయల మధ్య ఉండగా, ఇప్పటికీ 6 వేల రూపాయలకు తగ్గ లేదు. ఈ ఏడాది పత్తికి 6,620 నుండి 7,020 రూపాయలుగా కేంద్రం మద్దతు ధరలను నిర్ణయించింది. కానీ మార్కెట్ ఇంటిలిజెన్స్ అంచనా ప్రకారం పంట కోత సమయంలో 5,800 రూపాయ లనుండి 6,750 రూపాయలు మాత్రమే ధర ఉండనుంది.

అలాగే గత పంట కాలంలో మిర్చి సాధారణ రకాలు 12 నుండి 15 వేల రూపాయలు మధ్య, ప్రత్యేక రకాలు 20 నుండి 35 వేల రూపాయల మధ్య ధర పలికాయి. కానీ ఈ ఏడాది పంట కాలంలో మిర్చి సాధారణ రకాలు 1,215 రూపాయల మధ్య, ప్రత్యేక రకాలు 2,035 రూపాయల మధ్య ధరలు పలికాయి. కానీ ఈ ఏడాది మిర్చి కోతల సమయంలో సాధారణ రకాలు 16,500 రూపాయల నుండి 19,550 రూపాయలు, ప్రత్యేక రకాలు 18 వేల రూపాయల నుండి, 22 వేల రూపాయల మధ్య ఉంటాయని అంచనా వేస్తున్నారు.

## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

### 13 జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య జిల్లాలకు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ రుతుపవనాలతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలియచేసింది. హైదరాబాద్ నగరంలో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయని పేర్కొంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

### మరో ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌పి) పేపర్ లీక్ స్కాంలో నిందితుల అరెస్టుల పర్వం కొనసాగు తూనే వుంది. ఈ కేసుకు సంబంధించి బుధవారం నాడు మరో ఇద్దరిని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 79కు చేరింది. ఇదే కేసులో సోమవారం నాడు ఎనిమిది మందిని, మంగళవారం నాడు ముగ్గురిని అరెస్టు చేయడం తెలిసిందే. తాజాగా మరో ఇద్దరిని కటకటా ల్లో నెట్టారు. వీరంతా ఏఈఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి ద్వారా పరీక్ష రాసిన విద్యార్థులు కావడం, ఆ పరీక్షలో మంచి మార్కులు సాధించిన వారు కావడం గమనార్హం. పెద్దపల్లికి చెందిన విద్యుత్ విభాగం ఏఈ పూల రమేష్ వీరందరికి చైన్ లింకింగ్ సిస్టం ద్వారా ప్రశ్నా పత్రాన్ని చేరవేశాడు. అరెస్టయిన ఇద్దరు నిందితును చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.




## తిరుమలలో 10 లడ్డు కౌంటర్ల నిర్వహణలో ఎల్ఐసి

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తిరుమలలో పలు లడ్డు కౌంటర్ల నిర్వహణ వ్యయాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, వివిధ ఆర్థిక సంస్థలు భరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలలోని 10 లడ్డు కౌంటర్ల నిర్వహణ వ్యయాన్ని భరించేందుకు ఎల్ఐసీ ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో కౌంటర్ల నిర్వహణకు అవసరమైన సొమ్మును సమకూర్చాలని ఎల్ఐసీ రీజినల్ మేనేజర్ దీపశివదాసన్ నిర్ణయించారు. దీన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ అందరికీ ఉచితంగా భోజనం, ఉచిత సామాను భద్రపరచడం, కౌంటర్లు నిర్వహణ వ్యయాన్ని వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయని, అదేవిధంగా ఎల్ఐసీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అందరి సమిష్టి భాగస్వామ్యం ఉంటే భక్తులకు మరినిన సౌకర్యాలు కల్పించవచ్చున్నారు. కౌంట్ల నిర్వహణ వ్యయాన్ని భరించేందుకు ముందుకు రావడం పట్ల తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఎల్ఐసీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీకి చెందిన గిరిధర్, రవికుమార్, మంజునాధ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మహోగ్ర యమున

**న్యూఢిల్లీ, జులై 12:** భారీ వర్షాలు ఉత్తరాదిన జల ప్రళయం సృష్టిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది మహోగ్రరూపం దాల్చింది. 45 ఏళ్ల క్రితం నాటి రికార్డును దాటి చరిత్రలో తొలిసారి నది నీటిమట్టం ఆల్‌టైం గరిష్టానికి చేరింది. దీంతో అనేక కాలనీల్లో వరద నీరు చేరింది. హర్యానా నుంచి నీటిన విడుదల చేయడంతో ఢిల్లీలో యమునా నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఈ స్థాయిలో నది నీటిమట్టం పెరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. యమునా నది ప్రమాద ఘంటికలు మోగిస్తుండటంతో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్రం జోక్యం కోరారు. యమునా నది నీటి మట్టం స్థాయిలు పెరగకుండా చూడాలని ట్విటర్‌లో విజ్ఞప్తి చేశారు. కేంద్ర జల సంఘం అంచనావేస్తున్నట్లు 207.72 మీటర్లకు నీటి మట్టం స్థాయి పెరిగితే ఢిల్లీకి మంచిదికాదన్నార. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని పరిమిత స్థాయిలో విడుదల చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు కేజ్రీవాల్ లేఖ రాశారు.



. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని యమునా నీటి స్థాయిలు పెరగకుండా జోక్యం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే తీర ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. వరద పరిస్థితునల నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. వరద ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు వరదలు సంభవించే ప్రాంతాల్లో ఢిల్లీ పోలీసులు ముందు జాగ్రత్తగా 144 సెక్షన్ విధించారు. యమునా నది కరకట్టలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం సరైన చర్యలను తీసుకుంటోందని ఢిల్లీ రెవెన్యూ మంత్రి అతిషి తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను ఖాళీ చేయించామని వెల్లడించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని ఢిల్ల విపత్తు నిర్వమణ శాఖ కూడా ఆదేశాలు జారీ చేసింది.

## ఒక్కో జిల్లాకు 10 విద్యుత్ చార్జింగ్ స్టేషన్లు

**హైదరాబాద్, జులై 12, ప్రభాత వార్త:** రాష్ట్రంలో విద్యుత్ వాహ నాలు పెరగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లను ఏర్పాట్లు చేసేందుకు తెలంగాణ పునరుద్ధరణ, ఇంధన వనరుల సంస్థ చర్యలు చేపట్టింది. ఒక్కో జిల్లాకు 10 విద్యుత్ చార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా కసరత్తు జరుగుతోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారుల్లో ప్రతీ 25 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసే ఆలోచన చేస్తోంది. హైదరాబాద్ పరిధిలో ప్రస్తుం 40 చార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండగా, మరో 180 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లు దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే జులై 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్‌లోని 02, 03వ ప్లాట్‌ఫామ్‌లలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన అభివృద్ధిపనులకారణంగా వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి పట్టణానికి రాకపోకలు సాగించే అనేక రైళ్లను రైల్వేశాఖ ఇప్పటికే రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. కాగా మరికొన్ని రైళ్లను మెల్పక్క మీదుగా దారి మళ్లించిన నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరువనంతపురం నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12643 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, ఈ నెల 14, 21, 28, ఆగస్టు 04, 11 తేదీల్లో హాజరత్ నిజాము ద్దీన్ నుంచి తిరువనంత పురం వెళ్లే నెంబర్ 12644 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్‌లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో ఎర్నాకులం నుంచి హాజరత్ నిజా ముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12645 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో హాజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 12646 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హాటియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 1, 8ల్లో బెంగళూరు నుంచి హాటియకు బయల్దరే నెంబర్ 186 38 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయ ల్దేరే నెంబర్ 07191, ఈ నెల 12, 19, 26, ఆగస్టు 02, 09 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే ం నెంబర్ 07192 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను మెల్పక్కంల మీదుగా మళ్లించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.09/2023-24
తేదీ: 11.07. 2023.
ఖమ్మం (R&B) డివిజన్ పరిధి క్రింద 1 సంఖ్య పని కొరకు టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు టెండర్ షెడ్యూల్‌ను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 19.07.2023 మ.3.00గం. వరకు.
ఫోన్ నం. 9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, ఖమ్మం.
DIPR.No. 991-DP/CL/Advt/1/2023-24
తేదీ: 12.07.2023

## వృత్తిదారులకు 15న రూ.లక్ష సాయం

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వృత్తిదార్లకు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఈ నెల 15 నుండి ప్రారంభించేందుకు తెలంగాణ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకం నిరంతరంగా కొనసాగిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రతీ నెలా ఎంపిక ప్రక్రియను చేపట్టి అదే నెల 15వ తేదీ నుండి లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపింది. కాగా ఈ పథకానికి రాష్ట్రం మొత్తం మీద 5.5 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. వీరందరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలంటే 5.5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అయితే ప్రభుత్వం ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో 400 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసింది. ఈ నిధులతే ఈ ఆర్థిఖ సంవత్సరంలో కేవలం 40 వేల మందికి మాత్రమే ప్రయోజనం అందనుంది.

## తెలంగాణలో ఐఎఫ్‌ఎస్ అధికారుల బదలీ.. పలువురికి ప్రమోషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** తెలంగాణలో ఐఎఫ్ఎస్ అధికారులకు పదోన్నతులు,బదిలీలు జరిగాయ. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్,చీఫ్ లైఫ్ వార్డెన్‌గా లోకేశ్ జైశ్వాల్,హారితహారం పీసీసీఎఫ్‌గా సువర్ణ,అటవీ ఉత్పత్తుల చీఫ్ కన్జర్వేటర్‌గా రామలింగం, జూపార్కు డైరెక్టర్‌గా వీఎస్ఎన్‌వీ ప్రసాద్ నియామకం అయ్యారు. భద్రాద్రి డీఎఫ్‌వో లక్ష్మణ్ రంజిత్ నాయక్ అటవీ అభివృద్ధి సంస్థకు బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం డీఎఫ్‌వోగా కిష్టగౌడ్ నియామకం అయ్యారు.

## ఆర్టీసిలో మరిన్ని సర్వీసులకు డైనమిక్ ధరల విధానం

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** దూరప్రాంతాలకు నడిచే బస్సుల్లో డైనమిక్ ప్రైసింగ్ విధానాన్ని అమలు చేసే దిశగా ఆర్టీసీ ఆలోచన చేస్తోంది. ఇప్పటికే ఈ విధానాన్ని బెంగుళూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు నడిచే కొన్ని బస్సుల్లో అమలవుతోంది. తాజాగా ఈ విధానాన్ని తిరుపతికి కూడా విస్తరిం చేందేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. ఇందువల్ల ప్రయాణీకులపై మరింత భారం పడే అవకాశాలు కన్పిస్తు న్నాయి. ముఖ్యంగా ఈ డైనమిక్ ప్రైసింగ్ విధానం అమలులోకి వచ్చినట్లయితే ప్రయాణీకులపై దాదాపు 23 నుండి 24 శాతం వరకూ టికెట్ రేట్లు పెరిగే వీలుంటుందని తెలుస్తోంది. ప్రధానంగా డిమాండ్ ఉన్న దూర ప్రాంత రూట్లలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సంస్థ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ డైనమిక్ ప్రైసింగ్ విధానం వల్ల టికెట్ బుక్ అయిన తదుపరి బస్సుల్లో సీట్ల ధరలు పెరిగే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఈ విధానంలో స్లీపర్ బస్సుల్లో లోయర్ బెర్త్‌లకు ఎక్కువ టికెట్ చార్జీలను వసూలు చేయన్నారు. అలాగే స్లీపర్ కాని దూర ప్రాంత బస్సుల్లో మొదటి, చివరి సీట్లు మినహా మిగిలిన సీట్లకు సంబంధించిన టికెట్ ధరలను ఎక్కువగా వసూలు చేయనున్నట్లు సమాచారం.




## యాదగిరిగుట్ట ఆలయానికి ఎస్‌బిఐ వాహనాలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయానికి మూడు బ్యాటరీ వాహనాలను సమకూర్చింది. వీటిని ఆలయ ఇఒ ఎన్ గీతకు బుధవారం ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ వాహనాలకు సంబంధించిన తాళాలను అందచేశారు.

## సిఎం అభ్యర్థులు చాలామందే ఉన్నారు..

### బిఆర్ఎస్‌లా కాదు, కాంగ్రెస్‌లో ఎవరైనా సిఎం కావొచ్చు: ఠాకరే

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మ్యుమంత్రి ఎవరు అవుతారనే చర్చ జోరుగాసాగుతోంది.అమెరికా పర్యాటలో ఉన్న టిసిసిసి చీఫ్ రేవంత్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ అవసరమైతే సీతక్క కూడా ముఖ్యమంత్రి కావొచ్చునని వ్యాఖ్యానించారు. దీనిపై ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చ జరుగుతోంది. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే కూడా ఈ అంశంపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని వ్యాఖ్యానించారు. తమపార్టీలో ఒక్కరు కాదు చాలామంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, దామోదర రాజనర్సింహా, మల్లు భట్టివిక్రమార్క, ఇలా చాలా మంది నేతలు ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలా తమ పార్టీకాదని, ఆపార్టీలో కుటుంబంలోవారే ముఖ్యమంత్రి అవుతారని విమర్శించారు, ఇంతమంది అభ్యర్థులు ఉన్నప్పటికి అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు.

### అక్రమంగా నిల్వ ఉన్న 2.35 కిలోల

# ఎండుగంజాయి పట్టివేత



నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న ఎండుగంజాయిని, నిందితుడిని మీడియాకు చూపిస్తున్న టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ అధికారులు

**నర్సాపూర్, జులై 12.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోజిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధ్వర్యంలో 2 కిలోల 35 గ్రాముల ఎండు గంజాయిని బుదవారం పటుట్కుఓవడం జరిగింది. ఈసందర్భంగా డిస్ట్రిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎం ఏ రజాక్ విలేకరులతో మాట్లాడుతూ విశ్వసనీయ సమాచరం మేరకు నర్సాపూర్‌లోని విఘ్నేశ్వర కాలనీకి చెందిన మహ్మద్ సమీరొద్దీన్ అనే వ్యక్తి తనిఖీలు నిర్వహించగా ఈ ఇంటిలో అక్రమంగా 2 కిలోల 35 గ్రాముల ఎండు గంజాయిని నిల్వ ఉంచినట్లు గుర్తించారు.నిందితుడి నుండి వివరాలు సేకరించగా ధూల్‌పేట నుండి కిలోకు 14 వేలు వెచ్చించి గంజాయిని తీసుకువచ్చి 15 గ్రాముల చొప్పున ఒక్కో ప్యాకెట్ ను తయారు చేసి ఒక్కొక్క ప్యాకెట్‌ను 700 రూపాయిలకు అమ్ముతున్నట్లు తెలిపారన్నారు. నిందితుడి సెల్‌ఫోన్ ఆదారంగా గంజాయి కొనుగోలు చేసిన వారి వివరాలు సేకరించామని వారిని కూడ అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. నిందితుడు మహ్మద్ సమీరొద్దీన్ నుండి 2.35 కిలోల ఎండుగంజాయి లభించినందున టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అట్టి గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. నిందితుడి పై ఎన్‌డిపిఎస్ చట్టప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరిలించినట్లు నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ పద్మ తెలిపారు. ఈ తనిఖీలో టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సిఐ నరెందర్, సిబ్బంది చంద్రయ్య, ఎల్లయ్య. హరీష్, నవీన్, నరేశ్ , యశోద లు పాల్గొన్నారు.

RELIANCE Asset Reconstruction
రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
11వ అంతస్తు, R-టెక్ పార్క్, నిర్లాన్ కాంపౌండ్, హబ్ మాల్ ప్రక్కన, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదుట, గోరేగావ్ (E), ముంబాయి-400063
డిమాండు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు చట్టం క్రింద రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఆయా నోటీసు తేదీల నుండి 60 రోజులలోగా ఆయా డిమాండు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ లిస్టెడ్ (ఆబ్లిగేటర్స్ ఒకరు లేదా కలిపి రిఫరు చేయబడును)/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, రుణగ్రహీతలు/సహారుణగ్రహీతలు/ హామీదారులకు పిలుపునిస్తూ దిగువ పేర్కొన్న తేదీలలో ఇప్పటికే వివరమైన డిమాండు నోటీసును జారీ చేసినారు. రిజిస్టర్డ్ పోస్ట్ A.D ద్వారా సదరు నోటీసుల కాపీలు సర్వ్ చేయబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉండును మరియు సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, సాధారణ పనివేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి ఆయా కాపీలను అవసరమైనచో సేకరించు కొనవచ్చును.
పై విషయమై మరొకసారి సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా నిర్వహించబడిన ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ మరియు రుణ అగ్రిమెంటుతో చదువబడే రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు కాలం(డి)లో దిగువ పేర్కొన్న ఆయా తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు ఆయా వారి పేర్ల ఎదురుగా దిగువ సూచించిన మొత్తం, ఆయా నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా RARC కి చెల్లించవలెను. రుణ చెల్లింపు బకాయి కొరకు సెక్యూరిటీగా, సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా RARC కి దిగువ సెక్యూర్డ్ ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| రుణఅకౌంట్ నంబరు | రుణగ్రహీత/హామీదారుల పేరు | రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేది |
|---|---|---|---|
| 108137000003 &108138000001 | 1. కె.మధుసూదన రెడ్డి, 2. కె.రమాదేవి 3. రవీంద్రభారతి ఎడ్యుకేషనల్ సొసైటీ | బకాయి మొత్తం : రూ.9,98,564, 30.05.2023 నాటికి | 13(2) నోటీసు తేదీ 30.05.2023 NPA యొక్క తేది : 31.03.2023 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టిన ఆస్తుల వివరణ
తెలంగాణ, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, నందిపాడు గ్రామం యొక్క సర్వే నం. 232లోని 169 చ.గజాల విస్తీర్ణ భూమి మొత్తం అంతా. సరిహద్దులు: ఉత్తరం: కె.రామకృష్ణ మరియు బి.రమేష్‌ప్యాలస్. దక్షిణం: రైల్వే సరిహద్దు. తూర్పు: 12 అడుగుల వెడల్పు ప్లాట్ రోడ్. పడమర: బి.శారద మరియు మాలోతు లక్ష్మీ ప్యాలస్.

* రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన్న తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా RARC కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై RARC ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.
RARC యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తులను బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.
ప్రదేశం : నల్గొండ, తెలంగాణ
తేదీ :13.07.2023
సం/- అధీకృత అధికారి
రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

వార్త


నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

- సత్యసాయి బాబా

# ఒత్తిళ్లలో విద్యార్థిలోకం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోతున్నారు. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలోని విద్యకు నిధులేమి తక్కువ ఖర్చుపెట్టడం లేదు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమైన మార్గంలో పెట్టాలనే ఆలోచన అప్పుడప్పుడు పాలకులు ఆలోచిస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో, కళాశాలల్లో చివరకు యూనివర్సిటీల్లో కూడా ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లోసుగులను సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువురాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపే మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వపాఠశాలలకు పంపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటన చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా 'అమ్మా'అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు తదితర ఆకర్షణచూపి మధ్య తరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్యకూడా అందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది ఇంటర్ విద్య. ఈస్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండున్నర దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దానిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేలకుపైగా పరీక్షాకేంద్రాలు ఉండగా, ఎంసెట్ కేవలం మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీగా పర్యవేక్షణ పేరుతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులను కూడా కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. వెయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. ఇలా ఎంసెట్ విధానంలో ఎన్ని మార్పులు చేశారో లెక్కకు అందదు. ఒక దశలో ఎంసెట్‌ను ఎత్తివేయాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. అనేక తర్జనభర్జనల అనంతరం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించి ముఖ్యమైన విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి విస్తృతంగా అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మరెన్నో సూచనలు చేసింది. కానీ అవి అమలుకు నోచుకోలేదు. మరొకపక్క పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. ఆ బలహీనతను సొమ్ము చేసుకోవడంలో కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగా విద్యార్థులపై ఒత్తిడి పెరిగిపోతున్నది. అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటుఒత్తిడి భరించలేక అర్థాంతరంగా ప్రాణాలు వదులుతున్న విద్యార్థులెందరో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేము.



గోల్డ్‌స్మిత్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు



### రెగ్యులర్ టీచర్లను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో భారీఎత్తున విద్యా సంస్కరణలు చేపడుతున్నప్పటికీ ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. అంతేగాక ప్రాథమిక స్థాయిలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో పలు సింగిల్, డబుల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో కేవలం ఒకరు లేదాఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. టీచర్లలో ఒకరులేదా ఇద్దరుసెలవు పెడితే ఆ ప్రభావం విద్యార్థులచదువుపై తీవ్రంగాపడుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యాసంస్కరణలకు తోడు మధ్యాహ్నభోజనం, ఇతర కార్యక్ర మాలకారణంగా టీచర్లు ఒత్తిడికి గురవుతున్నారు. మామూలు స్కూలులో అయితే ఒక టీచర్‌సెలవుపెట్టినా మరో టీచర్‌తో నడిస్తారు. కానీసింగిల్, డబుల్ టీచర్‌స్కూళ్లలో మాత్రంఇబ్బందులు తప్పడంలేదు. కావునపూర్తిగారెగ్యులర్ టీచర్లను నియమించాలి. లేకపోతే సియార్పిలను ఎంటిఎస్ టీచర్లుగా పూర్తిగా ఒకేస్కూలులో పూర్తికాలంపనిచేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు!రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్రపాలకులు ఈవిషయంలో రాజీ పడకూడదు. పాలకులతప్పుడు నిర్ణయాలకు, గుత్తేదారుల వైఫల్యాలకు ప్రజలపై భారం పడకూడదు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న జాప్యానికి నిర్మాణ వ్యయం పెరగడమే కాకుండా ప్రాజెక్టు ఫలితాలు పొందడంలోనూ పరోక్షంగా ఎంతో నష్టం జరుగుతున్నది. పాలకుల అనుభవరాహిత్యం, బాధ్యతారాహిత్యం వెరసి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగిక దాడులు, కిడ్నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకుచెందిన మహిళలు ఎన్నోఅవమానాలకు గురవుతున్నారు. మరోవైపు పోలీసుసిబ్బందిలేక నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.స్వామి, నల్గొండజిల్లా

### అనాలోచిత విమర్శలు

రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనాలోచిత విమర్శలు బాధాకరం. నిరుద్యోగం విలయ తాండవం చేస్తున్న ఈ రోజుల్లో యువత చాలీచాలని జీతాలతో గంపెడు చాకిరీ చేస్తున్నారు. వీరి పట్ల సానుభూతి చూపించాల్సిందిపోయి, వారు గ్రామంలో ఉన్న అవివాహిత యువత వివరాలను సంఘ విద్రోహశక్తులకు అందచేస్తున్నారని కొన్ని సందర్భాల్లో వారికిడ్నాపింగ్‌కు కూడా సహకరిస్తున్నారని అనాధారిత విమర్శలు చేయడం సహించరానివిషయం. అధికారపార్టీ విధానాలపై ఎన్ని విమర్శలు చేసినాపర్వాలేదు. కాని ఉద్యోగస్తులపై ఈ విధమైన ఆరోపణలు చేయడం బాధాకరం. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు చిహ్నం. నిజానికి అత్తెసరు జీతాలతో రోజుకు పన్నెండు గంటలపాటు అవిశ్రాంతంగా గడపగడపకు వెళ్లి సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్ల సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వెకిలి వ్యాఖ్యలు సబబుకాదు!

కరవుచంద్రబాబు కవలపిల్లలు అని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి వ్యాఖ్యానించడం వారి అజ్ఞానాన్ని, అహంకారాన్ని తెలియచేస్తున్నది. వాస్తవానికి గత నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి, అకాలవర్షాలు, వరదలతో రైతాంగం ఎంతో నష్టపోయారు. అయినా వారికి అందిన సహాయం అరకొర మాత్రమే. ఈ సంవత్సరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ఎవరిని నిందిస్తారు?కొంతమంది సోషల్ మీడియాలో ఇలాంటితుంటరి వ్యాఖ్యలుచేయడం చూస్తున్నాం. మంత్రులు కూడా చేష్టలుడిగి, బాధ్యతలు మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకునే ఆలోచనలు మాని నోటిదూల వ్యాఖ్యలు చేస్తే తగినమూల్యం చెల్లించుకోవాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలుజిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదును చూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది. ఇప్పుడు అన్నదాతలకు నకిలీపత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్లద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూ ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉమ్మడి పౌరసత్వం ఎవరికోసం?

ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం, అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలను పెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు.

నాదెండ్ల శ్రీనివాస్

యూనిఫామ్ సివిల్ కోడ్ ఆర్టికల్ 44 ప్రకారం ఒకే దేశం, ఒకే చట్టం, ఉమ్మడి పౌరస్మృతి అంటే ఇంతేనా? వినడానికి ఇంత సింపుల్‌గా ఉన్నా అమలు అంత ఈజీ కాదా? యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి?తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్రంలోని బిజెపి సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది? ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఖచ్చితంగా అమలు చేసే తీరుతుందా? ఇంతటి వ్యతిరేకత మధ్య అది సాధ్యమయ్యే పనేనా? యూనిఫామ్ సివిల్ కోడ్ అంటే ఏమిటి? ముందు దీని గురించి తెలిస్తేనే ఇది ఎందుకింత సున్నితమైన అంశంగా మారిందో అర్థమవుతుంది. కొన్ని వర్గాల వారు ఎందుకు దీనిని వ్యతిరేకిస్తున్నారో బిజెపి సర్కార్ ఎందుకు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుందో తెలుస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలాలేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలాఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ బేధాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకేచట్టం వర్తింపచేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటివరకు దేశంలో ప్రజా చట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ, చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువుల, మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరియా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలున్నాయి. షరియా చట్టాలు అనాగరికంగా ఉన్నాయనేదే వాళ్ల వాదన. ఇందుకు ఇస్లాం మతంలో భార్యలకు విడాకులిచ్చే ట్రిపుల్ తలాక్‌ని ఉదాహరణంగా చూపిస్తున్నారు. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. కానీ ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు విశ్లేషకులు. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఉమ్మడి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు ఆర్టికల్ 25వీలు కల్పిస్తుంది. కానీ యూనిఫామ్ సివిల్ కోడ్ వల్ల మతస్వేచ్ఛ విషయంలో ఎలాంటి మార్పులుండవు. అయితే భిన్నమతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం. హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేకభిన్నమైన నమ్మకాలు, విశ్వాసాలు ఉంటాయి. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించేవాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా




ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గాని మతంకాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్తులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. అయితే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు భావించే అవకాశం ఉంది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యమేంటనే నిరసనలు తలెత్తొచ్చు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా సంక్రమించే మత స్వేచ్ఛకు అడ్డంకిగా భావించొచ్చు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడం వల్ల కొందరు దీనిని వ్యతిరేకించొచ్చు. ఇప్పటివరకు ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుంది. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం, అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలనుపెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు. చాలా మంది ప్రజలు ఉమ్మడి పౌరస్మృతి అనగానే మతపరమైన అంశమని, అదీ మన ప్రత్యర్థి మతాన్ని నియంత్రించేదని అనుకుంటున్నారు. కానీ ఇది అన్నిమతాలకూ, అందరు ప్రజలకూ సంబంధించినది. అందుకనే చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. ఆనాడు అంబేద్కర్ హిందూకోడ్ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే హిందూ సాంస్కృతిక మహాసౌధం కూలిపోతుందని వ్యతిరేకించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ హిందూ సంఘీయుల వారసులు ఇప్పుడెలా ఉమ్మడి విధానాన్ని ముందుకు తెస్తున్నారు? హిందూ సంస్కృతిలో ఏ అంశాన్నీ వేలెత్తి చూపడానికి వీల్లేదని వాదించిన వారే నేడు ఈ వివాదాన్ని ఎత్తుకోవడం వెనుక వారి ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. పర్సనల్ 'లా'లు ఒక్క ముస్లింలకే లేవు అన్ని మతాలకూ ఉన్నాయి. అందరూ సమానంగా వ్యవహరించడానికి మన రాజ్యాంగం అందరికి అన్ని హక్కులనూ కల్పిస్తున్నది కూడా. ముస్లిం షరియత్, పెండిళ్ల, తలాక్‌లకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. కానీ ఆ రకమైన వైరుధ్యాన్ని ముందుకు తెచ్చి విద్వేషాలను నింపజూస్తున్నది. అందుకనే ఉమ్మడిస్మృతికి హిందూ రాష్ట్ర భావనకు సంబంధం ఉన్నదని, వేల సంవత్సరాలుగా భిన్న అభిప్రాయాలతో సంస్కృతులతో జీవిస్తున్నాం. మరో వెయ్యియేళ్లు జీవిస్తాం. వందల వేల సంవత్సరాలుగా దేశంలోని దళితులు, ఆదివాసీలు ఆర్థిక దోపిడీకి, లైంగిక దోపిడీకి గురవుతున్నందున వారికోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు వచ్చాయి. మరి ఈ ఉమ్మడి స్మృతితో అవన్నీ ఉంటాయా? లేదా ఆదివాసీల కు 1/70 చట్టం ఉంది. రక్షించబడుతుందా? రిజర్వేషన్లు ఉన్నాయి. వాటి సంగతేమిటి? మహిళల వివక్షపై దాడులపై ప్రత్యేక చట్టా లున్నాయి. రేపు కోడ్‌వస్తే! బీఫ్ ఆహార హక్కుగా ఉంటుందా లేదా! ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా హడావిడి చేస్తే ఎలా? యూసీసీ లేకుండానే లింగ సమానత్వం సాధించ వచ్చని చెబుతున్నారు. ఏవైనా వివక్షతలుంటే పరిశీలించి ఆ చట్టాలను సవరించాలి. అంతేకానీ వైవిధ్యాలను, విభిన్నతలను వైరుధ్యంగా చేసే ప్రయత్నాలు సరికాదు. ●

# రాజకీయాల్లో వెనుకబడిన తరగతులు!

బుర్ర రవితేజ గౌడ్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి రెండు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ ముఖ్యపాత్ర పోషించింది. తదనంతరం తెలంగాణలో రాజకీయాలు అమాంతం మారిపోయాయి. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎంలతోపాటు కాన్షీరం స్థాపించిన బిఎస్పీ పార్టీ తెలంగాణలో మళ్లీ జవసత్వాలు కూడదీసుకునేందుకు యత్నిస్తుంది. టిడిపి, జనసేన పార్టీల ప్రభావం కూడా తెలంగాణలో లేకపోలేదు. సైద్ధాంతిక సారూప్యత కలిగిన వివిధ సంఘాల బలగం బిజెపి పార్టీకి బలం జాతీయవాదం, హిందుత్వవాదంతో తెలంగాణ ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలి అనే బలమైన సంకల్పంతో వారి అధిష్టానం దృష్టి పెట్టినప్పటికీ నాయకుల లేమి పార్టీని వెంటాడుతోంది. దానికితోడు క్షేత్రస్థాయిలో సరైనసంఖ్యలో కార్యకర్తలు లేకపోవడం ప్రతికూల అంశం. ఇందుకు ప్రధానకారణం 2018 ముందు వరకు బిజెపి ఒంటరిగా పోటీ చేయకపోవడమే. కాంగ్రెస్ బలమైన సంప్రదాయ ఓటు బ్యాంకు, కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయి నాయకుల మధ్య సయోధ్యలేకపోవడంతోపాటు, కొత్తగా అవతరించిన వైఎస్ ఆర్టిపి ధర్మసమాజ్ పార్టీ, ప్రజాశాంతి పార్టీలతోపాటు బిఎస్పీకూడా తీవ్రనష్టం కలిగించే ప్రమాదంఉంది. ఇది కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండి కొడుతుందనడంలో సందేహం లేదు. ఇటీవల వైఎస్‌టిఆర్టిపి కాంగ్రెస్‌లో విలీనం అనే ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఈ కలయిక ఇరువురికి శ్రేయస్కారమే అని చెప్పవచ్చు. ఆర్‌ఎస్పీ రాకతో బిఎస్పీ జోరందుకున్నది అన్నమాట వాస్తవం. అత్యంత ధన ప్రభావంతో జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీ నాలుగువేల పైచిలుకు ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఇక పాత బస్తీలో ఎంత కుస్తీపడ్డా కూడా ఎంఐఎం స్థానాలు చెక్కుచెదరడం కష్టమే. దాదాపు ప్రతి పార్టీకి ఏదో ఒక బలమైన సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతూ కావాల్సినన్ని విరాళాలు ఇస్తూ ప్రతిగా తమ ప్రభుత్వ ఏర్పాటు జరిగినప్పుడు ప్రతిఫలాలు పొందుతారు. కానీ బలహీన సామాజిక వర్గం మద్దతుతో విశారదన్ మహారాజ్ స్థాపించిన ధర్మసమాజ్ పార్టీ ఒక సామాజిక విప్లవానికి ఊపిరి ఊదింది. బలహీన, బలమైన సామాజిక వర్గాల ఓటర్లు అధికశాతం ముందే తమ నిర్ణయం ముందే తీసుకుంటారు. కానీ దాదాపు 50శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు చెందిన బిసీల ఓట్లే ఏ పార్టీకి పగ్గాల అప్పచెప్పాలో నిర్ణయిస్తాయి. ఇందుకు కారణాలులేకపోలేదు. తెలంగాణలో 144కులాలను బిసీలుగా గుర్తించారు. బిసీల కేంద్రంగా ఏ పార్టీ నిలదొక్కుకోలేకపోవడం ఒక కారణమైతే, బిసి కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తలొక పార్టీకి వత్తాసు పలకడం మరో కారణం. చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేకపోవడం, వారి మధ్య ఐక్యత లేకపోవడంవల్ల రాజ్యాధికారంలో వాటా సంపాదించలేకపోయినప్పటికీ, నిర్ణయ అధికారం మాత్రం ఇప్పటికీ వీరి చేతుల్లోనే ఉంది. ఎన్టీఆర్ హయాంలో బిసిలు టిడిపికి వెన్నుముకగా నిలిచారు. ఆ హయాంలో బిసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల్లో సింహభాగం బిసిలకు దక్కేది. తెలంగాణ ఉద్యమంలో భాగంగా బిసిలు టిడిపి నుండి టిఆర్ఎస్ వైపు తిరిగారు. కానీ గత తొమ్మిదేళ్లలో బిసిలు పొందిన ప్రతిఫలం లేకపోగా స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు 33శాతం నుండి 23శాతం తగ్గించారు. అంటే బిసిలకు రాజకీయ అవకాశాలు తగ్గినట్లే అని చెప్పాలి. బిసిలకు సంక్షేమ పథకాలు కూడా అంతంత మాత్రంగానే ఉండడంతో ఈ వర్గంలో బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్‌పై వ్యతిరేకత ఏర్పడింది. అది గమనించిన ఆ పార్టీ ప్రధాన నాయకుడు ఎన్నికల ముందు బిసి బంధుపథకం తెరపైకి తెచ్చారు. అదేవిధంగా మొన్నటి వరకు బిజెపి కూడా బిసిలను ఆకర్షించే విధమైన హామీలు ఇవ్వడంతో పాటు సంస్థాగతంగా పార్టీ పదవులలో బిసిలకు పెద్దపీటవేశారు. కానీ మొన్న రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండిసంజయ్ తప్పించడాన్ని బిజెపి పార్టీ బిసిలను అవమానపరిచారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిసి డిక్లరేషన్, బిసిల జనగణ చేస్తామంటూ 50 శాతం సీట్లు బిసిలకు కేటాయిస్తామని ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కొన్ని పార్టీలవల్ల బలహీన సామాజికవర్గాల ప్రజల ఓట్లు చీలడం అనివార్యం. కాబట్టి 66శాతం ఓట్లు కలిగిన బిసి సామాజిక వర్గం కీలకపాత్ర పోషించనుందనడంలో సందేహం లేదు. కాబట్టి ఏ పార్టీ బిసి ప్రజల మన్ననలు పొందుతుందో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. రాజకీయ చైతన్యంలేని సామాజిక వర్గాలు ఆర్థిక పురోగతి సాధించడం కష్ట సాధ్యమైన పని అని ప్రజలు గుర్తించాలి. ●

# మానవుని తప్పిదమే విపత్తులకు మూలం

డి.జె మోహనరావు

ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించకూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వర్తిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాలలో చూస్తున్న భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాకా కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. మొన్నటి నుండి హిమాచల్‌ప్రదేశ్, హరియానా, పంజాబ్, ఢిల్లీ, జమ్ముకాశ్మీర్‌లలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదలతోపాటుగా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారతవాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతంవైపు కదిలే అల్పపీడనం. దీని కారణంగా ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జులైలో దేశం మొత్తం మీద కంటే 30 శాతం ఎక్కువ వాయువ్యంలో సాధారణం కంటే 52 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8 మిల్లీమీటర్లు. కానీ మొన్న 103.4 మిల్లీ మీటర్ల వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు36 గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డుస్థాయిలో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జులై నెల మొత్తం 195.8 మిల్లీమీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30 శాతం ఎక్కువ నమోదయింది. 40 ఏళ్లలో జులై నెలలో ఒకే రోజు అత్యధిక వర్షం నమోదయిందని వాతావరణ శాఖ తెలిపింది. 1958 తరువాత జులై నెలలో ఇలా జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది. గత యాభై యేళ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదల్లో కొట్టుకుపోయాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది



వరద ధాటికి కొట్టుకుపోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జలవిద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగు నీరు లేదు. ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్యసదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల విలువైన ఆస్తినష్టం జరిగింది. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఉత్తరాఖండ్‌లోని జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూ శ్రీనగర్ జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడడంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారద్రోలేందుకు అనేక ప్రాంతాలలో పంపులను ఉపయోగించారు. నివాసితులు మోకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్లాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు నిచ్చారు. మనదేశ భూభాగంలో సుమారు 30 శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50 మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9 శాతం ఉత్తరప్రదేశ్, 15 శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలు వస్తాయి. ఈ వరదల వలన ప్రతియేటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. 86,288పశువులు మరణిస్తున్నాయి. ఈ వరదలు రావడానికి వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, పట్టణీకరణలలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్యభూమిక ను పోషిస్తాయి. ఇంకా రోడ్డు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. వీటిని నివారించడానికి పర్యావరణ కాలుష్యం లేకుండా చూసుకోవాలి. అడవులను కాపాడుకోవాలి. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించాలి. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. పర్యావరణానికి హాని కలిగించరాదు. ●



## రన్‌వేపై దొర్లిన విమానం..

**బెంగళూరు, జూలై 12:** కర్నాటక రాజధాని బెంగళూరులోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరిన ఒక విమానం సాంకేతికలోపంతో క్షణాల్లోనే వెనక్కిమళ్లింది. అయితే ఎమర్జెన్సీ ల్యాండింగ్‌సమయంలో విమానం రన్‌వేపైజారుతూ ప్రమాదకరంగా దిగింది. అదృష్టవశాత్తూ విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. హాల్ ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరిన ప్రీమియర్ 1ఎ విమానం వీటీ-కేబీఎన్‌లో సాంకేతిక సమస్య ఎదురైంది. ఈ విమానం టేకాఫ్ అయిన తర్వాత ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ రీట్రాక్ట్ అవలేదు. దీంతో విమానాన్నివెంటనే వెనక్కి మళ్లించారు. హాల్ ఎయిర్ పోర్టులో విమానం దిగుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై నీరు నిలిచింది. ఆ నీటిలోంచే విమానం ముందుకెళ్లింది. అప్పటికే నోస్ ల్యాండింగ్ గేర్ సరిగా తెరుచుకోవడంతో ఒక్కసారిగా ముందుకు దొర్లింది. విమానం ముందుభాగం రన్‌వేను తాకి కొంతదూరం అలాగే ముందుకెళ్లింది. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు డిజిసిఎ వెల్లడించింది.

# విపక్ష భేటీకి 24 పార్టీలకు ఆహ్వానం

17,18 తేదీల్లో బెంగళూరులో కీలక సమావేశం
హాజరుకానున్న సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, జూలై 12:** ప్రతిపక్ష పార్టీల సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీతో సహా 24 పార్టీలను సోనియా గాంధీ విందుకు ఆహ్వానించారు. ఈ సమావేశానికి హాజరుకావాలని కాంగ్రెస్ కూడా ఆప్‌కి పిలుపునిచ్చింది. జూలై 18న బెంగళూరులో మీటింగ్ ఉంటుందని అందుకు ఒకరోజు ముందుగానే విందు ఏర్పాటు చేశారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీపై కలిసి పోటీ చేసేందుకు ప్రతిపక్ష పార్టీలను కూడగట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అంతకుముందు బీహార్ ముఖ్యమంత్రి, జెడియు చీఫ్ నితీష్‌కుమార్ జూన్23న పాట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని పిలిచారు. ఇందులో 15 పార్టీలు పాల్గొన్నాయి. ఈ పార్టీలకు కూడా ఆహ్వానం పంపబడింది. ఈ సమావేశంలో మరో 8పార్టీలు కూడా పాల్గొనబోతున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం (ఎండిఎంకె), కొంగు దేశ మక్కల్ కట్చి (కెడిఎంకె), విడుదలై చిరుతైగల్ కట్చి (విసికె), రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి),ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్,ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్(మణి) కూడా ఆహ్వానించబడ్డాయి. గత సమావేశం విజయవంతమైందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ సమావేశానికి ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానిస్తూ గత సమావేశం విజయవంతమైందని అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించామని ఖర్గే చెప్పారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అన్నారు.అయితే, తెలుగు రాష్ట్రాల్లోని అధికార పార్టీలతోపాటు టిడిపికి ఆహ్వానం అందిందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

## ఉక్రెయిన్ స్టార్మ్ షాడో దాడిలో రష్యా లెఫ్టినెంట్ జనరల్ మృతి!



**కీవ్, జూలై 12:** ఉక్రెయిన్ దళాలు రష్యాను గట్టిదెబ్బ కొట్టాయి. ఆ దేశ లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధికారిని మట్టుబెట్టాయి. ఇందుకోసం యూకే సరఫరా చేసిన 'స్టార్మ్ షాడో' క్షిపణిని ఉపయోగించాయి. బెర్డియాన్స్క్ నగరంలో రాత్రి వేళ జరిగిన దాడిలో లెఫ్టినెంట్ జనరల్ ఒలెగ్ యూరివిచ్ త్సోకోవ్ మరణించారు. ఈ విషయాన్ని మేరియుపోల్ మేయర్ టెలిగ్రామ్ ఛానెల్ కూడా ధ్రువీకరించింది. రష్యా ఆక్రమిత ప్రాంతంలోని దున హోటల్‌లో రష్యా సైనిక నాయకత్వంలోని కీలక కమాండర్లు ఉంటున్నారు. ఈ దాడిలో హోటల్ మొత్తం పూర్తిగా నేలమట్టమైంది. ఈ భవనానికి అత్యంత సమీపంలోనే యాంటీ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ ఉన్నా, ఈ దాడి జరగడం విశేషం. ఈ దాడికి యూకే అందించిన 'స్టార్మ్ షాడో' క్షిపణిని వాడినట్లు సమాచారం. కుప్పకూలిన హోటల్‌వద్ద పెద్దఎత్తున అంబులెన్స్‌లు, భారీ పరికరాలతో కూడిన వాహనాలు వచ్చి శిథిలాలను తొలగిస్తున్నట్లు కీవ్ పత్రికలు పేర్కొన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో రష్యాకు చెందిన 20వ కంబైన్డ్ ఆర్మీ సర్వీసులోని 144 మోటరైజ్డ్ రైఫిల్ డివిజన్‌కు కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో లుహాన్స్క్‌పై ఉక్రెయిన్ శతఘ్ని దాడిలో ఆయన గాయపడ్డారు. ఆ తర్వాత ఆయన్ను లెఫ్టినెంట్ జనరల్‌గాప్రమోట్ చేశారు. రష్యాధికారికంగా ఆయన మృతిని ధ్రువీకరించలేదు. రష్యా సైన్యంలో యూరివిచ్‌త్సోకోవ్‌కు ఒప్రత్యేకత ఉంది. రెండు చెచెన్యాపోరాటాల నుంచి రష్యాచేసిన ప్రతి యుద్ధంలోనూ అతడు పాల్గొన్నాడు. రష్యా దళాలు క్రిమియా ఆక్రమణ సమయంలో అతడు కూడా ఉన్నాడు.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) మరో అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకుంది. ఈ సందర్భంగా ముఠా వద్ద నుంచి 90 కిలోల గంజాయితో పాటు ఒక కారు, నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ వారిలో ముగ్గురు ఎపికి చెందిన వారు కాగా ఒకతను తెలంగాణ వ్యక్తి. ఈ ముఠా ఎపిలోని ఏజెన్సీ నుంచి గంజాయిని తెలంగాణతో పాటు మహారాష్ట్రకు కూడా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్పి గుమ్మి చక్రవర్తి బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఎపిలోని చింతపల్లి ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వంతల రాజారావు (36), వంతల బాబ్జి (26), తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అనుపోజు సాయి శివకుమార్ (28)లు బడా గంజాయి స్మగ్లర్లు, తమ ప్రాంతాలలో తమకున్న పొలంలో ఎవరికి అనుమానం రాకుండా అం తర్ పంటగా గంజాయిని సాగుచేయడం వీరి ప్రధాన వృత్తి. అనంతరం గంజాయిని కార్లలో ఎవరికీ తెలియకుండా, పోలీసుల తనిఖీలో పట్టుబడకుండా వుండేందుకు కార్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి వాటిలో గంజాయి వుంచుతారు. దీని తరువాత గంజాయిని ముందుగా ఎంపిక చేసిన కార్లలో తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాతో పాటు మహారాష్ట్రలోని ముంబాయి సహా ఇంకొన్ని ప్రాంతాలకు వీరు రోడ్డు మార్గం గుండా స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ ముఠాకు సంగారెడ్డి జిల్లాకు చెందిన రాథోడ్ వెంకట్ (34) పరిచయం అయ్యాడు. సంగారెడ్డి జిల్లాతో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో ఈ ముఠాకు ఇతను డాన్‌గా వుం టున్నాడు. కాగా ఈ ముఠా గురించి టి.నాబ్ అధికారులకు అందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి పటాన్‌చెరు వద్ద నిఘా వుంచారు. ఇదే సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన కారును సోదాచేయగా కారులోని పలు రహస్య ప్రాంతాలలో 90 కిలోల గంజాయి లభించింది. దీంతో కారులో వున్న ముఠా సభ్యులు ముగ్గురితో పాటు సంగారెడ్డికి చెందిన రా థోడ్ వెంకట్‌ను కూడా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గంజాయి తరలించిన కారును, నిందితుల వద్ద వున్న నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిస్తే ప్రజలు పోలీ సులకు సమాచారం అందించాలని టి.నాబ్ ఎస్పి చక్రవర్తి కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుం చుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు పోలీ సులతో పాటు హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు పలువురు పాల్గొన్నారు.



గంజాయి ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న టి.నాబ్ ఎస్పి గుమ్మి చక్రవర్తి

## మైక్ విరగ్గొట్టి రిపోర్టర్‌తో దురుసు ప్రవర్తన



**న్యూఢిల్లీ, జులై 12:** మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్‌ఐ) మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తన చర్యతో మరోసారి వార్తల్లోకెక్కారు. ప్రశ్న అడిగిన పాపానికి ఒక మహిళా జర్నలిస్టుతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా మైక్‌ను విరగ్గొట్టడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బ్రిజ్‌భూషణ్ చర్యపై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విషయంలోకి వెళితే ప్రముఖ న్యూస్ ఛానెల్‌కు చెందిన రిపోర్టర్,' రెజ్లర్లకు లైంగిక వేధింపులపై ఢిల్లీ పోలీసులు మీపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం రుజువైతే ఎంపీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారా' అంటూ ప్రశ్నించింది. రిపోర్టర్ ప్రశ్నపై ఆగ్రహం వ్యక్తం చసిన బ్రిజ్‌భూషణ్, 'నేనెందుకు రాజీనామా చేస్తాను..నా రాజీనామా గురించి ఎందుకడుగుతున్నారు' అంటూ అసహనం వ్యక్తం చేశారు.' అనంతరం మీపై ఛార్జ్‌షీట్‌లు ఫైల్ అయ్యాయి, దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది' అని అడగ్గా, బ్రిజ్‌భూషణ్ రిపోర్టర్‌వైపు ఉరిమి చూస్తూ' చుప్' అంటూ కారు ఎక్కడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో రిపోర్టర్ తన ప్రశ్నకు జవాబు చెప్పాలంటూ మైక్‌ను కారు డోరులో పెట్టింది. దీంతో కోపంతో మైక్‌పై నుంచే డోర్‌ను గట్టిగా వేశాడు. దీంతో రిపోర్టర్ చేతికి గాయమవ్వగా, మైక్ విరిగిపోయింది. అక్కడే ఉన్న ఒక వ్యక్తి ఇదంతా విడియో తీసి ట్విట్టర్‌లో షేర్ చేయగా ట్రెండింగ్‌గా మారింది.

## సినీ నటుడు మహేష్ బాబు ప్రచారం చేసిన రియల్ ఎస్టేట్ కంపెనీపై చీటింగ్ కేసు

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కంపెనీల కనికట్టు మోసాలు ఆగడం లేదు. ఉన్నది లేనట్లు, లేనిది వున్నట్లు చూపుతూ అమాయ కులను బురిడి కొట్టిస్తున్న రియల్ ఎస్టేట్ కంపెనీలు వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తుండడం తెలిసిందే. ఇటువంటి కంపెనీలకు సెలబ్రటీలు ప్రచారకర్తలుగా వుండడం హాట్ టాపిక్‌గా మారగా ఈ అంశం పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. ఈ క్రమంలోనే నగరంలోని పశ్చిమ మండల పరిధిలో గల మధురానగర్ కేంద్రంగా పనిచేస్తున్న సాయి సూర్య డెవలపర్స్‌పై కొందరు బాధితులు బుధవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పటాన్‌చెరులో తమకు ప్లాట్లు ఇస్తామని చెప్పి కోట్లాది రూ పాయలు దండుకుని, ప్రస్తుతం కనికట్టు వ్యవహారాలకు పాల్పడుతూ అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేయడంతో పాటు డబ్బులు కూడా వెనక్కు తిరిగి ఇవ్వడం లేదని బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివార్లలోని పటాన్‌చెరులో ఈ సంస్థ ప్లాట్ల విక్రయాలు చేస్తోందని బాధితులు చెబుతున్నారు. విష్ణువర్దన్ అనే బాధితుడితో పాటు ఇంకొందరు ఈ ఫిర్యాదు చేశారు. దీంతో మధురానగర్ పోలీసులు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీపై ఐపిసి 406, 420 సెక్షన్ల కింద కేసు లు నమోదు చేశారు. సినీ నటుడు మహేష్ బాబుతో పాటు ఆయన భార్య పిల్లలు కలిసి సాయి సూర్య డెవలపర్స్ గురించి ప్రచారం చేయడం వల్లే తాము కోట్లాది రూపాయలను ఇందులో పెట్టుబడులుగా పెట్టామని బాధితులు వాపోయారు. సాయిసూర్య డెవలపర్స్ సంస్థ అధినేత సతీష్ చంద్రగుప్తాపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. దీనిపై మధురానగర్ పోలీసులువివరణ ఇస్తూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 46 కేసులు నమోదయ్యాయి. మృతినమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,94,665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,339మంది కోలుకోగా 1413 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,31,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69,944కి చేరగా, 80,21,317మందివరకు కోలుకున్నారు.1,48,556మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,027కి చేరింది. అందులో 68,34,069మంది కోలుకున్నారు. 71,944మంది మరణించారు.

## హర్యానా మంత్రి ఇంటిని ముంచెత్తిన వరద

**చండీగఢ్, జులై12:** ఉత్తరాదిన భారీ వర్షాలు జల విలయం సృష్టించాయి. పలు రాష్ట్రాల్లో వరదలు సంభవించి జనజీవనం అస్తవ్యస్తమయింది. హర్యానాలోనూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాష్ట్రమంత్రి నివాసంలోనూ వరద నీరు చేరింది. అంబాలాలో హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ నివాసంలోకి భారీగా వరద నీరు వచ్చింది. అనిల్ ఇంటి ముందు మోకాలిలోతునీరు చేరిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అంబాలలోని అనే ప్రాంతాల్లో పరిస్థితి ఇలాగ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ అనిల్ విజ్ ఇంట్లో నుంచి బయటకు వచ్చి విధి నిర్వహణ చేపట్టారు. బోటులో నగరమంతా తిరిగి పరిస్థితులను పర్యవేక్షించారు. వరద ముప్పు నుంచి ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు, వరద సంబంధిత ఘటనల్లో ఇప్పటికే 10మంది ప్రాణాలు కోల్పోయారు.అప్రమత్తమైన యంత్రాంగం ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్‌ను రంగంలోకిదింపింది.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రభుత్వంఅడ్వైజరీ జారీచేసింది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ వెల్లడించారు.



## ఢిల్లీలో మరో దారుణం..ఫ్లైఓవర్ వద్ద ముక్కలుగా శరీర భాగాలు

**న్యూఢిల్లీ, జులై 12:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శ్రద్ధావాకర్ హత్య కేసు మరువక ముందే మరో హత్య కేసు వెలుగులోకి వచ్చింది. యమునా ఖాదర్ ప్రాంతంలోని గీతా కాలనీ ఫ్లైఓవర్ సమీపంలో బుధవారం ఉదయం ఛిద్రమైన శరీర భాగాలను ఢిల్లీ పోలీసులు గుర్తించారు. మృతదేహం ఛిద్రం కాగా, మృతదేహంలో కొన్ని భాగాలు మాత్రమే లభ్యమైనాయని పోలీసులు తెలిపారు. మృతదేహం పురుషుడా లేక మహిళదా అని ప్రాథమికంగా మొదట తెలియ లేదు. చివరికి ఆ శవం ముక్కలు మహిళదేనని తేలింది. ఈ విషయమై తొలుత సమాచారం అందడంతో నార్త్ డిసిపి సాగర్ సింగ్ కల్సి మాట్లాడుతూ, ప్రాథమికంగా ఇది దాదాపు 35 నుంచి 40యేళ్ల మహిళ మృతదేహమని ప్రాథమికంగా తెలిసింది. ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ, క్రైమ్ టీమ్ ఘటనా స్థలంలో పరిశీలించి వివరాలు సేకరించాయి. దీనికి సంబంధించి కొత్వాలి పోలీసు స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేయబడింది. మృతదేహం పూర్వాపరాలను గుర్తించడానికి దర్యాప్తు కొనసాగుతోంది. మృతదేహం మగదా లేదా ఆడదా అని ఫోరెన్సిక్స్ అధికారులు ఆరా తీస్తున్నారని, ఆ ప్రాంతంలో ఇతరుల మిస్సింగ్ కేసులు పరిశీలిస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు. సెంట్రల్ రేంజ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పరమాదిత్య బుధవారం మాట్లాడుతూ మాకు రెండు ప్రాంతాల నుంచి సమాచారం వచ్చింది. ఓ నల్లటి పాలిథిన్ కవర్లు



ఉన్నాయని, ఒక కవర్‌లో శరీరం యొక్క తల ఉందని, మరొకటి శరీర భాగాలను కలిగిఉన్నాయని, ప్రాథమికవిచారణలో పొడవాటి వెంట్రుకలు కనిపించాయని, శరీరంకుళ్లిపోయి ఉండడంతో ఆ వెంట్రుకలు ఎవరివి అని గుర్తించలేకపోయామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికిపంపించామని, హత్యకు గురైనది ఎవరు అని ఇంకా తెలియదని, కవర్లలో ఎన్నిశరీరభాగాలు కనిపించాయో, ఏవైనా శరీర భాగాలు కనిపించకుండా పోయాయో పోలీసులకు కచ్చితంగా తెలియదని ఆయన అన్నారు.



## తైవాన్ దిశగా చైనా సాయుధ దండు!

**తైవాన్, జులై 12:** తైవాన్‌ను భయపెట్టేందుకు చైనా ప్రయత్నాలను తీవ్రం చేసింది. తాజాగా భారీసంఖ్యలో యుద్ధనౌకలు, ఫైటర్‌జెట్, ఇతర విమానాలను తైవాన్ దిశగా పంపింది. ఈ విషయాన్ని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం లోపు ఏకంగా పిఎల్‌ఎకు చెందిన 38విమానాలు, 9 నౌకలు తైవాన్ దిశగా వచ్చాయి. ఇక బుధవారం ఉదయం నుంచి దాదాపు 30 యుద్ధ విమానాలు వచ్చినట్లు వివరించారు. వీటిల్లో జె-10, జె-16రకం ఫైటర్లు ఉన్నాయి. మరోవైపు చైనాకు చెందిన హెచ్-6భారీ బాంబర్లు కూడా తైవాన్ సమీపంలో ఎగిరినట్లు సమాచారం. వీటిల్లో 32 విమానాలు తైవాన్ జలసంధిలోని మిడ్‌లైన్‌ను దాటాయి. ఈ లైన్‌ను ఇరు దేశాల మధ్య అనధికారిక సరిహద్దుగా భావిస్తారు. బుధవారం మధ్యాహ్నం దాటాక మరో 23విమానాలు వచ్చినట్లు తైవాన్ ఆందోళన వ్యక్తంచేసింది. తైవాన్ నిర్వహించనున్న హాన్‌గాంగ్ వార్షిక సైనిక విన్యాసాల ముందు చైనా ఈ చొరబాట్లకు ప్రయత్నించింది. ఏప్రిల్‌లో కూడా తైవాన్ సరిహద్దు ప్రాంతాల్లో చైనా భారీగా యుద్ధ నౌకలను, డజన్ల కొద్దీ ఫైటర్ జెట్లను మోహరించింది.యుద్ధానికి రిహార్సల్స్‌గా దీనిని అభివర్ణించింది. అప్పట్లో షిప్పింగ్,ఎయిర్‌లైన్స్ విమానాల రాకపోకలనుఅంతరాయం ఏర్పడింది. అమెరికా హౌస్‌స్పీకర్ మెక్‌కార్థీతో తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్‌వెన్ సమావేశమైనందుకు ప్రతీకారంగానే చైనా ఈచర్యలకు పాల్పడినట్లు ఆరోపించింది.

## ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 12:** రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్‌కు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. జులై 13, 14 తేదీల్లో మోడీ అక్కడ పర్యటిస్తారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ అక్కడ పర్యటించనున్నారు. ఈ సారి ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని హాజరుకానున్నారు. జులై 14న పారిస్‌లో జరిగే ఫ్రాన్స్ నేషనల్ డే పరేడ్‌లో మోడీ పాల్గొంటారు. ఐరోపాలోనే అతిపెద్ద సైనిక కవాతుగా పేరొందిన ఈ పరేడ్‌లో గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ఇందులో భారత సైనిక బృందాలు కూడా పాల్గొంటాయి. ప్రధాని గౌరవార్థం ఫ్రాన్స్ అధ్యక్షుడు అధికారిక విందుతోపాటు ప్రైవేట్ విందును కూడా ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఇరువురు నేతలు వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు జరుపుతారు. ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాన మంత్రితో పాటు సెనెట్, నేషనల్ అసెంబ్లీ అధ్యక్షులతోనూ భేటీ అవుతారు. అనంతరం అక్కడి ప్రవాసి భారతీయులు, భారత్, ఫ్రెంచ్ సంస్థల సిఇఒలు, ఇతర ప్రముఖులతోనూ మోడీ ప్రత్యేకంగా సమావేశం అవుతారు. ఫ్రాన్స్ పర్యటన ముగిసిన తర్వాత ప్రధాని మోడీ, తిరుగుప్రయాణంలో జులై 15న యుఎఇలో పర్యటిస్తారు. యుఎఇ అధ్యక్షుడు, అబుదాబి పాలకుడు షేక్ మహా మ్మద్ బిన్ జయేద్ అల్‌నయాన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని భారత విదేశీవ్యవహారాలశాఖ వెల్లడించింది. ఇంధన, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, ఫిన్‌టెక్,రక్షణ,సాంస్కృతిక విభాగాల్లో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందిం చడంపై ఇరు వురు నేతలు చర్చలు జరుపుతారని తెలిపింది.

## రాజ్యసభకు అభ్యర్థులను ప్రకటించిన బిజెపి తెలుగు రాష్ట్రాలకు దక్కని చోటు

**న్యూఢిల్లీ, జులై12:** ముగ్గురు రాజ్యసభ అభ్యర్థుల పేర్లను బిజెపి అధిష్టానం బుధవారం ప్రకటించింది. గుజరాత్ నుంచి బాబు బాయి జేసంగ్ బాయ్, కేశ్రీదేవన్స్ జాలా, బెంగాల్ నుంచి అనంత్ మహారాజ్‌కు అవకాశం ఇచ్చింది. అయితే తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరికి చోటు దక్కలేదు. కాగా ఇప్పటికే గుజరాత్ నుంచి కేంద్రమంత్రి జైశంకర్ పేరును నామినేట్ చేసిన విషయం తెలిసిందే. జులై 24న 10 రాజ్యసభ స్థానాకలు ఎన్నికలు జరగనున్నాయి. అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో ఆరు స్థానాలకు, గుజరాత్‌లో మూడు, గోవాలో ఒక స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. ఆయా స్థానాలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జూలై 6న విడుదలవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై 13 వరకు నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణకు జులై 17న చివరి తేదీగా పేర్కొంది. 24న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగు తుందని, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నట్లు వెల్లడించింది.

# ప్రపంచ వేదవిజ్ఞాన కేంద్రంగా ఎస్వీయు

### అతీంద్రియ విజ్ఞానం కోసం ప్రత్యేక విభాగం





**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు,పురాణాలు,ఉపనిషత్తులు ఇతర వైదిక అంశాలకు సంబంధించి ప్రపంచంలో ఎవరికీ ఏ సందేహం కలిగినా, ఆధార సంహితంగా నివృత్తిచేయగలిగే స్థాయికి శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం చేరుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వేదవిద్య ,వేదవిజ్ఞానం,ఆధునిక సమాజానికి అత్యవసరమైన నేటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయం ప్రపంచ చిత్రపటంపై ప్రత్యేక స్థానం సాధించుకోవాలని చెప్పారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం 18వ వార్షికోత్సవం బుధవారం విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది. ముందుగా సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి పాల్గొన్నారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ వేదవిద్యను విశ్వవ్యాప్తం చేసి ,సమాజం ధర్మబద్ధంగా నడవాలనే ఉద్దేశ్యంతో టిటిడి వేదవిశ్వవిద్యాలయం ప్రారంభించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి మంచివైపు నడిపించే గురుతర బాధ్యతను వేదవిద్యార్థులు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కలియుగంలో వేద అభ్యాసకుల ద్వారా ధర్మాన్ని నిలబెట్టే ఆలోచనతో స్వామివారు వేదవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేశారన్నారు. విద్యార్థులు వేదాలను అభ్యసించడమేగాక వేదవిజ్ఞానాన్ని నూతన మార్గంలో ప్రపంచానికి అందించేలా కృషి చేయాలన్నారు. తాళపత్ర గ్రందాలలోని విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చి ప్రపంచానికి అందించేందుకు కృషి చేయాలని కర్తవ్యబోధ చేశారు. జన్మ,మృత్యు రహస్యాలు మానవ శరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన విజ్ఞానం పై ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్దిష్ట పరిశోధనలు చేసి ప్రపంచం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం వైపు చూసేలా పనిచేయాలన్నారు. యోగ,క్రియ,ధ్యానంనేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ప్రపంచం సంపాదించడం, కూడబెట్టుకోవడం అనే అంశాలపైనే ప్రయాణం చేస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో మానవులకు ఆరోగ్యం, శాంతి, ఉపశమనం కల్పించే కేంద్రంగా విశ్వవిద్యాలయం తయారుకావాలన్నారు. తాళపత్ర గ్రంధాలను అధ్యయనం చేసి, వాటిని పరిష్కరించి అవసరమైన వాటిని పుస్తకరూపంలో తెచ్చే ప్రక్రియ కొనసాగుతోందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఇది ప్రపంచంలోనే గొప్పతాళపత్ర గ్రంధాలయంగా తయారుకావాలన్నారు. వేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు మారిన్ని పరిశోధన ప్రాజెక్టులు వచ్చేలా పనిచేసి, రాబోయే రోజుల్లో యూనివర్సిటీఆర్థిక అవసరాలు మొత్తం కేంద్రప్రభుత్వం అందించేలా కృషిచేయాలని ఆయన చెప్పారు. జెఇఒ సదాభార్గవి మాట్లా డుతూ వేదాలకు ఆధునిక పరిజ్ఞానానికిఉన్న సంబంధాన్ని వివరించే దిశగా వేదవిశ్వవిద్యాలయం మరింతగా కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాల కంటే ముందుగానే జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు అధీంద్రియ విజ్ఞానంపై ప్రత్యేక కోర్సు ఏర్పాటుచేయడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని అభినందించారు. గత ఆరునెలల కాలంగా యూనివర్సిటీ అభివృద్ధివైపు పరుగులు పెడుతోందని ఆమె చెప్పారు. అనంతరం యూట్యూబ్‌ఛానెల్ ఆవి ష్కరించారు.వేదవిజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన విజ్ఞానధార యూట్యూ బ్‌ఛానెల్‌ను ఈసందర్భంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తితో కలసి ఆవి ష్కరించారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన సురభి న్యూస్‌లెటర్, వర్సిటీపరిశోధన,ప్రచురణల విభాగం రూపొందించిన హరివంశం రెండ వభాగం,బ్రహ్మసూత్రభాష్యం మొదటి,రెండవభాగం పుస్తకాలను ఆవిష్కరించారు.

# తెలంగాణలో 100 ఎమ్మెల్యే, లోక్‌సభలో 300 ఎంపి సీట్లు

### భారత్ జోడోయాత్ర తర్వాత కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితి

### చిన్నతప్పుకు రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్షా?: మల్లురవి

**హైదరాబాద్, జులై 12 ప్రభాతవార్త :** తెలంగాణలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100కు పైగా ఎమ్మెల్యే స్థానాలను గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లురవి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీపై అనర్హత వేటువేయడాన్ని నిరసిస్తూ సత్యాగ్రహ నిరసన దీకక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లురవి మాట్లాడుతూ రాహూల్ భారత్ జోడో యాత్ర తర్వాత హిమాచల్ ప్రదేశ్ కర్నాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలిచిందని రేపు తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తిస్‌ఘడ్,రాజస్థాన్‌లో గెలుస్తుందని ఆ తరువాత జరిగే లోక్‌సభ ఎన్నికలలో కూడా 300 సీట్లు సాధిస్తామని ధీమాను వ్యక్తం చేశారు. రాహూల్ జోడోయాత్ర తర్వాత దేశంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని , కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రజలు ఉన్నారన్నారు. కాంగ్రెస్ వస్తేనే, రాహూల్ గాంధీ ప్రధాని అయితేనే దేశానికి మేలు జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. ఇది గమనించి రాహూల్‌గాంధీ కి రెండేళ్ళు జైలు శిక్షవేయించారని అన్నారు. ఈ నేపథ్యంలోనే అగ్రనేతకు మద్దతుగా సత్యాగ్రహ మౌనదీకక్ష చేస్తున్నట్లు చెప్పారు. రాహూల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సెక్యూరిటీ తీసి వేయడంవెనుక బిజెపి కుట్రవుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలోనూ కాంగ్రెస్ గెలిచే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఇలాంటిపరిస్థితుల్లో సిఎం కెసిఆర్, బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపికి నష్టం జరగకుండా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెరపైకి తీసుకొచ్చిందని ఆరోపించారు. బిఆర్‌ఎస్ బిజెపి రెండూ ఒక్కటే అన్నారు. ఆ రెండు పార్టీలు అవగాహనతో ముందుకు సాగుతున్నాయని ఈ విషయం ప్రజల్లో అవగాహన కలిపించాలన్నారు.



## వెంకన్న ఆశీస్సులకోసం తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో రెండురోజుల పర్యటనకు బుధవారం సాయంత్రం కేంద్ర రవాణాశాఖామంత్రి నితిన్‌గడ్కరీ తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీకి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శ్రీవేంకటేశ్వరనిలయం విశ్రాంతి భవనం వద్ద ఆయనకు వసతి ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం తోమాలసేవలో మంత్రి తనఅనుచరులతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. కేంద్రమంత్రికి స్వాగతం పలికిన వారిలో టిటిడి వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డిరామకృష్ణ ఉన్నారు.




బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సేవ్ ఉస్మానియా పేరుతో పొలిటికల్ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి

## కెసిఆర్ విధానాల వల్లే ఒయుకు ఈ దుస్థితి

### మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ విధానాలవల్లే ఉస్మానియా యూనివర్సిటీ నిర్వాహణ అస్తవ్యస్తంగా తయారైందని మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సేవ్ ఉస్మానియా పేరుతో పొలిటికల్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ఆకునూరి మురళితోపాటు ఓయూ జేఏసీ నాయకులు బాలలక్ష్మి, టిజెఎఫ్ నాయకులు కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసిలను చదువుకు దూరంగా ఉంచాలనే కుట్రలో భాగంగానే యూనివర్సిటీల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. యూనివర్సిటీలఅస్థిత్వానికి ఉండకూడని అక్కడి వసతి, ప్రొఫెసర్లు అనుకూలంగా పోరాడేందుకు దీనినసలు కుట్రదారుడు కెసిఆర్ అన్నారు. అందుకే ప్రభుత్వ విద్యను నాశనం చేస్తూ ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు రావాలంటే భయపడేవారని ..ఇప్పుడు ఓయూలో విసిని కలవాలంటే ముందుగా ఎస్సై పర్మిషన్ తీసుకుని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రపంచంలోని మేటి యూనివర్సిటీల్లోలాగా విద్యనందించే సోర్స్ తెలంగాణలో ఉన్నప్పటికీ సిఎం కెసిఆర్ దాన్ని అడ్డుకుంటున్నాడన్నారు. విద్యార్థుల సమస్యలన్నీ తీరాలంటే ఒకవైపు చదువుకుంటూనే రోడ్లపైకి వచ్చి కొట్లాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్‌ను గద్దె దించితేనే విద్యావ్యవస్థ మారుతుందన్నారు.

## లచ్చపేటలో మైనర్ ప్రేమజంట ఆత్మహత్య

**దుబ్బాక, జులై 12, ప్రభాతవార్త:** మైనర్ ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక పరిధిలో లచ్చపేట వార్డులో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. దుబ్బాకలోని లచ్చపేట వార్డు కౌన్సిలర్ కురపాటి బంగారయ్య మనవడైన కురపాటి భగీరథ(17) దుబ్బాకకు చెందిన తొట్ల నేహా(16) దుబ్బాకలో ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్‌మీడియట్ చదువుకుంటున్నారు. భగీరథ తల్లిదండ్రులు కొంతకాలంగా దుబ్బాకలో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు. భగీరథ, నేహా మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తున్నది. తమ ప్రేమను పెద్దలు ఎక్కడ అంగీకరించరో అనే అపోహతో భగీరథ ఇంటిలో ఎవరులేని సమయంలో భగీరథ, నేహాలు బుధవారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భగీరథ మంగళవారం అర్ధరాత్రి నుండి కనబడకపోవడంతో తల్లిదండ్రులు తమ కొడుకు కోసం వెతకసాగారు. వివరాల లచ్చపేటలో తమ ఇంటికి వచ్చి చూడగా దూలానికి ఉరివేసుకొని ఉన్న దృశ్యాన్ని చూసి కుప్పకూలిపోయారు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలను సేకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




ఘట్‌కేసర్‌లో బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్

## రైలు వంతెన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### పనులు తక్షణమే ప్రారంభించాలి: కోదండరామ్

**ఘట్‌కేసర్, జులై 12, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేగేటుపై నిర్మిస్తున్న ఆర్‌ఓబీలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి వెంటనే పెండింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని శ్రీవాసవీఆర్యవైశ్యకళ్యాణ మండపంలో బుధవారం జరిగిన అఃలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైల్వేవంతెన పనులు చేపట్టి 13 ఏళ్లు దాటినా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయకపోవడాన్ని నిరసిస్తూ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో అఃలపక్ష సమావేశం నిర్వహించారు. బిజెపి, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, బిఎస్‌పీ నాయకులు హాజరై ఆర్‌ఓబీపై మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. కోదండరామ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఫ్లైఓవర్లు వేగంగా పూర్తి చేస్తున్న ప్రభుత్వం ఇక్కడ మాత్రం 13 ఏళ్లుగా అసంపూర్తిగా పెట్టడంతో రైల్వే గేటు కారణంగా వివిధ వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేపి వంతెన పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ జడ్పీఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి, బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొమటి రవి, టిడిపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు అశోక్‌కుమార్‌గౌడ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, టిడిపి మేడ్చల్ ఇంచార్జ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తాత ఆశీస్సులు.. నాన్న స్ఫూర్తితోనే ప్రభుత్వ పాఠశాల దత్తత

- మొదటిసారి గౌలిదొడ్డి స్కూల్‌కు వచ్చినప్పుడు కన్నీళ్లు వచ్చాయి: కెసిఆర్ మనవడు హిమాన్షు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 12, ప్రభాతవార్త:** తన తాత తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ ఆశీస్సులు, తండ్రి తెలంగాణ ఐటిశాఖ మంత్రి కెటిఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను దూరం చేసేందుకు నడుం బిగించి పాఠశాల మరమ్మతుకు పూనుకున్నానని ముఖ్యమంత్రి కెసిఆర్ మనుమడు కె.హిమాన్షురావు అన్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న హిమాన్షు తన స్కూల్ కమ్యునిటీ యాక్సిస్ సర్వీస్(సిఎఎస్) అధ్యక్షుడిగా గౌలిదొడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మరికొంతమంది విద్యార్థులతో కలిసి దత్తత తీసుకొని మరమ్మతు చేయించాడు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహించి 90లక్షల రూపాయల నిధులను సమకూర్చడంతో పాటు సదరు నిధులతో పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాఠశాలలో అదునాతన బెంచీలు, బ్లాక్‌బోర్డులు, లైబ్రరీ గది, డైనింగ్ గది, ఉపాద్యాయుల గది, భోజనశాల, పాఠశాల చుట్టు ప్రహారీగోడ, వాటర్ ప్యూరిఫయర్‌లను ఏర్పాటు చేశారు. పూర్తి అభివృద్ధి చేసి అధునాతనంగా తీర్చిదిద్దిన గౌలిదొడ్డి ప్రభుత్వ పాథమిక పాఠశాలను బుధవారం తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో హిమాన్షురావు మొదటిసారి ప్రసంగించి ఆకట్టుకున్నాడు. చదువుకున్న వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలతో ప్రత్యేక అనుబంధం ఉందని, ఇప్పటికి 30సార్లు ఈ పాఠశాలకు వచ్చినట్లు తెలిపాడు. మొదటిసారి 2022లో సిఎఎస్ అధ్యక్షుడిగా ఈ పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాల పరిస్థితి చూసి కళ్లవెంట నీళ్లు వచ్చాయన్నాడు. సరైన మౌలిక సదుపాయాలు లేకుండా, పందుల సంచారంతో విద్యార్థుల అవస్థలు చూసి చలించిపోయానని అన్నారు. కేవలం మొక్కలు నాటడం, ప్రహరీగోడ కట్టడంతోనే సరిపెట్టకుండా కెసిఆర్ పేరునిలబెట్టే విధంగా ప్రభుత్వ పాఠశాలకు ఏదైనా చేయాలని భావించానని, వెంటనే తమ స్కూల్ కోఆర్డినేటర్‌కు విషయం చెప్పి వారి అనుమతితో నిధుల సమీకరణ చేపట్టామన్నారు. సిఎఎస్ అధ్యక్షుడిగా రెండు కార్యక్రమాల ద్వారా 40లక్షల నిధులు సమీకరించి, డిఈసి ఇన్ఫ్రా అందించిన మరిన్ని నిధులతో మొత్తం 90లక్షల నిధులను జమ చేసినట్లు తెలిపాడు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకునేందుకు తన తాత కెసిఆర్ మొదటి స్ఫూర్తి అని, చదువుకున్న సమాజం సమాజంలో ఉన్న సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తుందో తన చిన్నతనం నుంచి కెసిఆర్ చెప్పే వాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాల మరమ్మతు గురించి తన తండ్రితో చెప్పినప్పుడు తాను చదువులో వెనుకబడినా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100మందికి ఉపయోగపడితే ముందుకు వెళ్లమని సూచించాడన్నారు.

**ప్రభుత్వ విద్యావిధానం రూపురేఖలు మార్చిన ఘనత కెసిఆర్‌దే: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా విధానాన్ని సమూలంగా ప్రక్షాలన చేసి కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తయారు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కెసిఆర్ ఆదర్శాలు, ముందుచూపును కెటిఆర్ పుణికిపుచ్చుకుంటే, కెటిఆర్ సామాజిక స్పృహకు నిదర్శనంగా హిమాన్షు నిలుస్తున్నాడన్నారు. పుట్టిన రోజు నాడు ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని, విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సైతం అంతర్జాతీయ స్థాయిలో నిలదొక్కుకునే విధంగా తయారు చేయడం కోసం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రవేశపెట్టామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 1వెయ్యి కొత్త గురుకుల పాఠశాలలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను రెండింతలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, ఓక్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ దిపికా, సిఎఎస్ కోఆర్డినేటర్ శాలినీలతో పాటు విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, సిఎం కెసిఆర్ మనవడు హిమాన్షురావు తదితరులు

# నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా

### కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులకు పేరుకే 24 గంటల విద్యుత్ ఇస్తున్నారని భువనగిరి కాంగెస్ ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. గంట కూడా విద్యుత్ సక్రమంగా ఇవ్వడంలేదని విమర్శించారు. నాణ్యతమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన ఎంపి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. 'సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ ఎక్కడి సబ్‌స్టేషన్ వద్దకైనా వెళ్దామని నిరంతరాయంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలన్నారు. పదిగంటలు కరెంటు ఇస్తే కెసిఆర్, కెటిఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తాను. సబ్‌స్టేషన్ లాక్ బుక్కుల్లో 24గంటలు కరెంటు ఇస్తున్నట్లు చూపితే జీవితాంతం బిఆర్‌ఎస్‌కు సేవచేస్తాను. ఒక్కొక్క ఎమ్మెల్యే వెయ్యికోట్లు తిన్నది అరగక ధర్నాలు చేస్తున్నారు. నా సవాల్‌కు ఎవడొస్తారో రండి కనీసం ఆరుగంటల కరెంటు ఇస్తున్నారో చూపించండి' అని ఎంపి కోమటిరెడ్డి సాహసంతో సవాల్ చేశారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన రారష్టంలో ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు ఇచ్చేపరిస్థితి లేదని ఆరోపించారు. మూడు గంటలు కావాలా లేక మూడు పంటలు కావాలా అని కేటిఆర్ చేసిన వ్యాఖ్యలపై కొమటిరెడ్డి మండిపడ్డారు. కావాలని సత్యాగ్రహ దీక్షభగ్నం చేయడానికి బిఆర్‌ఎస్ చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. కాంగ్రెస్ బలపడుతోందనే భయంతోనే లేని విషయాన్ని ఉన్నట్లుగా బిఆర్‌ఎస్ సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాల యత్నం



**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. విద్యార్థులు ర్యాలీగా మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే బైటాయించారు. వెంటనే పోలీసులు వారిని ఈడ్చుకెళ్ళి వాహనాల్లో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారున. ప్రైవేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల్లో జరగుతున్న దోపిడీని అరికట్టాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రాణం పోసుకుంటున్న మొలకలు

### చిగురిస్తున్న పంట చేలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణలో అడపాదడపా పడుతున్న వానలతో వివిధ పంటలు ప్రాణం పోసుకుంటున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెండు మూడు రోజులుగా ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పత్తి, వరి నారుమళ్లు, కరివెద విధానంలో వేసిన వరి పైర్లు, మిర్చి తదితర పంట చేలు ప్రాణం పోసుకుంటున్నాయి. ఇదే సమయంలో రైతులు వ్యవసాయ పనులను వేగవంతం చేశారు.

కాగా రుతుపవనాల జాప్యం, రాష్ట్రంలోకి ప్రవేశించినా వర్షాలు లేక మండే ఎండలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ఆధారపడిన భూముల్లో పెట్టిన విత్తనాలు ఎండిపోగా, అంతంత మాత్రంగా వచ్చిన మొలకలు కూడా ఎండిపోయి. దీంతో 15 నుండి 25 వేల రూపాయల వరకూ నష్టాలు చవిచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోకి రుతుపవనాలు మూడు వారాలు ఆలస్యం కావడంతో ఆందోళనపడ్డ రైతు రెండు రోజుల పాటు తొలకరి వర్షాలు కురియగానే సంబరంగా సాగు పనులు చేపట్టారు. కానీ ఆ సంబురం ఎక్కువ రోజులు నిలవ లేదు. అలాగే అడపాదడపా కురిసిన వర్షాలకు విత్తనాలు పెట్టి ఆశగా వానాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నా వర్షాలు లేక, వేసవిని తలపిస్తున్న ఎండలతో విత్తనాలు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. జూన్ నెల పోయి, జూలై వచ్చినా వర్షాలు పడకపోవడం ఇప్పటికే పంటలు రెండు సార్లు వేసి ఎండిపోయి దెబ్బతినడంతో రైతులు నష్టపోయారు. రుతుపవనాలు రాక జాప్యం అయినా వర్షాలు వస్తాయనే ఆశతో పాటు, అదను దాటిపోతోందనే భయంతో రాష్ట్రంలోని పలువురు రైతులు ఒకసారి విత్తనాలు వేసినా వానలు రాక అవి మొలకెత్త లేదు. రెండో సారి విత్తనాలు విత్తినప్పుడు వర్షాలు ఒక మోస్తరుగా కురిసి నిలిచిపోయాయి. మళ్లీ ఎండల తీవ్రత పెరగడంతో రెండోసారి విత్తిన విత్తనాలు మొలకలు వచ్చే అవకాశం లేకపోగా, వచ్చిన మొలకలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో గత నాలుగు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ఎండిపోతున్న మొక్కలు మళ్లీ జీవం పోసుకుంటున్నాయి.

## సివిల్స్ ప్రిలిమ్స్ కోచింగ్..

### 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిలిమ్స్,మెయిన్స్‌కు కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 16వ తేదీన ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మొత్తంగా ఉచిత కోచింగ్ 150 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గతంలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేరుగా అడ్మిషన్ అందిస్తామని వివరించారు.

## గొర్రెల పంపిణీకి రూ.6,100 కోట్లు

### పశు సంవర్ధక శాఖ ప్రతిపాదన

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** నిధుల కొరతతో గొర్రెల పంపిణీకి అవాంతరాలు ఎదురవుతున్నాయి. రెండో విడత గొర్రెల పంపిణీకి దాదాపు 6,100 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం అవుతాయని పశు సంవర్ధక శాఖ ప్రతిపాదించింది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల యూనిట్లకు గాను లబ్దిదారుల నుండి వారి వాటాగా 1,521.25 కోట్ల రూపాయలను సేకరిస్తున్నారు. లబ్దిదారుల వాటా పోను మరో 4,570 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. అయితే ఈ నిధుల సేకరణ పెద్ద సమస్యగా తయారైంది. రెండో విడత గొర్రెల పంపిణీకిగాను అవసరమైన నిధులను రుణంగా ఇచ్చేందుకు ఎన్సీడీసీ ముందుకు వచ్చింది. దీంతో పశు సంవర్ధక శాఖ రెండో విడత గొర్రెల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. అయితే తదుపరి మారిన మార్గదర్శకాలతో ఎన్సీడీసీ గొర్రెల పంపిణీకి రుణం ఇచ్చేందుకు తిరస్కరించినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నిధులను సమకూర్చడం పశుసంవర్ధక శాఖకు పెద్ద సవాలుగా మారింది.

## గ్యాస్ ప్రమాదంలో గాయపడిన బాలిక చికిత్సపొందుతూ మృతి



శరణ్య (ఫైల్)

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 12, ప్రభాతవార్త:** దోమలగూడలోని రోజ్‌కాలనీలో మంగళవారం జరిగిన గ్యాస్ సిలెండర్ లీకేజీ ప్రమాదఘటనలో తీవ్రంగా గాయ పడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి (5) బుధవారం మరణించింది. బోనాల పండుగ సందర్భంగా పిండివంటలు వండుతున్న క్రమంలో రెగ్యులేటర్ నుండి గ్యాస్ లీకయి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులు తీవ్రంగాగాయ పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన చిన్నారులలో శరణ్య పరిస్థితి విషమించటంతో బుధవారం మరణించిందని దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ఐదు కోట్ల చోరీ ఘటనలో వాచ్‌మన్ కుటుంబం పరార్

### ముంబై బస్టాండ్‌లో నిందితులను పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 12, ప్రభాతవార్త :** ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కల్సి రిసార్ట్‌కి వెళ్లి ఒక రోజు తరువాత తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి ఉన్న తాళం పగులగొట్టి ఇంట్లోని అల్మారాలోని బంగారు,వెండి వస్తువులతోపాటు నగదు చోరీకి గురైన సంఘటన రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది.ఈ సంఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే రాంగోపాల్‌పేట పోలీసులు ఛేదించారు. ముఠాలోని సభ్యులు ముంబై నుంచి నేపాల్ వెళ్లేందుకు ముంబై బస్టాండ్ లో వాచ్‌మెన్ కమల్ అతని కుటుంబ సభ్యులు బస్సు కోసం వేచి చూస్తుండగా పోలీసులు గుర్తించారు.వెంటనే పోలీసులను చూసిన కమల్ పారిపోగా మిగతా వారిని పట్టుకుని సొత్తు రికవరీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.వివరాలిలా ఉన్నాయి.సికింద్రాబాద్ పీజీ రోడ్డు జవహర్ నగర్ కాలనీ, పీజీ టవర్స్ ఫ్లాట్ నెంబర్ 101,102 ఓం టవర్స్‌లో స్టీల్ వ్యాపారి రాహుల్ గోయల్ తన సోదరులతో కలిసి 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. రాణిగంజ్‌లో ఐరన్ వ్యాపారం చేస్తున్నాడు.ఈ నెల 9వ తేదీన ఉదయం గం 11లకు ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కల్సి రాత్రి బస చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ రిసార్ట్‌కు వెళ్లాడు.10వ తేదీన వచ్చి చూస్తే ఇంటి మెయిన్ డోర్ తాళం పగుల గొట్టి ఇంట్లోని సామాన్లన్నీ చిందరవందరగా పడవేసి ఉన్నాయి.ఆందోళనకు గురై ఇంట్లోకి వెళ్లి అల్మారా చూడగా వాటి తాళాలు పగుల గొట్టి కనిపించాయి. అల్మారాలో ఉండాల్సిన బంగారు,వెండి,వజ్రాల వస్తువులు, నగదు,వజ్రాల ఆభరణాలు 49లక్షల నగదు చోరీకి గురయ్యాయి. ఇందులో 4 కేజీల బంగారం,10 కేజీల వెండి ,వజ్రాభరణాలు చోరీకి గురైనట్లు, వాటి విలువ సుమారు 4 నుంచి 5 కోట్ల రూపాయలు ఉంటుందని బాధితుడు రాహుల్ గోయల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితుని ఫిర్యాదు మేరకు రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసారు.దర్యాప్తు ప్రారంభించారు.,నేపాల్ కు చెందిన కమల్ అనే వ్యక్తి తన భార్యతో కల్సి వాచ్‌మెన్ గా పనిచేస్తున్నాడు. గోయల్ కుటుంబం మొత్తం రిసార్ట్‌కు వెళ్లడంతో వాచ్‌మెన్ దంపతులు వారికి తెల్సిన నేపాల్ దేశానికి చెందిన స్థానికంగా ఉంటున్న మరికొందరికి సమాచారం ఇచ్చారన్నారు.మొత్తం ఆరుగురు ఈ చోరీలో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానించారు. సీసీ పుటేజీలు పరిశీలించగా దొంగలు ఆటోలో వచ్చి చోరీ చేసి ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు.వీరంతా ముందే బుక్ చేసుకున్న బస్సులో పారిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

**ముంబై బస్టాండ్‌లో నిందితులను పట్టుకున్న పోలీసులు**

నగరంలోని రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింధుకాలనీలో 5 కోట్ల భారీ చోరీ సంచలనం సృష్టించిన కేసులో నిందితులను 24గంటల వ్యవధిలో పట్టుకున్నారు. ముఠాలోని సభ్యులను ముంబైలో అరెస్ట్‌చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముంబై బస్టాండ్‌లో కమల్ అతని కుటుంబ సభ్యులు బస్సు కోసం ఎదురుచూస్తుండగా పోలీసులు గమనించారు. వెంటనే పోలీసులను చూసిన కమల్ పారిపోగా మిగిలిన వారిని పట్టుకుని సొత్తురికవరీ చేసినట్లు సమాచారం.




మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

## పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 12, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాకు ముఖ్యఅతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లందరికీ నగదురహిత చికిత్స వర్తింప చేయాలని, దీనికోసం ఇప్పటికే పెన్షనర్లు బేసిక్ పెన్షన్ నుండి ఒక్కశాతం కంట్రి బ్యూషన్ చెల్లిస్తామని కూడా చెప్పారని గుర్తుచేశారు. గతంలో విద్యాశాఖలో 398 రూపాయల వేతనంలో పనిచేసి, రిటైరైన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి, ఆ సర్వీస్‌ను పెన్షన్‌కు లెక్కించడానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు కానీ అది కొన్ని కేటగిరీలకు అమలుచేశారని, మిగిలినవారికి కూడా అమలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి చావ రవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు సదానంద్‌గౌడ్, జెఏసి ఛైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి టి.శుభాకర్‌రావు, నాయకులు ఆంజనేయులు, సుధాకర్, నంరినసంగ్‌రావు, పన్నాల గోపాల్‌రెడ్డితోపాటు 33జిల్లాల నుండి తరలివచ్చిన పెన్షనర్లు పాల్గొన్నారు.

# హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- వాటిని అమలు చేయకుంటే ప్రజాపోరాటాలు తప్పవు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.బుధవారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజా పోరాటాలు తప్పవన్నారు. ప్రజల ఓట్లతో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేయకుండా మోసం చేస్తున్నాయని విమర్శించారు.

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కుల మత ఘర్షనలు ఎక్కువైపోయాయని,ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ సంపదను బడా వ్యాపార వెత్తలకు అప్పగించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం ద్వార కోట్లాది మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారన్నారు.దేశ ప్రజలను ఐక్యం చేసేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని,దేశంలో బలమున్న ప్రతీ చోట వామపక్ష పార్టీలతో కలసి పోటీ చేస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో దేశ వ్యాప్తంగా 15,16 ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి చర్చలు జరుపుతున్నాయన్నారు. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అటు దేశంలో,ఇటు రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతోందన్నారు.తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీతో ఇంకా ఎలాంటి స్పష్టత రావాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించాలని,ధరణితో పాటు మాన్యువల్ రికార్డును మెయింటైన్ చేయాలన్నారు.సాదాబైనామా భూ సమస్యలకు సంబంధించి రాష్ట్రంలో తొమ్మిది లక్షల దరఖాస్తులు పెడింగ్‌లో ఉన్నాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు.ఇక టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ గురించి చేసిన వ్యాఖ్యలను గురించి మాట్లాడుతూ,ఆయన చేసిన వ్యాఖ్యలు ఏ విధంగా చేసినా సరికాదని,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుడడం సరైనదే కానీ నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు.అనంతరం పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత 7రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,నాయకులు కొమ్ముల భాస్కర్, ఎడల వనేష్,జాగిరి సత్యనారాయణ,మాడిశెట్టి శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పోలీసు ఆఫీసర్ల బదలీ

## ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** తెలంగాణలో 26 మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏసీపీలను బదిలీ చేస్తూ డీజీపి అంజనీకుమార్ బుధవారం రాత్రి ఆదేశాలు ఇచ్చారు. ఇందులో జూబ్లీహిల్స్ ఏసీపీగా హరిప్రసాద్, సుల్తాన్‌బజార్ ఏసీపీగా బాలగంగిరెడ్డి, కరీంనగర్ రూరల్ ఏసీపీగా గోపతి నరేందర్, షాద్‌నగర్ ఏసీపీగా ఎన్‌సి రంగస్వామి, శంషాబాద్ ఏసీపీగా పోనుగంటి రాంచందర్‌రావు, హుజురాబాద్ ఏసీపీగా ఎల్. జీవన్‌రెడ్డి, మాదాపూర్ ఏసీపీగా పద్మనాభుల శ్రీనివాస్, భువనగిరి ఏసీపీగా రావుల శేఖర్‌రెడ్డి, కల్వకుర్తి డిఎస్పీగా కె. శంకరయ్య, దేవరకొండ డిఎస్పీగా జి. గిరిబాబు, ఎల్లారెడ్డి డిఎస్పీగా తల్లపెల్లి సత్యనారాయణ, నిర్మల్ డిఎస్పీగా ఎ. గంగారెడ్డి, మహబూబాబాద్ డిఎస్పీగా టి. సత్యనారాయణ, గోదావరిఖని ఏసీపీగా టి. శ్రీనివాసరావు నియమితులయ్యారు. గోదావరి ఖని ఏసీపీ సేరి గిరిప్రసాద్, ఇంటెలిజెన్స్ డిఎస్పీ కోణం నర్సింహులు, ఎల్లారెడ్డి ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాసులు, దేవరకొండ ఎస్‌డిపిఓ ఎం.నాగేశ్వరరావు, కల్వకుర్తి ఎస్‌డిపిఓ జి.గిరిబాబు, రాజేంద్రనగర్ ఏసీపీ ట్రాఫిక్ కె.శంకరయ్య, భువనగిరి ఏసిపి సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు బదలీ అయ్యారు.

# వానకాలంలో 8 లక్షల నానో యూరియా

## రైతుల్లో అవగాహనకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 8 లక్ష నానో యూరియా (ద్రవ రూపంలోని యూరియా) బాటిళ్లను రైతులకు అమ్మేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకు వివిధ పంటలకు సంబంధించి నానో యూరియా వినియోగంపై రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని 2,601 రైతు వేదికల ద్వారా నానో యూరియా బాటిళ్లను వినియోగించే విధానంపై రైతుల్లో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా నానో యూరియాను రైతులకు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయనుంది. అర లీటరు నానో యూరియా 45 కేజీల సాధారణ యూరియాతో సమానంగా అధికారులు చెబుతున్నారు. గుళికల రూపంలో ఉండే సాధారణ యూరియా కంటే నానో యూరియాతో లాభాలు ఎక్కువగా ఉన్నాయని, ఖర్చు కూడా తగ్గుతుందని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# పోలీసు కస్టడీలోని గ్యాంగ్‌స్టర్‌ను కాల్చి చంపిన దుండగులు

**జైపూర్, జులై 12:** రాజస్థాన్‌లో గ్యాంగ్‌వార్ చోటుచేసుకుంది. పోలీసు కస్టడీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ కుల్దీప్ జఘినను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారంనాడు కాల్చిచంపారు. ఒక హత్యకేసులో నిందితుడైన కుల్దీప్‌ను జైపూర్ జైలు నుంచి భరత్‌పూర్ కోర్టుకు తీసుకువస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రత్యర్థి గ్రూపుకు చెందిన దుండగులు తొలుత పోలీసుల కళ్లలో కారం చల్లి, గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరపడంతో అతను అక్కడికక్కడే మరనించాడు. జైపూర్ ఆగ్రా జాతీయ రహదారిపై ఉన్న ఆమోలీ టోల్ ప్లాజా సమీపంలో ఈ ఘటన జరిగిందని, తదుపరి విచారణ జరుపుతున్నామని రాజస్థాన్ డిపిపి ఉమేశ్‌మిశ్రా తెలిపారు. భరత్‌పూర్‌కాల్పుల ఘటనలో ఆగంతకులు ఉపయోగించిన వాహనాలను సమీప గ్రామంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బిజెపి నేత క్రిపాల్ జఘిన హత్యకు ప్రతీకారంగానే కుల్దీప్‌ను ప్రత్యర్థి వర్గం మట్టుబెట్టినట్లు చెబుతున్నారు. 2022 సెప్టెంబర్ 4న క్రిపాల్‌ను ప్రత్యర్థులు కాల్చిచంపగా ఆ మరుసటి రోజే ఈ హత్యపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది.

# పెంపుడు జంతువులకు మనోవర్తి చెల్లించాల్సిందే!

**ముంబయి, జులై 12:** వ్యక్తులు ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి పెంపుడు జంతువులు తోడ్పడతాయని, కుటుంబ బంధాలు తెగిపోవడం వల్ల కలిగే మనోవ్యధను తగ్గిస్తాయని ముంబయిలోని బాంద్రా కోర్టు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోమల్‌సింగ్ రాజ్‌పుత్ ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గృహహింస కేసులో 55 ఏళ్ల మహిళకు అనుకూలంగా ఈ తీర్పు వచ్చింది.



తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, తనపై మూడు పెంపుడు శునకాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలుపుతూ భర్త నుంచి నెలకు రూ.70.000 మనోవర్తి ఇప్పించాలని ఆమె కోర్టును కోరారు. తన నుంచి విడిపోయిన భర్త బెంగుళూరులో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. వ్యాపారంలో నష్టాలు వచ్చాయని భర్త చెప్పినా, ఆ వాదాన్ని బలపరిచే పత్రాలు చూపించలేకపోయారు కాబట్టి, నెలకు రూ.50,000 మనోవర్తి ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. 1986లో పెళ్లిచేసుకున్న ఈ జంటకు 2021లో మనస్పర్ధలు రావడంతో భర్త తన భార్యను బెంగళూరు నుంచి ముంబయికి పంపేశాడు. ఆ సందర్భంలో ఇచ్చిన హామీ ప్రకారం తన భర్త మనోవర్తి చెల్లించడంలేదని భార్య ఆరోపించారు. తనకు వేరే ఆదాయం లేదని, మనోవర్తి మీదే తాను, తన శునకాలు బతకాలని కోర్టుకు విన్నవించుకున్నారు. మనోవర్తిని భార్యకైతే చెల్లించాలి కానీ పెంపుడు కుక్కలకు అవసరం లేదని భర్త వాదించాడు. ఈ వాదాన్ని కోర్టు తోసిపుచ్చింది.

# ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ ఇక ప్రైవేటుపరం

## మన చోటాభాయ్‌కి వేలంపాట తప్పదా?



**శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛోటా భాయ్‌గా పేరుపొందిన చిన్న రాకెట్ సాంకేతికతను వేలం ద్వారా ప్రైవేట్‌కు బదిలీచేస్తుందా? ఇటీవల కొందరు ఇస్రో సీనియర్ అధికారులు దీన్ని ధ్రువీకరిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి)ని ప్రైవేటు పరిశ్రమకు బదిలీ చేసేందుకు నిర్ణయించినట్లు ఇస్రోకు చెందిన ఒక అధికారి ఇటీవల చెప్పడం విశేషం. 500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు వాణిజ్యపరంగా కూడా ఈ తరహా చిన్న రాకెట్లు ఉపయోగపడుతున్నాయి. ఇందుకోసమే ఇటువంటి రాకెట్లను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇప్పటికి రెండుసార్లు శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించింది. ఇందులో తొలి ప్రయోగం విఫలమైంది. 2022ఆగస్టులోజరిగిన ఆ ప్రయోగం రాకెట్‌లోని రెండవ దశ విడిపోయే సమయంలో ఎక్విప్‌మెంట్‌బే డెక్‌పై కొద్దిసేపు ఏర్పడిన కంపనం కారణంగా విఫలమైంది. ఆ లోపం తర్వాత లోతైన విశ్లేషణ చేసి ఇస్రో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఎస్ఎస్ఎల్‌వి రెండవ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగంలో ఇఓఎస్07 ఉపగ్రహంతో పాటు అమెరికా సంస్థ అంటారిస్ యొక్క జానస్1 ఉపగ్రహాన్ని, చెన్నైకి చెందిన స్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్స్ యొక్క ఆజాది శాట్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల వృత్తాకార భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఎస్ఎస్ఎల్‌వి 10 కిలోల నుంచి 100కిలోల బరువున్న అతి సూక్ష్మ మరియు సూక్ష్మ ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టే లక్ష్యంగా అభివృద్ధి చేయబడింది. చిన్న చిన్న ఉపగ్రహాలను అభివృద్ధిపరిచి కక్ష్యలోకిపంపే వ్యాపార సంస్థలు రాకెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆన్ డిమాండ్ ప్రాతిపదికన ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ ఉపగ్రహ ప్రయోగ వాహనం యొక్క సాంకేతికతను బిడ్డింగ్ ద్వారా ప్రైవేటు రంగానికి బదిలీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

మేము పూర్తిగా ఎస్ఎస్ఎల్ విని ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తాం, కేవలం తయారీ మాత్రమే కాదు, పూర్తి సాంకేతికతను బదిలీ చేస్తామని ఒక ఇస్రో అధికారి పేర్కొన్నారు. విజయవంతమైన ప్రయోగాలతో నమ్మదగిన రాకెట్‌గాపేరుపొందిన పిఎస్ఎల్‌వి (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) లను నిర్మించడానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మరియు లార్సెన్ అండ్ టూబ్రోల కన్సార్టియంకు ఇస్రో గత సంవత్సరం కాంట్రాక్టు ఇచ్చి ఉంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ సేవల వలన మన దేశీయ అంతరిక్ష పరిశ్రమ 2025నాటికి ఇంకాబాగా అభివృద్ధి చెందు తుందని ఒక వైపు భావిస్తుండగా, ఈ ప్రైవేటుపరం చేయడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇస్రో ఇప్పటికి శాటిలైట్ లాంచ్ వెహికల్-3 (ఎస్ఎల్‌వి3) అడ్వాన్స్‌డ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి), జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి)మరియు ఎల్‌విఎం3 (లాంచ్ వెహికల్‌మిషన్3) తర్వాత అభివృద్ధి చేసిన ఉపగ్రహవాహకరాకెట్లలో ఎస్ఎస్ఎల్‌వి6వది. ఇందులో ఎస్ఎల్‌వి3, ఎఎస్ఎల్‌వి ఇప్పుడు వాడుకలో లేవు.



# మారుతి సుజుకి ఇన్విక్టో విడుదల

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ఇండియలో నెంబర్ 1 మారుతి సుజుకీ డీలర్ వరుణ మోటార్స్ బంజారాహిల్స్‌లో కొత్తగా ఇన్విక్టో తొలి కారును విడుదల చేసింది. మారుతి సుజికి రీజినల్ మేనేజర్ అమిత్‌కుమార్‌సింగ్ సమక్షంలో సినీ నటుడు డాక్టర్ ఎస్ సుందర్శన్ ఈ కొత్త ఇన్‌విక్టో తొలి కారును విడుదల చేశారు. మారుతి సుజుకి ఇన్‌విక్టో న్యూ ఎరా లగ్జరీ ప్రారంభ ధర 24.79 లక్షల రూపాయలుగా నిర్ణయించారు. మారుతి సుజుకి ప్రీమియం చానల్ నెక్సా హారిజన్స్‌ను విస్తరిస్తుంది. నెక్సా ప్రీమియం యొక్క ప్రమాణాలకు అనుగుణంగా ఇన్విక్టో రూపొందిందని ఒక ప్రకటనలో తెలిపారు. నెక్సా సిగ్నేచర్ డిజైన్ ఫిలాసఫీ ఆఫ్ క్రెడ్డెజ్డ్ ఫ్యూచరిజమ్‌ను లగ్జరీ ఇన్విక్టోకు అనుసంధానిస్తారు. అధునాతన డిజైన్, అధునాతన కలయికతో కలిగి ఉంది. విలువైన వినియోగదారుల కు నిరంతరాయ సౌకర్యాలను కల్పించేందుకు సాంకేతిక పరిజ్ఞానం, ఆచరణీయ ఉపకరణాలు ఉపయోగించబడ్డాయి. భద్రత కోసం కొత్త వినియోగదారుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం తోపాటు, వారి భద్రత కోసం కొత్త ప్రమాణాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. క్రియాశీల మరియు నిష్క్రియాత్మక భద్రత యొక్క సమగ్ర పరిధి నెక్సా సేఫ్టీ షీల్డ్‌లో భాగంగా ఈ ఫీచర్లు ఇన్విక్టోలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వరుణ్ నెక్సా డైరక్టర్ డికె రాజు, తెలంగాణ ఏరియా జీఎం సేల్స్ వెంకట్, బంజారాహిల్స్ వరుణ్ నెక్సా బ్రాంచ్ హెడ్ శ్రీనివాస్, ఆర్టీఓ రామ్‌చందర్, హెచ్‌డిఎఫ్‌సి రీజనల్ సేల్స్ మేనేజర్ వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చాక

# సంపద సృష్టిస్తాం, సంక్షేమం సాధిస్తాం..



### ఎపికి విభజన నష్టం కంటే వైఎస్సార్సీతో జరిగిన నష్టం ఎక్కువ

### జల్లికట్టు కోసం తమిళనాడు ఏకమైంది.. రాష్ట్రం కోసం మనం కాలేమా?

### రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతా.. మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారి, రాష్ట్రం కూడ నష్టపోయిందని, కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైఎస్సార్సీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టిడిపి అధినేతచంద్రబాబునాయుడు అన్నారు. సిఎం జగన్ మూర్ఖపు నిర్ణయాలకు రాష్ట్రం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. జగన్ తన అసమర్థతతో పోలవరంను, కక్షతో అమరావతిని నాశనం చేశారని అన్నారు.. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అన్నారు.. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా పరమైన వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టిడిపి నిర్వహించబోయే కార్యక్రమాలపై తన ఆలోచనలను పంచుకున్నారు..

**మహిళ జీవితాలు మార్చేలా మహాశక్తి':**
మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తోందని, మహిళలకు ప్రకటించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల14న పార్టీకార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.. బస్సులు, కార్లు ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు పర్యటనలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్‌టుడోర్ ప్రచారం ఉంటుందని అన్నారు. అన్ని అంశాలు చర్చించి మహిళలకు సంబంధించిన 'తల్లికి వందనం', 'మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం', 'ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్టు తెలిపారు. ఇవి మహిళల జీవితాల్లో వారి కుటుంబల్లో పెనుమార్పులు తెస్తాయని అన్నారు.. ఆయా పథకాల అమలు ప్రభావాన్ని, ఫలితాలను వివరించారు. మహిళలకు ఇపుడు ప్రకటించిన పథకాలేకాకుండా ఇంకా ఏం చేయవచ్చు,, అనే విషయంలో కూడ ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. దసరా రోజున పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**సవాళ్లను అధిగమించి, సంపద సృష్టిస్తాం.. సంక్షేమం చేసాం**
వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంసం కారణంగా టిడిపి అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక సవాళ్లు ఉంటాయని, అయితే తనకున్న బ్రాండ్‌తో పాలసీ లతో వేగంగా సంపద సృష్టిచేస్తామని అన్నారు.. తద్వారా మెరుగ్గా సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. సోలార్ విద్యుత్‌ను సమర్ధవంతంగా వినియోగించుకుంటే విద్యుత్ చార్జీలన తగ్గించవ చ్చని తాను గతంలో ప్రణాళికలు రచించి,వాటిని అమలు చేశానని అన్నారు. అందుకే గత ఐదేళ్ల పాలనలో తాము విద్యుత్ చార్జీలను పెంచలేదని అన్నారు. ఇపుడు 50వేల కోట్ల రూపాయల మేర విద్యుత్‌చార్జీల భారం పడటానికి కారణం జగన్ ప్రభుత్వ విధానాలు కాదా? అని ప్రశ్నించారు.. సోలార్ ఎనర్జీ విషయంలో అమెరికా వ్యాపారవత్తే ఎలాన్ మస్క్ సూచనలకు అనుగుణంగానే తాను సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వ హయాంలో ప్రోత్స హించినట్టు తెలిపారు.

**కక్షపూరిత రాజకీయాలతో రాజధాని లేని రాష్ట్రం:**
ఒక విజన్‌తోనాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని, ఆ ఫలితాలు మన కళ్లముందు ఉన్నాయని అన్నారు. అలాంటి రాజదాని మనకు ఉండాలని ఉండాలని, పెట్టుబడులకు ఉద్యోగాల కల్పనకు కేంద్రం కావాలని తాను అమరావతిని తలపెట్టినట్టు చెప్పారు.అయితే జగన్ తన కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. దీని వల్ల నష్టపోయింది ప్రజలు, రాష్ట్రం కాదా?అని ప్రశ్నించారు.. ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు జగన్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.. ఇపుడు రాజధాని కేసు డిసెంబర్‌కు వాయిదా పడిందని, అది ఎపుడు తేలుతుందో తెలీదు అని అన్నారు. ఈ కారణంగా 5 ఏళ్లపాటు రాజధాని లేకుండా చేసిన పాపం జగన్‌దే అని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్మూల ప్రాంతంలో కూడ ఎకరం అమ్మితే రూ.50లక్షలు వస్తుందని, కానీ నేడు ఎపిలో 10 ఎకరాలు అమ్మినా ఆ సొమ్ము వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఒక కియా పరిశ్రమ తెలస్తే అక్కడ భూముల రేట్లు పెరిగాయి, సంపద సృష్టి అంటే ఇదే కదా అని అన్నారు. ఒక మూర్ఖుడి నిర్ణయానికి తెలుగు జాతి బలి అవ్వాలా?, దీనిపై జనం మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు.. తాను ఈ వ్యాఖ్యలు జగన్‌పై ఉక్రోషంతో చేయటం లేదని, జరుగుతున్న నష్టం వల్ల ఆవేదనతో ఉంటున్నానని చంద్రబాబు అన్నారు.

**పోలవరం పాపం.జగన్‌దే:**
రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును జగన్ తన అసమర్ధతతో నాశనం చేశారని చంద్ర బాబు అన్నారు.. పోలవరం పూర్తి అయ్యి ఉంటే రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు నీరు అందేదని అన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా తాను ప్రతిపాదించిన ప్రణాళికను చేపట్టి ఉంటే నీటి కరువు అనేది ఉండేది కాదన్నారు. అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి, నీటిని నింపిఉంటే, వర్షాభావాన్ని సల భంగా అధిగమించవచ్చని అన్నారు.. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసుకుందని, ఎపి మాత్రం పోలవరంను పూర్తిచేయలేకపోయిందని అన్నారు.

**జగన్ తాజా దోపిడీ..అనంతపురం లేపాక్షి హాబ్:**
జగన్ దోపిడీకి హద్దేలేకుండా పోతోందని, ఇసుక, మద్యం, గనులు దోచుకుంటున్నా జగన్‌కు చాలలేదని అన్నారు. కృష్ణపట్నం, గంగవరం, దస్‌పల్లా భూములు ..ఇలా అన్నింటిలోనూ జగన్ అవినీతికి పాల్పడ్డారని అన్నారు.. ఇది చాలదు అన్నట్టు 8వేల ఎకరాల భూములను మింగేశారని అన్నారు. బెంగళూరు ఎయిర్‌పోర్టుకు దగ్గర్ల 8వేల ఎకరాలు అంటే కనీసం 10 నుంచి 20 వేల కోట్ల రూపాయల ఆస్తి అన్నారు.. ఈస్థాయి అవినీతికి పాల్పడ్డవారిని మీడియా కూడ గట్టిగా ప్రశ్నించాలని చంద్రబాబు అన్నారు.

**పెద్దనోట్లు రద్దుచేయాలి:**
ఎన్నికల్లో నోట్ల పంపిణీకి, అక్రమాలకు చెక్ పెట్టాలంటే పెద్దనోట్ల రద్దు జరగాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఎందుకు ఈవిషయంలో మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. జగన్ లాంటి వాళ్లను అడ్డుకోవాలంటే ఈ తరహా సంస్కరణలు రావాలి అని అన్నారు.

**నకిలీ ఓటర్లపై పోరాటం**
రాష్ట్రంలో దొంగ ఓట్ల వ్యవహారంపై పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. దొంగ ఓట్లపై కూడ వైఎస్సార్సీ ఎదురుదాడి చేస్తోందని, ఆ పార్టీకి అది ఒక్కటే తెలుసని చంద్రబాబునాయుడు అన్నారు. ఈవిషయంలో ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడ వదిలేది లేదన్నారు. ఓట్ల అక్రమాలను అడ్డుకోకపోతే కేంద్ర ఎన్నికల సంఘం కూడ తన నిబద్ధతను కోల్పోతుందని అన్నారు.

**వాలంటీర్లలో పొలిటికల్ పనులా?:**
రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ తప్పుడు పనులకు, రాజకీయ వ్యవహారాలకు పనిచేయటాన్ని చంద్రబాబు తప్పపట్టారు. వాలంటీర్లు అంటే ప్రభుత్వ సొమ్ముతో జీతం తీసుకుంటున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ, రాజకీయ పార్టీకి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్లు ఎలా సేకరిస్తారని, దీన్ని సహించేది లేదని అన్నారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లు సేకరించటం, దాన్ని రాజకీయ పక్షాలతో పంచుకోవటం అత్యంత ప్రమాదకరం అని అన్నారు.. వాలంటీర్ల సేవలను గౌరవిస్తామని, కానీ వాలంటీర్లు వైకాపా కార్యకర్తల్లా పనిచేస్తాం , ప్రజలపై నిఘా పెడతాం అంటే సహించబోమని అన్నారు.

**రాష్ట్రమే నాకు ఫస్ట్:**
వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు ఉంటుందా? అని చిట్‌చాట్‌లో మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు.. తాను ఇపుడు పొత్తుల గురించి ఏమీ చెప్పలేనని, తనకు రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాలే ఫస్ట్ అని చంద్రబాబు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిన సమయంలోతాను తిరిఇ దాన్ని గాడిన పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ పొలిటీషయన్‌గా అది తన బాధ్యత అని అన్నారు. ఒక వేళ ఆ పని తాను సమర్ధవంతంగా చేయలేకపోతే తర్వాత ఆ బాధ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చంద్రబాబు అన్నారు.

**పద్మవిభూషణ్‌కు ఇచ్చేగౌరవం ఇదేనా?**
జగన్ తనను ప్రశ్నించినవారిపై దాడులుచేయటమే విధానంగా పెట్టుకున్నారని అన్నారు. పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసి దాడి చేస్తున్నారని, తాను అడిగితే కూడ అదే తీరున వ్యవహరించారని అన్నారు. తాను అడిగాననే ప్రజావేదికను కూల్చివేశారని, తాను ఉంటున్నాను అని అద్దె ఇంటిపై అవినీతి ఆరోపణలు చేసి తనకు మరక అంటించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను మీడియా సంస్థగా ప్రశ్నిస్తుందనే అక్కసుతోమార్గదర్శిపై కేసులు పెట్టారని అన్నారు.. మార్గిదర్శి చందాదారులకు నోటీసులు ఇవ్వటం ఏంటని అన్నారు. అసలు వారిని ప్రశ్నించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. తన వేధింపులకు సహకరించాలని అధికారులపై జగన్‌ఒత్తిడి తెస్తున్నారని, ఇందులో భాగంగానే సిఐడి చీఫ్ సంజయ్ అనారోగ్యం పాలయ్యారని అన్నారు.

అధికారులు భయంతో నిబంధనలకు విరుద్ధంగా జగన్ కోసం పనిచేస్తున్నారని అన్నారు.దాదాపు 2 గంటల పాటు సాగిన ఈ చిట్‌చాట్‌లో మీడియా అనేక ప్రశ్నలకు చంద్రబాబునాయుడు సమాధానాలు ఇచ్చారు. మీడియా కేసులకో, ఒత్తిళ్లకో భయపడితే , రాష్ట్రానికి నష్టం చేసిన వాళ్లు అవుతారని చంద్రబాబు అన్నారు.

# రూ.70 వేల కోట్లకు తగ్గిన డిస్కంల బకాయిలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) నుండి రావాల్సిన బకాయిలు తగ్గుముఖం పట్టాయి. విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 1,39,747 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉండగా, 69.790 కోట్ల రూపాయల చొప్పున వసూలు అయి ప్రస్తుతం అవి 69,957 కోట్ల రూపాయలకు తగ్గాయి. విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి వెల్లడించిన వివరాల ప్రకారం నెలవారీ సర్ చార్జ్‌కు లోబడి ప్రస్తుత వాయిదా మీరిన బకాయిలను ఆయా రాష్ట్రాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ బకాయిలను తీర్చడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి రుణాలు పొందే వెసులు బాటును కేంద్రం కల్పించింది.

కాగా విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఆర్థిక క్రమశిక్షణను తీసుకువచ్చేందుకు కేంద్రం కార్యాచరణను రూపొందించి వాటిని అమలు చేస్తోంది. ఇదే సమయంలో పంపిణీలో జరుగుతున్న నష్టాలను తగ్గించడం, ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలను పొందడానికి, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను మిషన్ మోడ్‌లో ఏర్పాటు, ఇంధన ప్రవాహాల ఆటోమేటిక్ కొలత, శక్తి అకౌంటింగ్, మానవ ప్రమేయం లేకుండా ఆడిటింగ్ చేయడం వంటి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటరింగ్, అనుబంధ అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో పాటు, ఫీడర్, పంపిణీ ట్రాన్స్ ఫార్మర్ స్థాయి వద్ద ఏర్పాటు చేసే వ్యవస్థ, అధిక నష్టాన్ని గుర్తించే కార్యక్రమాలను అమలు చేస్తోంది. కాగా విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన మార్పులు కారణంగా దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ లభ్యతలో పెరుగుదల చోటు చేసుకుంది. ఫలితంగా దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ లభ్యత సగటున 12.5 గంటల నుండి 22.5 గంటల నుండి 22.5 గంటలకు పెరిగింది. ఈ కాలంలో 185 గిగావాట్ల సామర్థ్యం జోడించబడి విద్యుత్ లోటు నుండి మిగులు వైపునకు దేశాన్ని తీసుకెళ్లింది. అలాగే దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన (డిడియుజిజెవై), ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐపిడిఎస్) కింద పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంతో అవి సత్ ఫలితాలను ఇచ్చాయి. ఇంకా 2,900 కంటే ఎక్కువ సబ్ స్టేషన్ల నిర్మాణం, మరో 3,900 కంటే ఎక్కువ సబ్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. వీటితో పాటు 8,50,000 సర్క్యూట్ కిలోమీటర్స్ (సికెటి కెఎంఎస్) హైటెన్షన్ (హెచ్‌టి), లోటెన్షన్ (ఎల్‌టి) లైన్లు, 7,50,000 ట్రాన్స్‌ఫార్మర్లు, 1,12,000 సర్క్యూట్ కిలోమీటర్స్ మేర వ్యవసాయ ఫీడర్లను ఏర్పాటు చేశారు. వీటన్నింటి ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లభ్యత 2014లో 12.30 గంటల నుండి ప్రస్తుతం 22.30 గంటలకు ఇది పెరుగుదల చోటు చేసుకుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే పట్టణ ప్రాంతాల విషయానికి వస్తే జాతీయ సగటు లభ్యత 23.30 గంటలకు చేరడం విశేషం. కాగా జాతీయ మొత్తం సాంకేతిక, వాణిజ్య (ఎటి అండ్ సి) నష్టాలు 22 శాతం నుండి 16.5 శాతానికి తగ్గాయి. ఇవే కాకుండా యావరేజ్ కాస్ట్ ఆఫ్ సప్లై (ఎసిఎస్), మరియు యావరేజ్ రెవెన్యూ రిలీజ్డ్ (ఎఆర్ఆర్) మధ్య వ్యత్యాసం యూనిట్‌కు 60 పైసల నుండి 15 పైసలకు తగ్గింది. ఇది కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన సంస్కరణల చర్యలను దేశంలోని వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు అమలు చేయడంతో ఎటి అండ్ సి, ఎసిఎస్, ఎఆర్ఆర్‌ల మధ్య గ్యాప్ తగ్గేందుకు అవకాశం ఏర్పడింది.

> 22 నుండి 16.5 శాతానికి చేరిన నష్టాలు
>
> గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన విద్యుత్ లభ్యత
>
> పట్టణాల్లో జాతీయ సగటు లభ్యత 22.5 గంటలు

## ఎపిలో ఆలయ అర్చకులకు

# ఇక 'నో' రిటైర్మెంట్

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో భూముల కుంభకోణంపై మరో మారు విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నట్లు ఏపీ సమాచార,పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేసారు. ఏపీ మంత్రి మండలి సమావేశా లను ఆయన బుధవారం మీడియాకు వివరిస్తూ విశాఖ ల్యాండ్ స్కామ్‌కు సంబంధించి సిట్ ఇచ్చిన నివేదికను మంత్రి మండలి ఆమోదించిందన్నారు, దేవాలయాల్లో అర్చకులకు శాశ్వతంగా పనిచేసే అవకాశం కల్పించామన్నారు.వారికి ఇక ఉద్యోగ విరమణ ఉండదన్నారు.అందుకు అనుగుణంగా చట్టాన్ని సవరించనున్నామన్నారు.దీంతో పాటు కొన్ని ఆలయాల అర్చకులకు వేతనాలు పెంచుతా మన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసా మన్నారు. అంతేకాకుండా ఈ విభాగంలో పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిఎం జగన్ ప్రతిపాదించిన తీర్మానాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టరుల పోస్టులను ఏర్పాటు చేస్తామ న్నారు. ఎపి లోని అయిదు కొత్త వైద్య కళాశాలల్లో 706 పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బోధన కోసం 480 పోస్టుల భర్తీచేస్తామన్నారు. ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.సున్నా వడ్డీ కింద రూ.1,350కోట్లు, జగనన్న విదేశీ విద్య తదితర పథకాలకు ఆర్థిక సాయం అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు,

# నా మెలొడీ ఎప్పటికీ మారదు..



**తమిళంలో తాజాగా సంచలనం సృష్టించి మామన్నన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు నాయకుడుగా రానుంది.. ఇందులో ఉదయనిధి స్టాలిన్,వడివేలు, ఫహాద్ ఫాజిల్, కీర్తిసురేష్ ప్రధాన పాత్రలు పోషించారు.. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు.. ఏఆర్‌రెహమాన్ సంగీతం అందించారు.. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈసినిమా తెలుగులో జూలై14న విడుదల అవుతోంది.. ఈసందర్భంగా తెలుగు మీడియాతో ఏఆర్ రెహమాన్ ముచ్చటించారు..**

**నాయకుడు..కథ మీదగ్గరకు ఎలా వచ్చింది? ఎవరు మిమ్మల్ని సంప్రదించారు?**

తొలుత ఉదయనిధి స్టాలిన్‌గారు నన్ను సంప్రదించారు.. నాయకుడు సినిమాకు సంగీతం అందించాలని అడిగారు.. ఆ తర్వాత నేను కథ విన్నాను.. నాకు చాలా ఆసక్తికరంగా అన్పించింది.. నాకు నచ్చిన కథల్లో ఇదొకటి.. కథ విన్నాక సినిమా చేస్తానని చెప్పాను.

**నాయకుడు సినిమా మీ మంచి ఏం డిమాండ్ చేసింది? ఎలాంటి మ్యూజిక్ కోరుకుంది? ప్రయోగాలు ఏమైనా చేశారా?**

దర్శకుడు మారి సెల్వరాజ్ ఇంతకు ముందుతీసిన తీసిన సినిమాలు పవర్‌ఫుల్‌గా ఉంటాయి.. గత సినిమాలకు భిన్నంగా ఈ సినిమాను తీయాలనుకున్నారు.. ఈ కథకుమరింతమాస్ అప్పీల్ ఇచ్చారు.. సంగీతం ఎక్కువ మందికి చేరువ అయ్యేలా ఉండాలనుకున్నారు.. ప్రయోగాలు,కొత్తగా అంటే.చాలా రోజుల తర్వాత నేను జానపద తరహాలో గీతాలుచేశాను. మ్యూజిక్ రాయల్‌గా ఉండాలనుకున్నా.

**ఉదయనిధి స్టాలిన్ మీ జానపద గీతాలను ఎలా డ్యాన్స్ చేశారనిఅన్పించింది?**

షూటింగ్ స్టార్ట్‌చేయటానికి నెల ముందు నా దగ్గరకు వచ్చారు.. తొలుత ఒక పాట చాలు అన్నారు. నేనూ ఒక పాట ఇచ్చాను.. మిగతా పాటలకు షూటింగ్ చేశాక, బాణీలు అందించాను.. ప్రతి పాటకు ఒక అర్థం ఉంటుంది..

**మీరు ఎంజాయ్ చేసినట్టు ఉన్నారు.. జివ్వు జివ్వు పాటకు డ్యాన్స్‌కూడ చేశారు?**

నవ్వుతూ.. ఆ పాటకు ఫన్ టచ్ ఇవ్వాలని అనుకున్నా.. సాంగ్ సిట్యువేషన్ మెచ్యూర్‌గా ఉంటుంది.. మాస్ అండ్ ఫన్ టచ్ కోసం అలా చేశా.

**నాయకుడు సినిమా సంగీతం గురించి ఏం చెబుతారు?**

ఉదయనిధి స్టాలిన్, మారి సెల్వరాజ్, ఇద్దరితో మొదటిసారి నాయకుడు కోసం పనిచేశా.. ఈ కథ చాలా స్ఫూర్తివంతంగా ఉంటుంది. ఇదొక టఫ్ సబ్జెక్టు. బాగా డీల్ చేశారు. నాయకుడులో తండ్రీ కుమారుల మధ్య అనుబంధం ఉటుంది. రాజకీయం ఉంటుంది.

**నేపథ్య సంగీతానికి ఎంత స్కోప్ ఉంటుంది?**

చాలా ఉంది.. నేను 20శాతం ఎక్స్‌పెక్ట్‌చేశా.. కానీ 80శాతం ఉంది.. నేపథ్య సంగీతం బాగా వచ్చింది.

**నాయకుడు సంగీతానికి మీకు బెస్ట్ అప్రీషియేషన్ ఎవరి నుంచి వచ్చింది?**

పాటలు చాలా మందికి నచ్చాయి.. సినిమాలో ఏడు పాటలు ఉన్నాయి.. ఒక్కొక్కరు ఒక్కో పాట గురించి మాట్లాడారు.. ఒక్కటి కాంప్లిమెంట్, అప్రీషియేషన్ అని చెప్పలేను.

**సంగీతంలో ఎప్పటికపుడు కొత్త మార్పులు వస్తున్నాయి.. మీ థాట్ ప్రాసెస్ ఎలా ఉంటుంది?**

ఎన్ని మార్పులు వచ్చినా నా మెలొడీ ఎప్పటికీ మారదు.. వైబ్రేషన్ కొంచెం ఛేంజ్ అవుతుంది.. కానీ మెలొడీ, లిరిక్ ఎపుడూసేమ్.. గత 35,40 ఏళ్లుగా సేమ్ ఉంది.. రోజా నుంచి నా ఫార్ములా మైండ్ సెట్ ఒక్కటే.. సాంగ్ సింపుల్, క్యాచీగా ఉండాలి.. బీట్ చేంజ్ అవుతుంది.. మిక్సింగ్ చేంజ్ అవుతుంది.. నా కోర్ కాన్సెప్ట్,మ్యూజిక్ కంపోజిషన్ థాట్ ప్రాసెస్ సేమ్ ఉంటుంది.. ప్రేక్షకుల్లో సమాజంలో మార్పులు వచ్చాయి.. సంగీతంపై ఆ ప్రభావం ఉంటుంది.

**ఆస్కార్ అవార్డుకు ముందు, తర్వాత అని రెహమాన్‌లో ఎటువంటి మార్పులు వచ్చాయని అడిగితే ఏం చెబుతారు?**

నేను సేమ్ అండి.. నాలో మార్పు ఏమీ రాలేదు. అయితే ప్రపంచంలో మనకు ఇచ్చే గౌరవం పెరిగింది. అమెరికా, యూరప్ దేశాల్లో ఎక్కువ మందికి తెలిసింది.


# మలయాళంలోకి అడుగుపెట్టిన మైత్రీ మూవీ మేకర్స్....

స్టార్ హీరోలతో అనేక బ్లాక్‌బస్టర్లను అందించిన టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇపుడు మలయాళంలోకి అడుగుపెట్టింది.. మిన్నల్ మురళి, తల్లుమల,2018 చిత్రాలతో వరుస విజయాలు సాధించిన మలయాళ స్టార్ బోవినోద థామస్‌తో నడికర్ తికం అనే భారీ బడ్జెట చిత్రాన్ని నిర్మించనుంది... సంచలన విజయం సాధించిన డ్రైవింగ్ లైసెన్స్‌ను రూపొందించిన లాల్ జూనియర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ తమ మొదటి



మలయాళ చిత్రాన్ని గాడ్‌స్పీడ్‌తో కలిసి నిరిృంచనుంది.. నవీన్‌యెర్నేని,, వై.రవిశంకర్, అల్లన్ అంటోని, అనూప్ వేణుగోపాల్ ఈచిత్రానికి నిర్మాతలు. ముహూర్తం వేడుక బుధవారం ఘనంగా జరిగింది.. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడ ఇవాళ కొచిచలో ప్రారంభమైంది.. ఈసినిమాను 120 రోజులపాటు వివిధ లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ఇందులో టోవినో థామస్ అనేక సవాళ్లతోకూడిన సూపర్‌స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నారు. సౌబిన్ షాహిర్ బాల పాత్రలో కన్పించనుండగా, భావన కథానాయికగా నటిస్తోంది.

# 'మహావీరుడు'కు మాసమహారాజా వాయిస్ ఓవర్



శివ కార్తికేయన్ హీరోగా మండేలా ఫేమ్ మడోన్‌అశ్విన్ దర్శకత్వం వహించిన హిలేరియస్ పొలి టికల్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు.. ఈనెల 14న థియేటర్లలో విడుదల కానుంది.. ఆదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్నిశాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మించారు.. విడుదల తేదీ సమీపించటంతో మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు. ఈచిత్రానికి మాస్ మహారాజా రవితేజ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్టు మేకర్స్ ప్రోమోద్వారా తెలిపారు.. శివకార్తికేయన్ కష్టమైన పరిస్థితలో ఉన్నపుడు అతను ఏదో ఒక ప్రత్యేక శక్తి నుంచి గైడెన్స్ కోరుతున్నట్టుగా ఆకాశం వైపు చూస్తాడు. అపుడు ఓ పవర్‌లో ధైరమే జయం అంటూ రవితేజ వాయిస్ విన్పించటం ఆసక్తికరంగా ఉంది.. ఈనెల 14 నుంచి మహావీరుడు, ధైర్యమే జయం అని శివకార్తికేయన్ ట్వీట్ చేశారు. భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నారు. ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది.

# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'



రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్లుగా డిఫరెంట్ యాంగిల్ లవ్‌స్టోరీగా కృష్ణగాడు అంటే ఒక రేంజ్ సినిమా రూపొందుతోంది.. సరికొత్త కథ, కథనంతో నేటితరం ఆడియెన్స్ కోరుకునే అన్ని అంశాలు పొందుపరుస్తున్నట్టుగా ఈసినిమాను గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు.. శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు..ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఆగస్టు 4న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమాయూత్ ఆడియెన్స్ మెప్పు పొందుతుందని నమ్మకంగా ఉన్నారు మేకర్స్.. రియాలిటీకి దగ్గరగా ఉండే కథతో రాబోతున్న ఈసినిమాలోకామెడీ, రొమాన్స్, యాక్షన్ అన్ని జానర్లను టచ్ చేయబోతున్నారు. పల్లెటూరి వాతావరణాన్ని చూపిస్తూ యువ హృదయాల మనసు దోచేలా ఈ మూవీలోని సన్నివేశాలు ఉండనున్నాయని తెలిసింది.



న్యూ ఫొటో షూట్ ప్రగ్యాజైస్వాల్

# 'ఖుషి' నుంచి 'ఆరాధ్య' గీతం

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం ఖుషి.. ఇప్పటికే ఈసినిమాపై మంచి హైప్ ఏర్పడింది.. ఫస్ట్‌సింగిల్ నా రోజా నువ్వే... అంటూ ప్రేమికులం దరినీ కట్టిపడేశారు. ఇపుడు ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదల చేశారు. ఆరాధ్య అంటూ సాగే ఈప పాట ఇపుడు ప్రేమికుల గీతంగా నిలిచిపోయేలా ఉంది.. ఆరాధ్య అంటూ సాగే ఈపాటను శివ నిర్వాణ తెలుగులోరాయగా, తమిళంలో మదన్‌కార్కి సాహిత్యం అందించారు.




తెలుగు, తమిళంలో సిద్ శ్రీరామ్, చిన్మయి ఆలపించారు. ఈ పాటలో సమంత, విజయ్ దేవరకొండ కెమిస్ట్రీ మరింతగా హైలెట్ అవుతుంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలోని పాటకు మ్యూజిక్ లవర్స్ అంతా ఫిదా కానున్నారు. సెప్టెంబర్ 1న ఈసినిమాను తెలుగులో పాటు తమిళ, మలయళ, కన్నడ, హిందీ భాషల్లో ఈసినిమాను విడుదల చేయబోతున్నారు.

# 'హరోం హర' ఉడిపి షెడ్యూల్ ప్రారంభం



హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం 'హరోం హర'. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వార దర్శకత్వంలో ఎస్‌ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబు బర్త్‌డే కానుకగా విడుదలైన హరోం హర ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈచిత్రం కీలక షెడ్యూల్ తాజాగా ఉడిపిలో ప్రారంభమైం ది.. 30 రోజులపాటు జరిగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో ఉడిపి పరిసరాల్లో చిత్రంలోని కీలక సన్నివేశా లను చిత్రీకరించనున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 22న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదలకానుంది.

# లైకా ప్రొడక్షన్స్ రజనీకాంత్ 'లాల్ సలాం' షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్టు లాల్ సలాం.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తున్న ఈచిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్టు చేస్తున్నారు.. ముంబై డాన్ మెయిద్దీన్ బాయ్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తుండటం విశేషం.. రజనీకాంత్ కీలకపాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో విష్ణువిశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమాలో రజనీకాంత్ మొయిద్దీన్ అనే పవర్‌ఫుల్



పాత్రలో కన్పించనున్నారు. ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది.. ఈ విషయాన్ని చిత్ర దర్శకురాలు ఐశ్వర్య రజనీకాంత్ తన సోషల్‌మీడియా ద్వారా తెలిపారు. మీతో సినిమా చేయటం ఓఅద్భుతం.. నాన్నా... మీరుఎపుడూ నటనతో మ్యాజిక్ చేస్తుంటారు.. లాల్ సలాం.. లో మెయిద్దీన్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి అని పేర్కొనానరు. రజనీకాంత్ సహా ఎంటైర్ యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఆమె షేర్ చేశారు. ఈసందర్భంగా లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు మాట్లాడారు. మా బ్యానర్‌లో రజనీకాంత్‌గారు నటించటం మాకెప్పుడూ గర్వకారణంగానే ఉంటుంది.. లాల్ సలాం సినిమాలో ఓ కీలకపాత్రలో నటించాలని ఆయన్ని రిక్వెస్ట్ చేయగానే వెంటనే చేస్తానని అన్నారు. ఆయన్ని ఓ పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారని అన్నారు. ఐశ్వర్యా రజనీకాంత్‌గారు పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో ఈ మూవీలో రజనీకాంత్‌గారి పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తిచేశారని , త్వరలోనే మరిన్ని విషయాలను తెలియజేస్తామన్నారు.

# 'బేబీ' మాస్‌కు కనెక్ట్ అవుతుంది

**ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్‌అశ్విన్ నటించిన చిత్రం బేబీ..మాస్ మూవీమేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు. సాయిరాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం జూలై 14న విడుదల కానుంది.. ఈక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

ఇప్పటి వరకు పక్కింటి అబ్బాయిలా కన్పించే సినిమాలుచేశాను.. కానీ మొదటిసారి ఓ వైడ్ రేంజ్ ఆడియెన్స్‌ను పలకరించే సినిమాతో వస్తున్నాం.. ప్రీమియర్‌షోలు కూడ హౌస్‌ఫుల్ అవుతున్నాయి .. బేబీ అనేది నా బెస్ట్ జరీ ..సెట్‌ను, షూటింగ్‌ను మిస్ అవుతున్నాను. ఈ పాత్రను పోషించగలను అని నాలో నమ్మకాన్ని సాయి రాజేష్ అన్నీ నింపారు. నా కెరీర్‌లో బేబీ ఎప్పటికి నిలిచిపోతుంది.

ప్రేమలో సంతోషం, బాధ అన్నీ ఉంటాయి.. ఆ ఎమోషన్స్ బాగా చూపించాం.. వాటికి ఆడియెన్స్ కూడ కనెక్ట్ అవుతారు. ట్రైలర్‌లో చూపించిన ఎమోషన్‌కంటే సినిమాలో మరో యాభై శాతం ఎక్కువే ఉంటుంది.. థియేటర్లో అందరూ తప్పకుండా ఎంజాయ్‌చేస్తారు. తొలిప్రేమ ఎప్పటికీ ఓ అందమైన అనుభూతి, తొలిప్రేమ అనేది పైపైన అందాన్ని చూసి పుడుతుంది... కానీ మెల్లిమెల్లిగా ప్రేమ అర్థాన్ని తెలుసుకుంటారు. దాన్నే ఈసినిమాలో చక్కగా చూపించాం.. నేను బాయ్స్ బోర్డింగ్ స్కూల్ లోనేచదివాను.. బయటకు వచ్చాక అమ్మాయిలతో మాట్లాడేందుకు రెండేళ్లు పట్టింది. తొలిప్రేమ అనేది ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది.. సక్సెస్ అయినా, ఫెయిల్ అయినా కూడ ఎప్పటికీ గుర్తుండిపోతుంది.



ప్రేమదేశం సినిమాకు బేబీ సినిమాకు ఎలాంటి సంబంధం ఉండదు.. చాలా కొత్తగా ఉంటుంది. ఫీల్‌వైజ్ చూస్తే మాత్రం ప్రేమిస్తే, 7జీ బృందావనం కాలనీ స్టైల్లో ఉంటుం ది.. ఈసినిమాలోకి ముందుగా నేను వచ్చాను.. ఆ తర్వాత వైష్ణవి, విరాజ్‌లు వచ్చారు. స్కూల పిల్లాడిలా కన్పించేందుకు కష్టపడలేదు.. కానీ డబ్బింగ్ చెప్పేటైంలో కష్టపడాల్సి వచ్చింది.. పిల్లాడిలా అన్పించేందుకు వాయిస్ తగ్గించి మాట్లాడాల్సి వచ్చింది.. ఈసినిమాకు యూత్ అంతా కనెక్ట్ అవుతారు.. మాస్ జనాలకు కూడ కనెక్ట్ అవుతుంది.. ఈ కాన్సెప్ట్ మాస్‌కు కనెక్ట్ అవుతుంది..ఈ పాత్ర కోసం ఆటో నడపటం నేర్చుకున్నాను.. ఇందులో ఆరు పాటలుంటాయి. నాకుప్రతిపాట ఇష్టమే.. సురేష్‌గారు రాసిన నాలుగు పాటలు, వాటి లిరిక్స్ అద్భుతంగా ఉంటాయి.

# 'మిస్టర్ ప్రెగ్నెంట్' రిలీజ్‌కు రెడీ

బిగ్‌బాస్ ఫేం యంగ్ హీరో సయ్యద్ సోహైల్ హీరోగా కొత్త సినిమా మిస్టర్ ప్రెగ్నెంట్.. రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని నూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఆగస్టు 18న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంలో హీరోప్రెగ్నెంట్‌గా కన్పించనున్నాడు.తెలుగు తెరపై కొత్త తరహా ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.. అవుట్‌పుట్ విషయంలో యూనిట్ సంతృప్తిగా ఉంది.. ఈచిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.



# వ్యాపారాభివృద్ధి కోసం యాప్..



వ్యాపారానికి వినియోగదారులే పట్టుగొమ్మలు. అలాంటి వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి కొనుగోళ్లపై డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్.. వంటి తాయిలాలు అందిస్తుంటాయి వివిధ సంస్థలు. అయితే ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం, కస్టమర్లను పెంచుకోవడం.. పేరుమోసిన వ్యాపార సంస్థలకు పెద్ద విషయం కాకపోవచ్చు. కానీ మధ్యస్థ, చిన్న తరహా వ్యాపారులకు తమ వ్యాపారాభివృద్ధికి తగిన సదుపాయాలు, మార్కెటింగ్ టెక్నాలీ వంటివి అందుబాటులో ఉండకపోవచ్చు. క్షేత్రస్థాయిలో ఉన్న ఈ సమస్యల్ని అర్థం చేసుకున్నారు హైదరాబాద్‌కు చెందిన శ్రీదేవిరెడ్డి. వీటికి పరిష్కారంగా తన బృందంతో కలిసి ఓ యాప్‌ను అభివృద్ధి చేశారామె. దీని సహాయంతో మర్చంట్- కస్టమర్ రిలేషన్‌షిప్‌ను పెంచుతూనే. మధ్య-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాల్ని అభివృద్ధి చేసుకోవడంలో పరోక్షంగా సహాయపడుతున్నారామె. ఈ క్రమంలో తన బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! యుఎస్‌లో ఎంబిఎ చదివాను. ఆపై మాస్టర్స్ చేసి.. 13 ఏళ్ల పాటు ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేశాను. వ్యాపారం చేయాలన్నది నా చిన్ననాటి కల! ఈ మక్కువే నన్ను యూఎస్‌నుంచి తిరిగి ఇండియాకు రప్పించింది.

**వాళ్ల ఇబ్బందులు చూశా....**

యుఎస్ నుంచి తిరిగొచ్చాక రిటైల్ బిజినెస్ చేశాను. ఈ క్రమంలో చాలామంది మధ్య స్థాయి రిటైల్ వ్యాపారులు మార్కెటింగ్ చేసే క్రమంలో, కస్టమర్లను చేరుకునే విషయంలో పలు సవాళ్లు ఎదుర్కోవడం నేను గుర్తించాను వాళ్ల ఇబ్బందులు చూశాక మార్కెటింగ్ టెక్నాలజీని సులభతరం చేయాలనిపించింది. ఇదే 'జితారా యాప్'కు తెరతీసేలా చేసింది. 2021లో ఈ యాప్‌ను ప్రారంభించా. ఇదొక లాయల్టీ స్టార్టప్. కస్టమర్లకు రివార్డులు అందించే ప్రక్రియ ద్వారా మధ్యస్థ-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంలో మా యాఫ్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో మా యాప్‌లో సభ్యులైన మర్చంట్స్ వద్ద ఓ క్యూఆర్‌కోడ్ అందుబాటులో ఉంటుంది. అదే మర్చంట్స్‌తో వారి కస్టమర్స్‌ని కలిపి ఉంచుతుంది.

**ఆ లక్ష్యంతోనే...** కస్టమర్ ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ఏదైనా కొన్నప్పుడు వారికి కొన్ని రివార్డ్ పాయింట్లు అందేలా చూస్తాం. దీంతో పాటే మళ్లీ అదే షాప్‌లో షాపింగ్ చేసి మరో వోచర్ కొనుక్కోవచ్చన్న సందేశమూ వారికి వెళ్తుంది. అలాగే ఆయా సంస్థల అందించే ఆఫర్ల గురించి కూడా తెలియజేస్తాం. తద్వారా కస్టమర్‌ని ఎంగేజ్ చేయగలుగుతున్నాం. ఫలితంగా అటు వ్యాపారులకు లబ్ధి చేకూర్చడంతోపాటు ఇటు కస్టమర్లూ సంతృప్తి పడేలా చేయాలన్నదే మా ప్రయత్నం.

**స్కాన్ చేయడమే తరువాయి....** ప్రస్తుతం మా యాప్‌లో సుమారు 250కి పైగా మర్చంట్స్ సభ్యులుగా ఉన్నారు. జితారా క్యూఆర్ కోడ్‌తో కస్టమర్ పేమెంట్ చేయగానే వారికి రివార్డ్ పాయింట్లు వెళ్లేలా ప్రోగ్రామ్ సెట్ చేశాం. వాటిని తిరిగి ఉపయోగించుకోవాలంటే కస్టమర్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అయితే ఇలా పొందిన పాయింట్లను అదే షాపులో అయితే నేరుగా వాడుకోవచ్చు. ఇతర షాపుల్లో వాడుకోవాలంటే. మా యాప్‌లోకి వెళ్లి.. ఆ పాయింట్లను వోచర్లుగా మార్చుకోవాల్సి ఉంటుంది.

**డ్యాష్‌బోర్డ్'తో....** ఏ రంగమైనా.. అది ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ (వెబ్‌సైట్/యాప్) వ్యాపారమైనా.. ఒకటి కంటే ఎక్కువ బ్రాంచీలున్న వ్యాపార సంస్థలను మే టార్గెట్ చేస్తాం. బిజినెస్ సైజ్‌ను బట్టి మా క్యూఆర్ కోడ్ పొందిన మర్చంట్స్ నెలనెలా సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు యాడ్స్, వోచర్ లిస్టింగ్ ద్వారా మాకు ఆదాయం వస్తుంది. అలాగే కొనుగోళ్లు, కస్టమర్ రిటెన్షన్‌ని పెంచడంలో మర్చంట్‌కి మేమిచ్చే డ్యాష్‌బోర్డ్ కీలకపాత్ర పోషిస్తుంది. దీని సహాయంతోనే మా వద్ద వినియోగదారులకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరుస్తాం. అలాగే ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేసుకోవడానికీ ఇది ఉపాయెగపడుతుంది. ఇక సంబంధిత మర్చంట్ తరుపున కస్టమర్లకు వివిధ సందేశాలన్నీ వాట్సాప్‌లోనే పంపిస్తాం. అలాగే వాట్సాప్ ద్వారా ఉత్పత్తుల విక్రయానికి అవసరమయ్యే క్యాటలాగ్‌ను కూడా రూపొందించి ఇస్తాం. వాట్సాప్‌లో వచ్చిన ఆర్డర్స్‌నీ ట్రాక్ చేసి చూపిస్తాం.

**కష్టమనుకోవద్దు...** ఏ వ్యాపారంలోనైనా తొందర పనికి రాదు. చిన్న లక్ష్యాలు నిర్దేశించుకొని ఓపిగ్గా వాటిని చేరుకున్నప్పుడే సక్సెస్ సాధించగలం. అలాగే ఎవరేమన్నా పట్టించుకోకుండా ముందుకెళ్లే ధైర్యం ఉన్నప్పుడే ఈ రంగంలో రాణించగలం. కష్టమనుకుంటే ఏదైనా కష్టమే. సానుకూల దృక్పథంతో ప్రారంభిస్తే ఎంత కష్టమైన పనైనా సులభంగా పూర్తి చేయచ్చు. ఎవరో రావాలి ప్రోత్సహించాలి.అని కాకుండా మనమే ధైర్యంగా ముందడుగు వేయగలిగినప్పుడు తప్పకుండా విజయం సాధజంరగలం. ❑



# అమ్మాయి కాదు.. సాంకేతిక మాయ

'ఒకే గూగుల్ అనగానే కావాల్సిన సమాచారం దొరికేయడం.. డ్రైవర్ లేని కార్లు.. చాట్‌బోట్లు.. ఏఐ ప్రతిరూపాలే! ఇన్‌ఫ్లుయెన్సర్ల రూపంలోనూ కృత్రిమ మేధ మనకు పరిచయం అయ్యింది. తాజాగా వార్తలూ చెప్పడానికి సిద్ధమైందని తెలుసా? ఏ విదేశంలోనో కాదు.. మన దేశంలోనే ! కాటన్ చీరలో.. నుదుటన బొట్టు, చెవులకు జుంకీలతో అచ్చమైన భారతీయ వనితకు ప్రతిరూపంలా ఉంది కదూ.. ఒడిశాలోని ఒక మీడియా సంస్థ యాంకర్ తను. పేరు లిసా. అయితే ఈమెకు ప్రాణమే లేదు. ఈ మాటే ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. లిసా.. కృత్రిమ మహిళా యాంకర్. ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఈ యాంకరమ్మను సృష్టించారు. అచ్చమైన అమ్మాయిలాగా కనిపిస్తూ వార్తలను గడగడా చెప్పేస్తోంది లిసా. వాస్తవానికి ఈ ఏఐ న్యూస్ యాంకర్‌కు దేశంలోని అన్ని భాషలు వచ్చు!కానీ ప్రస్తుతానికి ఒడియా, ఇంగ్లీష్ భాషలపైనే దృష్టిపెట్టామటోంది ఆ మీడియా సంస్థ యాజమాన్యం. లిసా నిజమైన మనిషి కాదు. సాంకేతిక మాయ అని తెలియగానే నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. నిపుణులేమో దేశ జర్నలిజం చరిత్రలో ఇదో అద్భుతం. కృత్రిమ మేధను అందిపుచ్చుకోవడంలో మైలురాయి'అని ప్రశంసిస్తున్నారు. ముఖకవళికలు హావభావాలు, భావోద్వేగాలను కచ్చితంగా పాటించగలగడమే కాదు. రియల్ టైమ్‌లో యూజర్ల ప్రశ్నలకు సమాధానాలివ్వడం, తాజా కబుర్లను వెంటనే ఇవ్వగలగడం తన ప్రత్యేకత అన్నట్టూ లిసాకి సోషల్‌మీడియాలో ఖాతాలూ ప్రారంభించారట. ❑

# అందమైన రంగు రాళ్ల నగలు




ఎన్ని రకాల నగల డిజైన్లను చూసినా.. మెప్పించే మరో రకం కోసం వేచి చూడటం అమ్మాయిలకు అలవాటు. అందులోనూ ఫ్యాషన్ రుచి తెలిసినవారు ఈ విషయంలో ఓ అడుగు ముందే ఉంటారు. అలాంటి వారికోసమే ఈ రంగు రాళ్ల నగలు బంగారంతో చేసినవీ, వెండిపూతపూసినవీ.. అచ్చమైన వాటి ఆకృతితోనే అందంగా గొలుసుతో పాటూ గుచ్చినవీ ఎన్నెన్నో ఇప్పుడు సందడి చేస్తున్నాయి. ఆధునిక వస్త్రశైలి మీదకూ, ఫ్యూజన్ స్టైల్స్‌కూ జతగా ధరిస్తే మగువల మోముని మెరిపించడం ఖాయం. మీరూ చేసేయండి.













# రోగనిరోధకతకు వరం ఆపిల్..



యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో దాదాపుగా 7500 రకాలున్నాయట. దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోనాలు తెలుసా.. యాపిల్‌లో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, పీచు ఉంటాయి. కొవ్వులు, సోడియం అస్సలుండవు. పొటాషియం, నియాసిన్, ఫోలేట్స్, థయామిన్ ఖనిజాలతోపాటు విటమిన్లు, ఎ,సి,ఇ,కె ఉంటాయి. దీంట్లోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను నిరోదిస్తాయి. సహాజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఆకలిగా అనిపించినప్పుడు ఓ యాపిల్ తింటే సరి. ఎర్రటి పండులో ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత రానీయదు. ఎర్ర రక్తకణాల సంఖ్యను నియంత్రించడంతో పాటు శరీరంలోని అవయవాలకు ప్రాణ వాయువు సరిగ్గా అందేలా చూస్తుంది. ఈ పండులో రోగనిరోధకతను పెంచే విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ. అలాగే ప్రొటీన్లు కూడా ఇవి ఇమ్యూనిటీని పెంచి శరీరం రోగాల బారిన పడకుండా కాపాడతాయి. దీంట్లో పీచు ఎక్కువని తెలుసు కదా. దీన్ని రోజూ తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు. అంతేకాదు శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలూ తగ్గు ముఖం పడతాయి. విటమిన్ ఏ కంటి చూపు మెరుగ్గా ఉండేలా చేస్తుంది. అంతేకాదు దీన్ని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

గోధుమ పిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగి పాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# పొట్లకాయ కట్‌లెట్



**కావలసిన పదార్థాలు :** లేతపొట్ల కాయ-1, బంగాళ దుంపలు-3, (మీడియం సైజువి), తరిగిన పిచ్చి మిర్చి-2, వెలుల్లిరెబ్బలు -3 (మెత్తగా చేయాలి), ఉల్లి తరుగు-పావు కప్పు, పసుపు-పావుటీ స్పూను, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా, బియ్యప్పండి - కొద్దిగా.

**తయారు చేయు విధానం :** పొట్లకాయను శుభ్రంగా కడిగి, పెద్ద సైజు చక్రాలుగా తరగాలి (గింజలు తీసేయాలి) • ఉడికించి, తొక్క తీసేసిన బంగాళ దుంపలు ముద్దలా అయ్యేలా చేతితో మెదపాలి • స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉల్లి తరుగు, మెత్తగా చేసిన వెల్లుల్లి రేకలు వేసి ఉల్లి తరుగు మెత్తపడే వరకు వేయించాలి. • బంగాళ దుపం ముద్ద, తరిగిన పిచ్చుమిర్చి, పసుపు, ఉప్పు జతచేసి బాగా వేయించి దింపేయాలి. • ఈ మిశ్రమాన్ని పొట్లకాయ చక్రాలలో స్టఫ్ చేయాలి. •సౌ మీద బాణలిలో కొద్దిగా నూనె వేసి కాచాలి. • స్టఫ్ ఏసిన చక్రాలను పొడి బియ్యప్పిండిలో పొర్లించి, కాగిన నూనెలో వేసి (డీప్ ఫ్రైకాదు) రెండు వైపులా దోరగా కాల్చి ప్లేట్‌లోకి తీసు కోవాలి. • టొమా టో సాస్ లేదా చిల్లీ స్టావ్ అందించాలి. ❑

# విపరీత భయం.. మాటలతో నయం

**వ్యధ**

ప్రశ్న: మా పదేళ్ళ పాప విపరీతంగా భయపడుతున్నది. ఆందోళనకు గురై విచిత్రంగా ప్రవర్తిస్తున్నది. కళ్ళు తేలేసి పిచ్చి చూపులు చూస్తుంది. శ్వాస అందని దానిలా ఆయాస పడుతుంది. ఐదు, పది నిమిషాలలో మామూలు స్థితికి వస్తుంది. రోజులో ఐదారు సార్లు ఇలా ప్రవర్తిస్తుంది. కారణం అడిగితే చెప్పలేకపోతున్నది. ఆమె మెదడు, నాడీ వ్యవస్థలో ఏదైనా లోపం ఉండవచ్చని అనుమానించి చెన్నైలో పేరున్న ఆసుపత్రికి తీసుకెళ్ళాము. అక్కడ అన్ని పరీక్షలు చేసి శారీరకంగా లోపం లేదని, ఇది మానసిక సమస్య అయి ఉంటుందని చెప్పారు. వివిధ రకాల పరీక్షలకోసం 70వేల వరకు ఖర్చు అయ్యింది. అలాగే వ్యాధి వచ్చినవాడు వెర్రివాడు అన్నట్టు ఇరుగుపొరుగు వారి మాటలు విని మంత్రాలు, తంత్రాలకు మరో 30 వేలు ఖర్చు చేశాము. ఆఖరికి ఒక సైకియాట్రిస్టు వద్దకు వెళితే ఆయన పరిశీలించి విపరీత భయాందోళనలకు గురవుతున్నదని తెలిపారు. కొందరిలో భయాందోళనవల్ల ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుందని తెలిపారు. ఆందోళన తగ్గడానికి ఒక మాత్ర రాసిచ్చారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత ఎంత అడిగినా తన భయానికి కారణం చెప్పలేదు. ఆమె స్నేహితులను ఆరా తీస్తే అసలు విషయం తెలిసింది. వారి క్లాస్ టీచరు రోజు అందరిని చితక బాదుతుందని తెలిపారు. మా పాప ఒక్కోసారి దెబ్బలకు భయపడివణికి పోతుందని చెప్పారు. ఆ మధ్య పాప క్రిందపడి చేయిమణి కట్టువద్ద దెబ్బతగిలింది. బాగా నొప్పి వేస్తుంటే డాక్టరు చికిత్స చేసి అక్కడ బ్యాండేజి కట్టి పంపించారు. టీచర్లు చూసుకోకుండా దెబ్బపైనే బెత్తంతో కొట్టిందట. పాప విపరీతంగా నొప్పి వేయడంతో వెక్కి వెక్కి ఏడ్చిందట మరొక రోజు టీచరు ఒక అబ్బాయిని కొట్టినపుడు అతని వేలు చిట్లిపోయి రక్తం కారిందట. అది చూసిన అమ్మాయి వణికిపోయిందట. అప్పుడప్పుడు టీచర్ కొడుతుందని ఇంటిలో చెప్పినా మేము సరిగా పట్టించుకోలేదు. సహజంగా పిల్లలు చెప్పిన మాట వినకపోయినా, సరిగా చదవక పోయినా టీచర్లు కొడుతుంటారు. అలాగే మా పాపు టీచరు కొట్టి ఉంటుందని సరి పెట్టుకున్నాము. ఇప్పుడు ఆ టీచరు నిర్వాకంపై స్కూలు యాజమాన్యానికి ఫిర్యాదు చేయాలా! వద్దా? అని ఆలోచిస్తున్నాము. ఫిర్యాదుచేస్తే ఆమె మరింత కక్షపెంచుకుంటుందని భయపడుతున్నాము. కాబట్టి దీనిపై మాకు మార్గ దర్శనం చేయండి.కాగా సైకాలజిస్టు కౌన్సెలింగ్ చేస్తే భయం తగ్గుతుందా అన్న అనుమానం ఉంది. మేము చెప్పిన మాట లేక సైకాలజిస్టు కూడా చెపుతారు? అలాంటప్పుడు మా మాటలు వినని పాప సైకాలజిస్టు మాటలు విని ఎలా మారుతుందో అర్థం కావడం లేదు. కాబట్టి ఈ మానసిక సమస్య మీద మాకు సరైన అవగాహన కల్పించండి. **- ఒక సోదరి, కర్నూలు**

**జవాబు :** అమ్మా మీ అమ్మాయి విపరీత భయాందోళనలకు గురవతున్నదని అర్థమవుతున్నది. ఇలా భయాందోళనల వల్ల చాలా తక్కువ మందిలో ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుంటుంది దీనికి భయాందోళన రుగ్మతగా చెప్పవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే దీనికి తీవ్రమైన ఒత్తిడి సమస్యగా చూడవచ్చు. అతి తక్కువ మందిలో ఒత్తిడి ఎక్కువయినప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి. అయితే సహజంగా ఒత్తిడి పెరిగినప్పుడు శ్వాస సమస్యలు రావడం చేతులు, కాళ్ళు చెమట పట్టడం, పెదాలు తడారిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. కొందరిలో ఒత్తిడి డిప్రెషన్‌కు దారి తీస్తుంది. అతి కొద్ది మందిలో ఒత్తిడి వల్ల వాంతులు విరేచనాలు కూడ అవుతుంటాయి. తలనొప్పి, ఒంటి నొప్పులు కూడ కొందరిలో వస్తుంటాయి. కొన్ని ఒత్తిడి లక్షణాలను మనవారు దిష్టిదోషంగా భావించి దిష్టి తీస్తుంటారు. దిష్టి తీయగానే చాల మంది స్వస్థత పొందుతుంటారు. సహజంగా ఉపశమనం పొందితే ఒత్తిడి తగ్గిపోతుంది. ఒత్తిడికి గురైన సమయంలో ఇష్టమైన వారితో గడపినా మనసు డైవర్ట్ అయినా, శారీరక వ్యాయామం చేసిన ఉపశమనం కలుగుతుంది. మనలో ప్రతికూల భావాలు, స్పందనలు కలిగినపుడు ఒత్తిడికి కారణమైన అడ్రినలిన్, కార్టిసాల్, ఇతర హార్మోన్లు విడుదల అవుతాయి. రక్తంలో కలిసిన ఆ రసాయనాలు జీవ రసాయన చర్యల ద్వారా (మెటబాలిజం) బయటికి వెళ్ళిపోతాయి. ఉపశమనం, సంతోషం, ఆనందం కలిగించే పరిసరాలు కల్పిస్తే సానుకూల రసాయనాలు విడుదలై ఒత్తిడి కలిగించే రసాయనాలు ప్రభావం తగ్గిస్తాయి. ఆత్మ విశ్వాసం, ధైర్యం, తట్టుకునే శక్తి వాస్తవిక దృక్పథం ఉన్న వారిలో ఒత్తిడి స్థాయి స్వల్పంగా ఉంటుంది. చాలా వరకు వివేకం కల్పించి, ధైర్యం కలిగించే మాటలు చెపితే మనిషిలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. సమస్య నుంచి బయటపడేమార్గాలు సూచిస్తే నమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వాస్తవిక దృక్పథం వల్ల తట్టుకునే శక్తి పెరుగుతుంది. కాబట్టి కౌన్సెలింగ్ సమయంలో సైకాలజిస్టు చెప్పేమాటల ద్వారా ఒత్తిడి సమస్యలు నయమవుతాయి. దీనినే ఒక విధంగా చెప్పాలంటే మాటల చికిత్స అంటారు. దీనిని కొంత శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మక శక్తి, భావవ్యక్తీకరణ నైపుణ్యం అవసరం ఉంటుంది. కాబట్టి అందరి మాటలు ఒకేలా పనిచేస్తాయని చెప్పలేము. ఇక మీ అమ్మాయిని టీచర్ ఎక్కువగా కొడుతున్న విషయం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం మంచిది. కొందరు టీచర్లు నైపుణ్యలు, ఓర్పు, సహనం లేకపోవడం వల్ల పిల్లలను తీవ్రంగా బాదుతుంటారు అలాంటి వారికి కూడ కౌన్సెలింగ్, శిక్షణ చాల అవసరం. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



# మహిమలు కోరని మమతలు

**ఆధ్యాత్మికం**

**లౌకికపరమైన** కోరికతో గాని, ఆధ్యాత్మికపరంగా కాని సాయిబాబాను చేరిన వారెందరో ఉన్నారు. ఈ రెంటికి భిన్నంగా వ్రేళ్ళమీద లెక్కింప కల్గినటువంటి వారున్నా లేకపోలేదు. ఉదాహరణ: గణపతిరావు కోతే పాటిల్ శ్రీమతి బయాజీబాయి కుమారుడు తాత్యాకోతే పాటిల్. తన బాల్యం నుండి సాయిబాబాతో మమతానుబంధం ఉండేది. సాయి దృష్టిలో బయజా అక్క (సోదరి), తాత్యా సోదరి కుమారుడు. షిరిడీలో ఎవరికీ లేనంత స్వేచ్ఛ సాయిపైనున్నాయి అతనికి, కోరికలు కోరినట్టు కానరాదు. సాయిబాబాతో తన బాల్యం నుండి నిద్రించేవారు ద్వారకామాయిలో. సాయి తాత్యాలు మేనమామ, మనల్లుని వలె ప్రవర్తించేవారు. షిరిడీలోని భక్తులు అనేక పనులను తాత్యా ద్వారా చేయించేవారు. తాత్యాతోనే చావడి ఉత్సవం అన్నట్లుండేది. సాయి భుజంపై జలతారు శాలువా వేసి చావడికి తీసుకుపోయేవాడు తాత్యా ఒక చేతితో సాయి ఎడమ చేతిని, మరోచేతితో లాంతరు పట్టుకుని, చావడిలో మొదట తాత్యా చిలుంపీల్చిన తరవాతనే సాయి పీల్చేవారు. నన్ను కనిపెట్టుకొని ఉండు, నీ ఇష్టమొచ్చిన చోటుకు వెళ్ళు. కానీ, రాత్రి ఏదో వేళలో ఒకసారి వచ్చి, నా గురించి విచారించు అనే వారు తాత్యతో సాయి. ఎంతటి ప్రేమ వారిది. ఆ లోకనాథుని గూర్చి రాత్రి వచ్చి విచారించవలసిన పని



ఏమిటి? సాయి సామాన్య మానవునిలా నటించటంతప్ప. సాయిబాబా షిరిడి విడచి వెళ్లిపోతుంటే, బుజ్జగించి మరల షిరిడీలో ఉంచటం, సాయిచేత పాత కఫ్నీని మార్పించి కొత్త కఫ్నీని ధరింప చేయటం. సాయికి వివపరీతమైన కోపం వచ్చేటప్పుడు శాంతపరచటం, ఇలాంటి ఎన్నో చేయగల ఏకైక వ్యక్తి తాత్యా. సాయిని సాయిగానే ప్రేమించే వాడు. మేనల్లుడు కూడా తక్కువ తిన్నాడా! అంతకు రెట్టింపు కోపం ప్రదర్శించే వాడు. సాయిబాబాను దైవంగా కాదు, మమతానురాగాలుగల వ్యక్తిగా ఒక్కక్షణం ఆయనను వీక్షిద్దాం! అంతటి ప్రేమమూర్తి తన మేనల్లుని కోసం తన జీవితాన్ని తృణ ప్రాయంగా వదులుకున్నాడు! మానవప్రేమ ఎలా ఉండగలదో సాయి చూపాడు. సాయి భౌతికంగా కనుమరుగైనా, సాయి భక్తులకు సేవచేస్తూ తాత్యా మార్చి 12, 1945న సాయికి చేరువైనాడు.

- యం.పి.సాయినాథ్

## సౌతిండియా డైరెక్టర్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన ధోనీ!

**చెన్నై:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సౌతిండియా స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చాడు. ధోనీ అంటే పడి చచ్చిపోయే విఘ్నేష్ శివన్ తన ఆరాధ్య క్రికెటర్‌ను తాజాగా కలిసాడు. ధోనీతో ప్రత్యేకంగా సమావేశమైన విఘ్నేష్ శివన్ తన అభిమాన ఆటగాడి ఆటోగ్రాఫ్‌ను తీసుకున్నాడు. అది కూడా తాను ధరించిన టీషర్ట్‌పై తీసుకున్నాడు. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్ తీవ్ర భావోద్వేగానికి



గురయ్యాడు. ధోనీని చూడగానే చిన్న పిల్లాడిలా మారిపోయిన విఘ్నేష్ శివన్ మోకాలిపై కూర్చొని మరీ ధోనీపై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. ఆటోగ్రాఫ్ తీసుకున్న వెంటనే ధోనీ చేతులు పట్టుకుని ఎమోషనల్ అయ్యాడు.

ధోనీ చేతికి ముద్దుపెట్టి ఇంతకన్నా నాకు ఇంకేం కావాలని ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో విఘ్నేష్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. నా హీరో, నా ఆరాధ్యదైవం, నా కెప్టెన్‌ను కలిసాను. ఆయన్ను కలిసిన ప్రతిసారి తెలియని భావోద్వేగానికి లోనవుతూ ఉంటాను. నేను ఆయన్ను చూసిన ప్రతిసారి నా ముఖంలో వచ్చే ఆనందాన్ని చూసి మరింత ఆనంద పడుతూ ఉంటాను. ధోనీ తమిళ ఇండస్ట్రీని ఎంచుకోవడం మొదటి చిత్రాన్ని ఇక్కడి నుంచే చేయడం ఎంతో ఆనందంగా ఉంది.

ధోనీ నుంచి వచ్చే చిత్రాలను థియేటర్లలో చూసి మా ప్రేమ, మద్దతు తెలియజేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం అంటూ విఘ్నేష్ శివన్ తెలిపాడు.




## ఆసియా కప్ కోసం పాక్‌కు టీమిండియా వెళ్లదు -ఐపిఎల్ ఛైర్మన్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ నిర్వహణ మొదటి నుంచి గందరగోళమే. ఈ సిరీస్‌ను పాకిస్థాన్‌లో నిర్వహించడమే ఇందుకు కారణం. ఎట్టకేలకు హైబ్రిడ్ మోడల్‌కు బిసిసిఐ ఒప్పుకోవడంతో టోర్నీపై స్పష్టత వచ్చింది. ఈ నేపథ్యంలో ఆసియా కప్ కోసం టీమిండియా పాకిస్థాన్ వెళ్లనుందంటూ వస్తున్న వార్తలపై బిసిసిఐ క్లారిటీ ఇచ్చింది. ఆసియా కప్‌లో భాగంగా మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్తాన్‌కు వెళ్లబోదని ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్‌సింగ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆసియా కప్ 2023 షెడ్యూల్ ఇప్పటికే ఖరారైందని, హైబ్రిడ్ మోడల్‌లో మ్యాచ్‌లు జరుగుతాయని చెప్పారు. సౌతాఫ్రికాలోని దర్బన్‌లో జరగనున్న ఐసిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ మీటింగ్‌లో పాల్గొనేందుకు బిసిసిఐ సెక్రటరీ జైషాతో పాటు ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌లో భారత్ మ్యాచ్ జరిగే అవకాశాన్ని తోసిపుచ్చారు. ఇండియా, పాక్ మ్యాచ్ శ్రీలంకలో జరుగుతుంది. ఆసియా కప్ షెడ్యూల్‌ను ఖరారు చేసేందుకు పిసిబి ప్రతినిధి హెడ్ జకా అష్రాఫ్‌ను జైషా కలిశారు అని వెల్లడించారు. టీమిండియా పాకిస్తాన్‌లో పర్యటిస్తుందంటూ పాక్ మీడియా ప్రసారం చేస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఇక ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 17 దాకా ఆసియా కప్ కొనసాగనుంది.



జమ్మూ కశ్మీర్‌లోని బల్తల్‌లో బుధవారం అమర్‌నాథ్ యాత్రికులతో బాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్

## టాస్ గెలిచిన విండీస్, కీపర్‌గా ఇషాన్ కిషన్
### కెఎస్ భరత్‌కు నో ఛాన్స్

**డొమినికా:** వెస్టిండీస్, టీమిండియా మధ్య తొలి టెస్టు బుధవారం ఆరంభమైంది. డొమినికాలోని రోసోలో గల విండ్సర్ పార్కు ఇందుకు వేదికైంది. టాస్ గెలిచిన ఆతిథ్య విండీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక టీమిండియా తరపున ఇషాక్ కిషన్ టెస్టులో అరంగేట్రం చేయడం ఖాయమైంది. ఈ మ్యాచ్‌లో అతడు వికెట్ కీపర్‌గా వ్యవహరించనుండగా తెలుగు క్రికెటర్ కెఎస్ భరత్‌కు మొండిచేయి ఎదురైంది. ఇక ఇషాన్‌తో పాటు యశస్వి జైశ్వాల్ కూడా టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. కాగా టీమిండియా విండీస్ గెలిచి ఇప్పటికే రెండు దశాబ్దాలు దాటిపోయింది. సొంతగడ్డపై 2002లో చివరిగా భారత జట్టుపై విజయం సాధించి టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది. కరేబియన్ జట్టు, ఆ తర్వాత నుంచి వెస్టిండీస్‌పై పై చేయి సాధించి జైత్రయాత్ర కొనసాగిస్తోంది భారత్. ఈ నేపథ్యంలో తాజా సిరీస్‌లో విండీస్ ఈ అపవాదును చెరిపివేసుకుంటుందా లేదంటే టీమిండియా చేతిలో మరోసారి చిత్తవుతుందా వేచి చూడాలి. టీమిండియా: రోహిత్ శర్మ, యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లి, అజింక్య రహానే, రవీంద్రజడేజా, ఇషాన్ కిషన్, రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్ ఠాకూర్, జయదేవ్ ఉనాద్కట్, మహ్మద్ సిరాజ్.

వెస్టిండీస్: క్రెగ్ బ్రాత్‌వైట్, తగెనరైన్ చంద్రపాల్, రేమన్ రీఫర్, జెర్మెన్ బ్లాక్‌వుడ్, అలిక్ అథనేజ్, జాషువా డాసిల్వా, జేసన్ హోల్డర్, రకీమ్‌కార్న్‌వాల్, అల్జారీ జోసెఫ్, కీమర్ రోచ్, జోమెల్ వారికాన్‌లు ఉన్నారు.



## టీమిండియాలో అరంగేట్రంపై జైశ్వాల్ స్పందన

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, భారత్ జట్ల మధ్య కొద్దిసేపట్లో తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రుతురాజ్ గైక్వాడ్, యశస్విలు తమ కెరీర్‌లో తొలి టెస్టు మ్యాచ్ ఆడుతుండటంపై తమ అభిప్రాయాలను బిసిసిఐ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. దేశవాళీ మ్యాచ్‌లు, ఐపిఎల్‌తర్వాత టెస్టు మ్యాచ్ ద్వారా జాతీయ జట్టుకు ఆడుతుండటం ఎంతో ఆనందంగా ఉంది. గత కొంతకాలంగా మంచి క్రికెట్ ఆడాను. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్ ఆడేందుకు జాతీయ జట్టుకు ఎంపికయ్యానని తెలియగానే చెప్పలేనంత ఆనందం కలిగింది. జీవితంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవకాశం దక్కినట్లు అనిపించింది అని యశస్వి చెప్పాడు. మొదటిసారి మనిద్దరం కలిసి ఆడుతున్నప్పుడు నువ్వు ఎలా ఆడేవాడివో నేను బాగా గమనించేవాణ్ని. ఆట, హోటల్‌రూమ్ మినహా ఇతర విషయాల గురించి పట్టించుకునేవాడివి కాదు. ఇది నీకు ఎలా సాధ్యమైంది అని రుతురాజ్‌ని యశస్వి అడగ్గా నా ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్ ఐపిఎల్‌లో చెన్నై జట్టుతో ప్రారంభమైంది. మహీభాయ్‌ను దగ్గరగా చూస్తూ ఆయనతో తరచుగా మాట్లాడుతూ ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను అని సమాధానమిచ్చాడు. అలానే తొలి టెస్టు ఆడుతుండటంపై కూడా రుతురాజ్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. దేశం తరఫున టెస్టు మ్యాచ్ ఆడటం సవాలుతో కూడుకున్నది కానీ ఒక క్రికెటర్‌గా ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెస్టు క్రికెట్ ఎప్పటికీ నా ముఖ్యమైన ఎంపికల్లో ఒకటి. వన్డే, టి20ల కంటే టెస్టు మ్యాచ్‌లకు ఆడటం ఓ గొప్ప అనుభూతి. అదో గొప్ప గౌరవం కూడా అని రుతురాజ్ చెప్పాడు.

## దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో సౌత్‌జోన్ జట్టును ఆదుకున్న తెలుగు తేజాలు!

**బెంగళూరు:** ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్‌జోన్ బ్యాటర్లు తడబడ్డారు. వెస్ట్‌జోన్‌తో బుధవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ 65 ఓవర్లలో 7 వికెట్లకు 182 పరుగులు మాత్రమే చేసింది. క్రీజులో వాసింగ్టన్ సుందర్, విజయ్‌కుమార్ వైశాఖ్ ఉన్నారు. వెస్ట్‌జోన్ బౌలర్లలో అర్జన్ నగ్వాస్వల్లా, చింతన్ గజా, షామ్స్ ములాని రెండేసి వికెట్లు తీయగా అతిత్ షేత్ ఓ వికెట్ పడగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌత్ జోన్‌కు వెస్ట్ జోన్ బౌలర్లు ఆదిలోనే గట్టి షాక్ ఇచ్చారు. తొలి సెషన్‌లోనే ఓపెనర్లు రవికుమార్ సమర్థ్, మయాంక్ అగర్వాల్‌లను పెవిలియన్ చేర్చారు. ఈ పరిస్థితుల్లో తెలుగు తేజాలు హనుమ విహారి, తిలక్‌వర్మ జట్టును ఆదుకున్నారు. మూడో వికెట్‌కు 79 పరుగులు జోడించిన అనంతరం తిలక్‌వర్మ కీపర్ క్యాచ్‌గా వెనుదిరగగా హనుమ విహారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు వరుసగా వికెట్లు పడుతున్నా మరోవైపు వెస్ట్‌జోన్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. ఈ క్రమంలో 103 బంతుల్లో విహారి హాఫ్ సెంచరీ పూర్తి



చేసుకున్నాడు. ఇక విహారికి ఇది 46వ ఫస్ట్‌క్లాస్ హాఫ్ సెంచరీ. అనంతరం కూడా ఆచితూచిఆడిన హనుమ విహారిని ములాని క్లీన్ బోల్డ్ చేశాడు. దాంతో విహారి 6వ వికెట్‌గా వెనుదిరిగాడు. అనంతరం సాయి కిషోర్ కూడా ఔటవగా వాషింగ్టన్ సుందర్, విజయ్‌కుమార్ వైశాక్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి తొలిరోజు ఆటను ముగించారు. బ్యాడ్ లైట్ కారణంగా అంపైర్లు తొలిరోజు ఆటను ముందుగా ముగించారు. వెలుతురు లేమి కారణంగా దాదాపు 25 ఓవర్ల ఆట సాధ్యం కాలేదు. ఆట పూర్తిగా జరిగి ఉంటే సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్ ముగిసేది. తెలుగు తేజాలు హనుమ విహారీ, తిలక వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడకున్నా సౌత్‌జోన్ పరిస్థితి దారుణంగా ఉండేది. వర్షసూచన ఉన్న నేపథ్యంలో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించడం కీలకం. మ్యాచ్ డ్రా ముగిస్తే ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టునే విజేతగా ప్రకటిస్తారు.

## వాణిజ్యం

## రెండు బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు

**న్యూఢిల్లీ, జులై 12:** రెండు బ్యాంకులపై ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకుంది. నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు బ్యాంకుల వద్ద తగినంత మొత్తంలో నిధులు లేవని రెండు బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కర్ణాటకలోని తమకూరులో సేవలందిస్తున్న శ్రీ శారదా మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకు, మహారాష్ట్రలోని సతారా జిల్లాలో హరిహరేశ్వర్ సహకరి బ్యాంక్‌లు కస్టమర్లకు బ్యాంకింగ్ సేవల్ని అందిస్తున్నాయి. అయితే కార్యకలాపాల కోసం ఈ రెండు బ్యాంకుల వద్ద తగినంత మొత్తం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. తాము తీసుకున్న నిర్ణయంతో జులై 11 నుంచి ఆ రెండు బ్యాంకులు మూతపడినట్లు ఆర్‌బిఐ పేర్కొంది. ఆర్‌బిఐ ఆదేశాలతో ఖాతాదారులు డిపాజిట్ చేసిన మొత్తాన్ని హరిహరేశ్వర్ సహకరి బ్యాంకు 99,96 శాతం, శ్రీ శారద మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకు 97.82శాతం పొదుపు మొత్తాన్ని డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి)లు అందించినట్లు



ఆర్‌బిఐ చేసిన అధికార ప్రకటనలో పేర్కొంది. ప్రతి డిపాజిటర్ డిఐసిజిసి నుంచి రూ.5 లక్షల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులేనని తెలిపింది. అలాగే ప్రస్తుత ఆర్థిక స్థితి ఉన్నబ్యాంకులు తమ ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తిగా చెల్లించలేవని పేర్కొంది. మార్చి 8, 2023 నాటికి బ్యాంకు యొక్క మొత్తం బీమా డిపాజిట్లలో డిఐసిజిసి ఇప్పటికే రూ.57.24 కోట్లను చెల్లించింది. జూన్ 12, 2023 నాటికి శ్రీ శారద మహిళా కో-ఆపరేటివ్ బ్యాంకు డిపాజిటర్లకు మొత్తం బీమా చేసిన డిపాజిట్లలో రూ.15.06 కోట్లను చెల్లించింది. మహారాష్ట్రలోని సహకార కమీషనర్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్‌ను కూడా బ్యాంకును మూసి వేయడానికి ఆదేశాలు జారీచేసినట్లు ఆర్‌బిఐ సూచించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జులై 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అమెరికాతో పాటు దేశీయ ద్రవ్యోల్బణ గణాంకాలు, ఐటి సంస్థల త్రైమాసిక ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివర్లో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం 65,759 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్, చివరికి 223.94 పాయింట్లు క్షీణించి 65,759 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 55.10 పాయింట్లు క్షీణించి 19,384.30 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలు రూ.82.23గా ఉంది. టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోటాక్



మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టైటాన్, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

## ఫ్యూచర్ రిటైల్ కొనుగోలుకు ముఖేష్ ప్లాన్!

**ముంబై, జులై 12:** కిషోర్ బియానికి చెందిన ఫ్యూచర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రుణ భారంతో కూరుకుపోయిన సంగతి విదితమే. అయితే దీని దివాలా ప్రక్రియలో పాల్గొనేందుకు ముఖేష్ అంబానీ ముందు కొచ్చారు. వ్యాపారాన్ని దక్కించుకునే రేసులో రిలయన్స్ రిటైల్ వెంచర్స్, జిందాల్ లిమిటెడ్, డోనార్‌ఇండస్ట్రీస్ యాజమాన్యంలోని జిబిటిఎల్ లిమిటెడ్ పోటీలో నిలిచాయి. ఫిబ్రవరి 27న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ కంపెనీ దివాలాకు అంగీకారం తెలిపింది. ముంబై బెంచ్ కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభానికి ఆదేశాలు జారీచేసింది. బకాయిలను తిరిగి పొందేందుకు వేలం జరుగుతోంది. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు రిజల్యూషన్ ప్రొఫెషనల్ అవిల్ మెనెజెస్ కొనసాగుతున్నారు.



రిజల్యూషన్ ప్రొఫెషనల్ రుణదాతల నుంచి రూ.12,265 కోట్ల ధృవీకరించబడిన క్లెయిమ్‌లను, ఫిక్స్‌డ్‌డిపాజిట్ హోల్డర్ల నుంచి రూ.23 కోట్ల క్లెయిమ్‌లను అంగీకరించింది. అలాగే బాండ్ల రూపంలో ఫ్యూచర్ గ్రూప్ భారీగా రుణాలను కలిగి ఉంది. సెంట్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అత్యధికంగా రూ.3,344 కోట్లు, యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ రూ.1,341 కోట్లు, విస్ట్రా ఐటిసిఎల్ రూ.210 కోట్లతో క్లెయిమ్‌ను దాఖలుచేశాయి. ఉద్యోగులకు రూ.2.58 కోట్లు, పన్నుజిఎస్‌టి అధికారులకు రూ.14.75 కోట్లను చెల్లించాల్సి ఉంది. కిషోర్ బియానీ నేతృత్వంలోని ఫ్యూచర్‌గ్రూప్ సంస్థ గత కొన్ని నెలలుగా అనేక చెల్లింపులను డిఫాల్ట్ చేసింది. తాజాగా రూ.120 కోట్ల మొత్తానికి జారీచేసిన సెక్యూరిటీలపై చెల్లించాల్సిన వడ్డీని డిఫాల్ట్ చేసింది. ఈనెల ప్రారంభంలో రూ.29 కోట్ల నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల కోసం రూ.1.41 కోట్ల వడ్డీని చెల్లించడంలో డిఫాల్ట్ అయింది. బియానీ నియంత్రణలో ఉన్న ఫ్యూచర్ గ్రూప్ కంపెనీల్లో నాలుగుదివాలా ప్రక్రియలోఉన్నాయి.

## రిలయన్స్ కేపిటల్‌పై హిందుజా గ్రూప్ కన్ను!

**ముంబై, జులై 12:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా కుటుంబం ప్లాన్ చేస్తోంది. తాజా నివేదికలప్రకారం దాదాపు రూ.8,200 కోట్లు గ్లోబల్ క్రెడిట్ ఫండ్స్‌ను సమీకరించింది. ఒకప్పుడు రూ.93,851 కోట్ల విలువైన రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు ప్రయత్నిరంచిన దిగ్గజ కంపెనీల్లో హిందుజాలు ప్రాధాన్యమైన బిడ్డర్ కావడం విశేషం. తాజాగా ఫరాలోన్ కేపిటల్, ఓక్‌ట్రీ, అరేస్ ఆసియా అండ్ ఆసెర్బెరస్ లాంటి వాటితో హిందుజాలు టచ్‌లో ఉన్నారని మూలాలను ఉటంకిస్తూ నివేదించింది. రిలయన్స్ కేపిటల్ లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్ షేర్ల ద్వారా హిందుజాలుఫైనాన్సింగ్‌కు మద్దతు ఇవ్వవచ్చని దీనికి సంబంధించి బీమా రెగ్యులేటర్ నుంచి అవసరమైన అనుమతికి ఫండింగ్ పార్టనర్‌లు హిందుజాల నుంచి గ్యారెంటీని కోరే అవకాశం ఉందని నివేదించింది. స్వాధీనానికి కోర్టు అనుమతి లభించిన తర్వాత మాత్రమే ఫైనాన్సింగ్ చేయనున్నారని, రాబోయే వారాల్లో ఫైనాన్షియర్ల తుది జాబితా మారే అవకాశం ఉందని పేర్కొంది. హిందుజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ సమర్పించిన రూ.9,650 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌ను అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ కేపిటల్ రుణదాతలు దివాలా కోడ్ నిబంధనల ప్రకారం ఆమోదించారని హిందుజా గ్రూప్ జులై 3న తెలిపిన విషయం విదితమే. రిలయన్స్ కేపిటల్ మొదటి వేలం డిసెంబర్‌లో జరగ్గా, ఇందులో టోరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.8,640 కోట్ల ఆఫర్‌తో అత్యధిక బిడ్డర్‌గా, హిందుజా గ్రూప్ రూ.8,110 కోట్ల ఆఫర్ ఇచ్చింది. కానీ 24 గంటల్లోనే రూ.9వేల కోట్లతో సవరించిన బిడ్‌ను సమర్పించింది. అయితే టొరెంట్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ దీన్ని సవాల్ చేసింది. ఇక తదుపరి వేలం ఏప్రిల్ 26న జరిగింది. రూ.9,650 కోట్లతో ఐఐహెచ్‌లో మాత్రమే వేలంలో పాల్గొంది.

## అనిల్ అగర్వాల్‌కు భారీ షాక్..

**న్యూఢిల్లీ, జులై 12:** బిలియనీర్, మైనింగ్ కింగ్ అనిల్ అగర్వాల్‌కు అతిపెద్ద ఎదురుదెబ్బ తగిలింది. దీంతో ఒక్కసారిగా లక్షల కోట్లు విలువైన డీల్ ప్రారంభానికి ముందే మునిగిపోయింది. వేగంగా మారుతున్న టెక్ ప్రపంచంలో తన ప్రస్థానాన్ని మరింతగా పెంచాలని భారత్ ఆకాంక్షిస్తోంది. ఈ క్రమంలో చిప్ తయారీ రంగంలోకి అడుగుపెట్టాలని భావించింది. దీని కోసం ప్రోత్సాహకాలను ప్రారంభించడంతో వాటిని అందిపుచ్చుకోవాలని వేదాంత గ్రూప్ ప్రయత్నించింది. తైవాన్ ప్రఖ్యాత చిప్ తయారీదారు ఫాక్స్‌కాన్‌తో జాయింట్ వెంచర్ ప్రారంభించిన విషయం విదితమే. తాజాగా జాయింట్ వెంచర్ ఉపసంహరించుకోవడంతో భారతీయ బిలియనీర్ అనిల్ అగర్వాల్ పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొన్నారు. ప్రధాన సెమీకండక్టర్ చిప్ డీల్‌లో భారత్‌లో కొత్త ఆవిర్భావానికి దారి తీసింది. మరింత వైవిధ్యమైన అభివృద్ధి అవకాశాలను అన్వేషించడానికి, పరస్పర ఒప్పందం ప్రకారం వేదాంతతో జాయింట్ వెంచర్‌లో ముందుకు సాగలేకపోతు న్నట్లు ఫాక్స్‌కాన్ అధికారికంగా ప్రకటించింది. భారతదేశంలో సెమీకండక్టర్ ప్రాజెక్ట్‌కు కట్టుబడి ఉన్నట్లు అనిల్ అగర్వాల్ వేదాంత ధృవీకరించింది. అయితే ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇతర సాంకేతిక భాగస్వాములను తీసుకు రానున్నట్లు తెలిపింది.

## విప్రో నుంచి ఏఐ360

**న్యూఢిల్లీ, జులై 12:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో వేగంగా పెరుగుతోంది. భారత దిగ్గజ ఐటి కంపెనీలు కూడా దీనినిఅందిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలో దేశీయ టెక్ దిగ్గజం విప్రో తన ఏఐ-ఫస్ట్ ఎకోసిస్టమ్ విప్రో ఏఐ360ని ప్రారంభించింది. క్లైంట్స్ దీనిని వినియోగించుకునేందుకు వీలుగా ఇంటిగ్రేట్ చేయాలని చూస్తున్నట్లు వెల్లడించింది. తన ఏఐ సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు రానున్న మూడేళ్లలో ఒక బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం తన 2.5 లక్షల ఉద్యోగులకు ఏఐ ఫండమెంటల్స్, బాధ్యతాయుత వినియోగంపై రానున్న 12 నెలల కాలంలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొంది. కొత్త పెట్టుబడులతో ఏఐని విస్తరించడం, డేటా అండ్ అనలిటిక్స్ సొల్యూషన్స్, కొత్త ఆర్అండ్‌డి, ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడం, సైబర్ సెక్యూరిటీ, ఫుల్‌స్టైడ్ క్లౌడ్ అండ్ కన్సల్టింగ్ సామర్థ్యాలను మెరుగుపరచడంపై దృష్టిసారించనున్నట్లు ఐటి మేజర్ పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా జనరేటివ్ ఏఐ టెక్ పరి శ్రమను గణనీయంగా మార్చుతున్న తరుణంలో




కంపెనీ తన పెట్టుబడులను క్రమంగా పెంచుతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా వృద్ధి చెందుతున్న సాంకేతికత అని విప్రో లిమిటెడ్‌లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ థియరీ డెలాపోర్టే అభిప్రాయపడ్డారు. జనరేటివ్ ఏఐ ఆవిర్భావంతో తాము అన్ని పరిశ్రమలకు ప్రాథమిక మార్పును ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో కొత్త సవాళ్లు తప్పవని అన్నారు. రానున్న కాలంలో కంపెనీ ఏఐ డీల్స్ పొందటానికి ప్రస్తుత పెట్టుబడులు, చర్యలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## టెక్ కంపెనీ సిఇఒ, ఎండి దారుణ హత్య..

**బెంగళూరు, జులై 12:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణ సంఘటన చోటు చేసుకుంది. తనను ఉద్యోగంలో నుంచి తీసేశారని ఉన్మాదిగా మారిన ఓ మాజీ ఉద్యోగి సాఫ్ట్‌వేర్ కంపెనీ సిఇఒ, ఎండీలను కత్తితో పొడిచి చంపారు. అమృతహళ్లి పంపా లేఅవుట్‌లో ఈ ఘోరం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం, ఫణీంద్ర సుబ్రమణ్య, వినుకుమార్ ఏరోనిక్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి, సిఇఒలుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఆఫీసులోకి చొరబడిన జోకర్ ఫెలిక్స్ అనే మాజీ ఉద్యోగి కత్తితో దాడి



చేశారు. తీవ్రగాయాల పాలైన ఇద్దరినీ ఆసు పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. అయితే కొద్ది రోజుల క్రితం ఈ కంపెనీలో పనిచేసే నిందితుడు ఫెలిక్స్ ఇక్కడ ఉద్యోగం మానేసి సొంతంగా కంపెనీ ప్రారంభించాడు. తనవ్యాపారానికి ఫణీంద్ర, వినుకుమార్‌లు అడ్డు తగులుతున్నారని అనుమానించి ఆఫీస్‌కొచ్చి ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ కేసులో బెంగళూరు పోలీ సులు ముగ్గురిని శబరీష్, వినయ్ రెడ్డి, సంతోష్‌లను అరెస్టు చేశారు. జాక్ ఫిలిక్స్ సామాజిక మాధ్యమాల్లో తనను తాను కన్నడ ర్యాపర్‌గా చెప్పుకొన్నాడు. అతడికి దాదాపు 16వేల మంది ఫాలోవర్లున్నారు. ఈ జంట హత్యల తర్వాత ఇన్‌స్టాలో పోస్టులు చేయడంలో బిజీగా గడిపాడు. హత్యల్లో తన ప్రమేయంపై వచ్చిన టివి వార్త స్క్రీన్ షాట్‌ను కూడా పోస్టు చేశాడు. ఈ హత్యకు ముందు కూడా "ఈ ప్రపంచం మొత్తం మోసగాళ్లు, కపట పొగడ్తలు చేసేవారితో నిండిపోయింది. నేను ఈ భూమిపై వారిని శిక్షిస్తాను. మంచి వారిని ఎప్పుడూ ఏమీచేయను" అని పేర్కొన్నాడు. దీంతో ఈ పోస్టులు వైరల్‌గా మారుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.